VISALANDHRA VIJAYAWADA PHONE No. 376

70 1652

'విశాలాంధ్ర'
చందా వివరాలు

		ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	"	28 00	30 00
ఆరు మాసాలు	"	14 00	15.00
మూడు మాసాలు	"	7 00	7 75
ఒక మాసం	"	2.40	2.60

విశాలాంధ్ర

* * * 8 పేజీలు 13 నయాపైసలు రిజిష్టర్డు నెం. H-203

విజయవాడ] 23-2-1964 • ఆదివారం [సంపుటి 13 సంచిక 325

సరికొత్త మార్పులతో అందరూ సినిమా నమూనే! విసూత్నపోకడలతో
రవి ఆర్టు థియేటర్సు (రిజిష్టర్డు) వారి
రక్తకన్నీరు
25-2-64 గిద్దలూరు
26-2-64 కర్నూలు
27-2-64 ,,
28-2-64 నంద్యాల
29-2-64 కావలి
2-3-64 ఏలూరుపాడు
13-3-64 బొంబాయి
నిజామాబాద్, కామారెడ్డి, వరంగల్ తేదీలకై నిరీక్షించండి!!
వివరములకు రవి ఆర్టు థియేటర్సు, 89/2 గోపాలరెడ్డిరోడ్, విజయవాడ-2

రాష్ట్రమంతటా మొత్తం 9 వేల కార్మిక ప్రతినిధుల నిరాహారదీక్ష

పన్నులతగ్గింపు మొదలైన కోర్కెలసాధనకై జరుగుతున్న కార్యాచరణలో తొలిఘట్టంపూర్తి

మార్చి 7 ప్రదర్శనను, పార్లమెంటు ఎదుట ఏప్రిల్ 6 సత్యాగ్రహాన్ని జయప్రదం చేయవలసిందిగా ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 22

పన్నుల తగ్గింపుకు వేతనాల హెచ్చింపుకూ దేశవ్యాపితంగా జరుగుతున్న కార్యాచరణలో భాగంగా రాష్ట్రం మొత్తం మీద వివిధ కేంద్రాలలో 3000 మందితో ప్రారంభమైన దీక్షలో ఈ రోజు వివిధ కేంద్రాలలో ఆరువేలమంది కార్మికులు అదనంగా ప్రవేశించారని ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డి నేడొక ప్రకటన చేశారు మొదటి రోజున దీక్ష ప్రారంభించిన వారితో సహా ఈ రోజున మొత్తం 9 వేల మంది నిరాహారదీక్ష సాగించారు, లక్షలాది ప్రజలు రాష్ట్రం మొత్తం మీద దీక్షాపరులను దర్శించివారికోర్కెలపట్ల సానుభూతివ్యక్తంచేశారు

శ్రీ సత్యనారాయణరెడ్డి తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు:

అఖిలభారత కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపులో తొలిఘట్టం ఆంధ్రదేశంలో, జయప్రదంగా ముగిసింది. లక్షమంది ప్రజలు నిరాహారదీక్షాపరులను సందర్శించి వారి కోర్కెలపట్ల తమ సానుభూతి వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని నూరు కార్మిక సంఘాలకు, 1 లక్ష 20 వేల మంది కార్మికులకు ఈ దీక్షాపరులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈరోజు మొత్తం 9 వేల మంది నిరాహార దీక్ష సాగించారు.

"ఈ దీక్షలో పాల్గొన్న వారందరినీ ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు అభినందిస్తున్నది.

ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికవర్గ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించుటకు ఈ దీక్షాపరులు ఎంతగానో తోడ్పడ్డారు.

"ప్రజానీకం ఇచ్చిన అండదండలను స్వీకరించి మరింత ఆత్మవిశ్వాసంతో ప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్మికవర్గ పోరాటాలను నిర్వహిస్తుంది.

"మార్చి 7 వ ఫ్యాక్టరీల ఎదుట జరిగే ప్రదర్శనలకు, పార్లమెంటుఎదుట ఏప్రిల్ 6న జరిగే సత్యాగ్రహానికి కూడా ప్రజానీకం ఇదేవిధంగా సానుభూతి సహకారాలిస్తుందని ఆశిస్తున్నాను'

దీక్షా వివరాలు

నగరంలో 15 వేలకు పైగావున్న కార్మిక వర్గానికి ప్రాతినిధ్యం వహించుతూ200మందికి పైగా ట్రేడ్‌యూనియన్ కార్యకర్తలు రెండవ రోజుగూడా తమ నిరాహారవ్రతాన్ని కొనసాగిస్తున్నారు.

నిరాహార వ్రతం జరుగుతున్న వివిధ కేంద్రాలవద్దకు కార్మికులు, ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు ఫ్యాక్టరీలలో పనులకు వెళ్లేముందూ, పనులనుండి తిరిగి వచ్చేముందూ కార్మికులు నినాదాలిస్తూ, దీక్ష శిబిరాలను సందర్శించుతున్నారు.

ప్రముఖుల సందర్శన

శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ పి. సుందరయ్య, ప్రతిపక్ష ఉప నాయకురాలు శ్రీమతి ఆరుట్ల కమలాదేవి, రాష్ట్రకమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు చండ్ర రాజేశ్వరరావు, వై. వి. కృష్ణారావుగారలు నేడు నగరంలోని వివిధ దీక్షా కేంద్రాలను సందర్శించారు.

రాష్ట్రమంతటా నిన్న మూడువేలమంది

(మిగత 7 వ పేజీలో)

విజయవాడలో 213 మంది సత్యాగ్రహం

విజయవాడ ఫిబ్రవరి 22

శ్రీ మండే నాగభూషణరెడ్డి నాయకత్వాన విజయవాడతాలూకా పణుకూరు, ఈడ్పుగల్లు, కంకిపాడు గ్రామాల నుండి వచ్చిన దళాలతో పాటు విజయవాడ దళాలు కూడాకలసి మొత్తం 18 దళాలు ఈ రోజు ఉదయం ఇచ్చట తాలూకా కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు. ఈ దళాలలో మొత్తం 213 మంది పాల్గొన్నారు.

ఈ పద్దెనిమిదిదళాలకు శ్రీయుతులు వి. నాగభూషణరెడ్డి,ఎల్ శ్రీమన్నారాయణ, చెన్నుతిరుమలరావు,గొట్టిపాటిశివరామకృష్ణయ్య,పాశం లక్ష్మణస్వామి, దార్ల జకరయ్య, కుదురవల్లి వెంకటేశ్వరరావు, గుమ్మడి మాణిక్యాలరావు, గోగులమూడి అంజయ్య, తలపాల రోశయ్య మన్నే వెంకటరత్నం, వణుకూరు ప్రభుదాసు, రెంటపాళ్ళ అభిమన్యుడు, అయితారాములు, సిద్ధం కృష్ణారెడ్డి, కూకెట్టి రంగారావు, మారంశెట్టి రాములుగార్లు నాయకత్వం వహించారు.

పణుకూరు గ్రామంనుండి నలుగురు స్త్రీలు కూడా యీరోజు సత్యాగ్రహంలోపాల్గొన్నారు.

సత్యాగ్రహానికి విజయవాడకు సంబంధించిన సత్యాగ్రహులందరూ కృష్ణలంకనుండి బ్యాండు వాయిద్యాలతో ఊరేగింపుగా తాలూకా కార్యాలయానికి చేరుకున్నారు

మొత్తం సత్యాగ్రహులు అందరినీ పోలీసులు అరెస్టుచేశారు.

ఈ సత్యాగ్రహంలో పణుకూరునుండి 88 మంది, ఈడ్పుగల్లునుండి 12 మంది, కంకిపాడునుండి 20 మంది పాల్గొన్నారు. శ్రీ షేక్ దాదా రామచంద్రపురంనుండి వచ్చి సత్యాగ్రహంలో పాల్గొన్నారు.

సత్యాగ్రహులకు నేషనల్ డెమాక్రట్ల అభినందనలు

హైదరాబాద్, ఫిబ్రవరి 22

అదనపు శిస్తుకు వ్యతిరేకంగానూ, బంజర్ల సత్వర పంపిణీకోసం సాగుతున్న సత్యాగ్రహంలో పాల్గొంటున్నవారిని అభినందించుతూ నేడిక్కడ శాసనసభలోని నేషనల్ డెమాక్రాట్ పార్టీ సభ్యులు సమావేశమై ఒక తీర్మానం చేశారు.

ఈ సమావేశానికి పార్టీ నాయకుడైన శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

ఈ ఉద్యమంలో లాఠీఛార్జికి గురైన సత్యాగ్రహులకు తమ సానుభూతిని వ్యక్తపరుస్తూ తీర్మానం చేశారు.

శాంతియుతంగా సత్యాగ్రహులపట్లప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తూ శిస్తు వసూళ్ళకు నిర్బంధ చర్యలను సరించుతున్నందుకు సమావేశం తనతీర్మానంలో నిరసించింది.

సత్యాగ్రహఉద్యమాన్నిహృదయపూర్వకంగా బలపర్చవలసిందిగా, సమావేశం తన తీర్మానంలో ప్రజలకు విజ్ఞప్తిచేసింది.

తెలంగాణా ప్రాంతంలో ఎందరో చెరకును పండించుతున్న భూములకు విధించిన శిస్తు అదనపుశిస్తు చట్టానికి అనుగుణ్యంగా లేదని, ఆంధ్ర ప్రాంతంలోని స్థాయికి తెలంగాణాకూడా తీసుకురావాలని మరో తీర్మానంలో విజ్ఞప్తిచేశారు. (వి. ఫి)

స్వతంత్ర, జనసంఘ పార్టీలచే సత్యాగ్రహ సమితి ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 21

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సమ్మేళనం, జనసంఘం, స్వతంత్రపార్టీ, శాసనసభలోని ఇతర ఇండిపెండెంటు సభ్యులూ కలసి జాతీయ సత్యాగ్రహసమితి" అనేపేరుతో ఒక కమిటీని ఏర్పాటుచేసి తమ కోర్కెలకోసం మార్చి అయిదవ తేదీనుండి పోరాడటానికి నిశ్చయించుకొన్నారు.

మూడురోజుల చర్చలఅనంతరంఈసమితి ఏర్పడింది.

సమితి అయిదు కోర్కెలను ప్రతిపాదించింది

అదనపుశిస్తును ఉపసంహరించుకోవాలి బంజరుభూములను సత్వరమే పంపిణీ చేయాలి, ధరల పెరుగుదలను అరికట్టాలి బంగారం కంట్రోలు ఆర్డరును రాజ్యాంగానికి 17 వ సవరణను ఉపసంహరించుకోవాలి.

అదనపు శిస్తు ఉపసంహరణకు, బంజర్ల పంపకానికి, కమ్యూనిస్టు, ప్రజాపార్టీలు ఫిబ్రవరి మూడోతేదీ నుండి సత్యాగ్రహాన్ని సాగించుతున్నాయి

ఎగుమతి, దిగుమతి వాణిజ్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

ఎగుమతి, దిగుమతి వాణిజ్యాన్ని జాతీయం చేయాలని ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కె వి.

చట్టబద్ధ పాలనకు తిలోదకాలివ్వటమే

అత్యవసర పరిస్థితి కొనసాగింపుపై లోక్‌సభలో శ్రీ ఛటర్జీ విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

చట్టబద్ధ పరిపాలనకు నాశనం చేస్తే దాని వల్ల ప్రభుత్వం దానంతట అది అవమానాల పాలు కావలసివస్తుందని శ్రీ ఎస్. సి ఛటర్జీ (ఇండిపెండెంట్) నేడు లోక్‌సభలో హెచ్చరించారు

అత్యవసర పరిస్థితిని రద్దుచేయాలని లోక్ సభలో ఒక సభ్యుడు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొంటూ అత్యవసర పరిస్థితినిరద్దుచేయాలని ప్రతిపక్షాలన్నీ డిమాండ్ చేశాయి.

అంతులేని అధికారాలు ప్రభుత్వానికి ఇంకా ఎందుకుండాలో చెప్పమని పి.యస్.పి. సభ్యుడు

రఘునాథరెడ్డిప్రతిపాదించినఅనధికార తీర్మానం ఏప్రిల్ 6 వ తేదీన రాజ్యసభలో చర్చకు వస్తుంది.

అత్యవసర పరిస్థితిని రద్దుచేయాలని ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై చర్చ పూర్తయిన తర్వాత ఈ తీర్మానం చర్చకు వస్తుంది

నాద్‌పాయ్ హోం మంత్రిని ప్రశ్నించారు

స్వాతంత్ర్య దేశమనుకొనే భారతదేశంలో న్యాయస్థానాలకు వెళ్ళే అవకాశం లేకపోవటం సిగ్గుచేటని శ్రీ ఛటర్జీ అన్నారు. బ్రిటిష్ పరిపాలనలో సైతం ఆ అధికారం ప్రజల కున్నదని చెప్పారు.

గత యుద్ధకాలంలో సైతం "ఆర్డినెన్సు-2" చట్టవిరుద్ధమని ఫెడరల్‌కోర్టు ప్రకటించి, డిటెన్యూలను విడుదలచేయగా, స్వాతంత్ర్య భారతవనిలో అత్యవసర పరిస్థితి ప్రకటించిన తర్వాత సుప్రీంకోర్టుప్రజలప్రాథమికహక్కులను సైతం రక్షించటంలో నిస్సహాయిరాలై పోతున్నదనితన బాధను ఆయన వ్యక్తం చేశారు.

భారత రక్షణ చట్టం నిబంధనలు రాజ్యాంగ విరుద్ధమని అటార్నీజనరల్ సైతం సుప్రీం కోర్టులో అంగీకరించిన సంగతిని ఆయన గుర్తుచేశారు తన రాజకీయ ప్రయోజనకోసం ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని దుర్వినియోగ పరుస్తున్నదని నిరసించారు.

పవిత్రమైన అనుకుంటున్న ప్రాథమిక హక్కులను హరించటానికి ప్రభుత్వం వెను కాడటం లేదని, చట్టబద్ధ పరిపాలన నాశనం చేయటానికి దేశం సుముఖంగా లేదని ఆయన హెచ్చరించారు.

కోర్టుకు వెళ్ళే అవకాశం ప్రజలకులేనప్పుడు సుప్రీంకోర్టువుండి ప్రయోజన మేమిటని ప్రశ్నించారు.

దేశప్రయోజనాలదృష్ట్యా ప్రభుత్వ ప్రయోజనాలదృష్ట్యానూ అత్యవసర పరిస్థితి రద్దుకావాలని ఆయన కోరారు.

రాజభరణాల విషయంలో వాగ్దాన భంగం తగదట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

రాజభరణాల విషయంలో మాజీ సంస్థానాధిపతులకు ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను గౌరవించాలని, రాజ్యసభలో హోంశాఖ సహాయమంత్రి శ్రీహజర్‌నవీస్ నేడుఅన్నారు.

రాజభరణాలను రద్దుచేయాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త ప్రవేశపెట్టిన తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ శ్రీ హజర్నవీస్ పై విధంగా అన్నారు.

రాజభరణాల భారం మారేకొద్దీ తగ్గిస్తున్నామని, ఉదాహరణకు బికనీర్ మహారాజుకు 17 లక్షల నుండి 10 లక్షలకు, బరోడారాజుకు 26 లక్షలనుండి 14 లక్షలకు తగ్గించామన్నారు.

చర్చకు సమాధానమిస్తూ శ్రీ భూపేష్‌గుప్త రాజభరణాలతగ్గింపుసమస్యపై ఇటువంటితీర్మానమే కాంగ్రెస్ కార్యవర్గం ముందున్నదనీ, దీనిపై కార్యవర్గం చేసే నిర్ణయాలపై తన తీర్మానాన్ని ఉపసంహరించడమో లేక ఓటుకు పెట్టాలని పట్టుబట్టడమో నిశ్చయించుకొంటానని అన్నారు.

125 కేంద్రాల్లో మొత్తం 3674 మంది సత్యాగ్రహం

హైదరాబాద్, ఫిబ్రవరి 21

అదనపు శిస్తు రద్దు, బంజర్ల సత్వర పంపకంకోసం ఫిబ్రవరి 3వ తేదీనుండి ప్రారంభమైన సత్యాగ్రహంలో నేడు 125 కేంద్రాలలో 3674 మంది సత్యాగ్రహం చేశారు.

జిల్లాలవారీగా అరెస్టు వివరాలు

శ్రీకాకుళం	11	371
విశాఖపట్నం	5	95
తూర్పు గోదావరి	9	172
పశ్చిమ గోదావరి	8	151
కృష్ణ	8	201
గుంటూరు	5	157
చిత్తూరు	4	75
అనంతపూర్	9	155
మహబూబ్ నగర్	3	49
నల్లగొండ	7	468
వరంగల్	6	211
ఖమ్మం	5	235
కరీంనగర్	5	231
మెదక్	6	322
అదిలాబాద్	2	42
నిజామాబాద్	2	51

శ్రీకాకుళం జిల్లా

చీపురుపల్లి: చీపురుపల్లిలో నేడు కాపుకంఠం గ్రామం నుండి రెండవదళం 14 మంది సత్యాగ్రహం చేశారు. శ్రీ పి తవిటయ్య అనే రామమూర్తి నాయకత్వం వహించారు ఈ తాలూకాలో సత్యాగ్రహం చేసినవారి సంఖ్య ఇప్పటికి 167 కు చేరింది ఇంకా అనేక గ్రామాలవారు సత్యాగ్రహం చేయడానికి ముందుకు వస్తున్నారు అనేక కొత్త గ్రామాలవారుకూడా తమంత తాము వచ్చి సత్యాగ్రహం చేస్తామని అంటున్నారు. కాపుకంఠం గ్రామం నుండి లోగడ 16 మంది శ్రీ వెంకా అప్పలస్వామి (పంచాయతీ ఉపాధ్యాయులు) నాయకత్వాన వచ్చి పాల్గొన్నారు.

పెక్కలి ఫిబ్రవరి 21 వ తేదీన పెక్కలిలో ఇజ్జవరం గ్రామ యువజన సంఘాధ్యక్షుడు శ్రీ వీరఘట్టం నందేశు నాయకత్వాన 18 మంది సత్యాగ్రహంచేశారు వీరు ఇజ్జవరం, ముకుందపురం, బాడుగామ, చిన్న గురువూరు, మొగిలిపాడు గ్రామాలనుండి వచ్చారు. 18 మంది సత్యాగ్రహులలో 12 మంది గిరిజనులు, తాలూకా గిరిజన నాయకుడు శ్రీ పవర బొడ్డు పాల్గొన్నారు. దళం, సత్యాగ్రహానికి ముందు పట్టణంలో ఊరేగింపు జరిపింది. తాలూకా ఆఫీసు బంద్ అయింది.

తూర్పుగోదావరిజిల్లా

అఖిలపక్ష కార్యాచరణ సమితి సభ్యులు శ్రీ ఎస్ నాగేశ్వరరావు నాయకత్వాన రాజోలు తాలూకా ఆఫీసుముందు నేడు సత్యాగ్రహం జరిగింది, నిన్న జరిగిన సత్యాగ్రహానికి శ్రీ ధర్మారావు నాయకత్వం వహించారు.

సత్యాగ్రహుల పేర్లు అల్లూరి నరసింహరాజు బొక్క నరసింహం, దేవ నరసింహారావు, చింతా అచ్చయ్య చింతా అర్జునరావు, నేతల కృష్ణమూర్తి, కుసుమ శ్రీరాములు, భాగవతుల కృష్ణమూర్తిగార్లు,

అమలాపురం అమలాపురంలోపెనుమత్స కృష్ణంరాజు నాయకత్వాన ఫిర్కా వ్యవసాయ కార్మిక సంఘ నాయకులుశ్రీ సత్యనారాయణ, అల్లూరి రామచంద్రరాజు, రావకొండ వెంకటరత్నం, జి కాళిదాస్, కాసి శ్రీరాములు అల్లూరి సత్యనారాయణరాజు, (ముమ్మిడివరం) గార్లు డిప్యూటీ కలెక్టరు కార్యాలయంముందు సత్యాగ్రహం చేశారు, సత్యాగ్రహానికి ముందు

(మిగతా 7 వ పేజీలో)

జనగామలో 118 మంది నిరాహారదీక్ష

సత్యాగ్రహంలో కొత్తఘట్టం

జనగామ ఫిబ్రవరి 21

వరంగల్లుజిల్లా జనగామలో ఈ నెల 20 వ తేదీన 6 గంటలకు అదనపు భూమిశిస్తు రద్దు, బంజరు భూముల సత్వర పంపకం కోరుతూ శ్రీ జి. గోపాలరెడ్డి (వరంగల్లుజిల్లా రైతుసంఘ కార్యదర్శి)గారి నాయకత్వాన 118 మందిరైతు వ్యవసాయ కార్మికులు తహశీల్ కచేరీముందు ఉదయం 6 గంటలనుండి సాయంత్రం ఆరు గంటలవరకు సామూహిక నిరాహారదీక్ష కొనసాగించారు, నిరాహారదీక్షకు ముందు వీరు జనగామ, ఎల్లర్తల సిద్ధంకి,గోవనగిరి కోమాళ్ల పల్లకొండ, బండనాగారం కుర్పల్లి, మొ॥ గ్రామాలకు చెందిన 2 వేల మందితో ఊరేగింపు జరిపి తహసీల్ కార్యాలయానికి చేరుకున్నారు

స్త్రీల ముందంజ

నిరాహారదీక్షలో పాల్గొని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాన్ని మార్పించుటకు స్త్రీలుకూడ ముందంజ వేస్తున్నారు ఆ మమ్మల్ని సత్యాగ్రహంగా చేస్తుకొంది అని ప్రదర్శనలో పాల్గొంటూ స్త్రీలు ముందుకు వస్తున్నారు. వసరమడ్ల గ్రామానికిచెందిన నలుగురు స్త్రీలు, నర్సమ్మ (35 సం॥) యారమ్మ (28 సం॥), గౌరమ్మ (60 సం॥), నాళమ్మ (౨౫ సం॥)ఊరేగింపులో, ఆ తర్వాత జరిగిన నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

పికెటింగ్ కొనసాగింపు

శ్రీ బ్రహ్మయ్య గారి నాయకత్వాన 12 మందితో కూడిన ఒక దళం లోపల నిరాహారదీక్ష జరుగుచుండగా గేటువద్ద పికెటింగు జరిపారు వారిని పోలీసులు అరెస్టుచేసి, తీసుకెళ్ళారు. నిరాహారదీక్ష కొనసాగిస్తున్నవారిని చూచుటకు వందలాది జనం తహసీల్‌దార్ కార్యాలయంవద్ద గుమికూడారు

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ఈ నెల 29 వ తేదీన పార్లమెంటులో ప్రతిపాదించ బడుతుంది

కరీంనగరంలో సత్యాగ్రహుల నిరశన దీక్ష

అధికారుల దౌర్జన్యానికి నిరసనగా

కరీమ్‌నగర్, ఫిబ్రవరి 20

సత్యాగ్రహులపట్ల ప్రభుత్వం అనుసరించుతున్న అమానుష వైఖరికి నిరసనగా నేటి నుండి ఇక్కడ జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి డాక్టర్ సి. హెచ్ వెంకటరామారావు గారి నాయకత్వాన సత్యాగ్రహుల దళంఒకటి నిరాహారదీక్షను ప్రారంభించింది.

ఈ సందర్భంలో కొన్ని వేల మంది ప్రదర్శకులనుద్దేశించి కమ్యూనిస్టునాయకులు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి శ్రీ బద్దంఎల్లారెడ్డిగార్లు ప్రసంగించారు.

సత్యాగ్రహం చేయడానికి వందలాది మంది ముందుకు వస్తున్నారు, కరీమ్‌నగర్‌లో ఉత్సాహం వెల్లివిరుస్తోంది.

20వ సత్యాగ్రహదళం తరపున నాయకుడు డాక్టర్ సి.హెచ్. వెంకటరామారావుగారు జిల్లా కలెక్టరుకు ఒక నోటీసు యిస్తూ తాము నిరాహారదీక్షను సాగించడానికిగలకారణాలను వివరించారు

ఆ నోటీసులో ఈ క్రింది అంశాలున్నాయి

సత్యాగ్రహ వార్తలు పత్రికలకు, ఇతర ప్రాంతాల ప్రజలకు అందకుండా టెలిఫోను, టెలిగ్రాఫ్, ఆపరేటర్లపైన, పోస్టల్ అధికారులపైన వొత్తిడి తీసుకొని రావటంద్వారా అణచి వేస్తున్నది.

సత్యాగ్రహులకు, వారి సానుభూతిపరులకు భోజనాలు పెట్టవలదని హోటళ్ళ యజమానులపై వొత్తిడితెచ్చి, వారిపై చర్యలను తీసుకోగలమని బెదిరించుతూ వుంది

రోజంతా లాకప్‌లో వుంచికూడా సత్యాగ్రహులకు భోజనం పెట్టడానికి ప్రభుత్వం నిరాకరించుతోంది

తాలూకా, జిల్లా కేంద్రాల్లో శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తున్న వారిని అవసరమనుకుంటే అరెస్టు చేయడానికి బదులు లాఠీచార్జి చేయడం తన్నడం, ఇతర విధాలుగా బెదరించడంజరుగుతున్నది.

సత్యాగ్రహులపట్ల నిష్పక్షపాతంగా వ్యవహరింపని ఎడల తాము నిరాహారదీక్షను సాగించవలసివస్తుందని, వేరే గత్యంతరం లేదని ఆ నోటీసులో తెలిపారు. (వి. వి.)

ఇటీవల భద్రతాసంఘంలో బ్రిటన్ అమెరికాలు తీసుకున్న వైఖరి ఫలితంగా కాశ్మీరు సమస్యా పరిష్కారం మరింత కష్టతరంగా పరిణమించిందని శ్రీ దాస్గా వ్యాఖ్యానించారు.

ఫిబ్రవరి
28
విడుదల!
పూర్ణా రిలీజ్
గంగాధర
గౌరి ప్రొడక్షన్స్ సమర్పించు
బంగారు తిమ్మరాజు
(శ్రీవేంకటేశ్వర పూజామహిమ)
రచన సంగీతం కెమెరా నృత్యం
ఆరుద్ర • వేటూరి • కోదండపాణి • వేణు • చోప్రా
నిర్మాతలు దర్శకత్వం
S.భావనారాయణ • G.విశ్వనాథం
NAVARANG

మన రాజకీయాలు

ప్రజావాంఛను తృణీకరించే బడ్జెట్ ప్రతిపాదనలు

15 లక్షల నామమాత్రపు మిగులుతో 1964 – 65 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ బడ్జట్‌ను ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు ప్రతిపాదించారు.

150 రూ॥లలోపుజీతంకల ప్రభుత్వోద్యోగులకు అదనంగా 5 రూ॥లు 150–300 రూ॥ల మధ్యగల ఉద్యోగులకు అదనంగా ఆరు రూపాయలు కరువుభత్యం ఇవ్వటానికి ప్రభుత్వం నిర్ణయించింది తాలూకా కేంద్రాలలో పనిచేసే ప్రభుత్వోద్యోగులకు కూడా కాంపెన్సెటరీ అలవెన్సు ఇవ్వాలని నిశ్చయించింది

ఈ అదనపు ఖర్చుల ఫలితంగా నామమాత్రపు మిగులు కాస్తా 1 కోటి 78 లక్షల తరుగుగా మారుతుంది.

యన్. జి. వో లకు తదితరులకు ఎంతో ఉదారంగా కరువుభత్యం పెంచామని చెప్పుకోటానికే ఆర్థికమంత్రి ఈ విధంగా మిగులు, తగులు లెక్కలు తయారుచేశారా అనిపిస్తుంది.

నిజానికి ఈ పెంచిన కరువుభత్యం ఏందుకూ కొరగాదు

జీవన వ్యయసూచీ పెరుగుదలకనుగుణంగా కరువుభత్యం పెంచాలనే కోర్కెను, దేశం మొత్తంమీద కార్మికులు, మధ్య తరగతి ఉద్యోగులు యావన్మందీ వ్యక్తం చేస్తున్నారు కేంద్రం యీ సూత్రాన్ని మాటల్లో అంగీకరించిందేగాని అమలుమాత్రం జరపటంలేదు.

కనీసం తమ కరువుభత్యంలో పదిరూపాయల పెరుగుదల ఉండాలని రాష్ట్రంలోని యన్. జి వో లూ ఉపాధ్యాయులు తదితరులు ఆందోళన చేస్తున్నారు.

కనుక ప్రభుత్వం మంజూరుచేసిన రూ 5 అదనపు కరువుభత్యం ఉద్యోగులకు ఏమాత్రమూ సంతృప్తి కలిగించలేదు రాష్ట్ర యన్ జి. వో సంఘ కార్యదర్శి శ్రీ రాములుగారు ప్రభుత్వ నిర్ణయంపట్ల తమ అసంతృప్తిని ప్రకటించారు. తమ వైఖరిని నిర్ణయించుకునేందుకు మార్చి 1 న రాష్ట్ర ఎన్.జి వోల కార్యవర్గం సమావేశం కానున్నది.

పన్నులభారం

కొత్తగా ఈసంవత్సరంపన్నులేమీ విధించలేదని ఆర్థికమంత్రి గొప్పగా చెప్పుకున్నారు.

గత సంవత్సరం విధించిన పన్నులభారమే విపరీతంగా ఉంది. ఆ భారం భరించలేకనే, ప్రస్తుతం యావదాంధ్రలోని, రైతాంగ ప్రజ సత్యాగ్రహోద్యమం సాగిస్తున్నారు. అదనపు భూమిశిస్తు రద్దుకు, బంజర్ల పంపకానికి జరుగుతున్న సత్యాగ్రహం ప్రస్తుతం 125 కు పైగా కేంద్రాలలో జరుగుతున్నది ఒకేరోజున దాదాపు 4 వేలమంది ప్రభుత్వ కార్యాలయాలవద్ద పికెటింగ్ చేస్తున్నారు.

ఆంధ్రదేశంలో ఈనాడొక పెద్దసత్యాగ్రహోద్యమం జరుగుతున్న వాస్తవాన్ని మాటమాత్రంగూడా ఆర్థికమంత్రి ప్రస్తావించ నిరాకరించారు.

ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా అన్ని ప్రతిపక్షాలకు చెందిన 80 మంది సభ్యులు శాసనసభనుండి బడ్జెట్ ప్రసంగ సందర్భంలో వాకౌట్ చేశారు శాసనమండలిలోనూ ప్రతిపక్షాల వారు వాకౌట్ చేశారు.

పన్నులభారం ప్రజలపై ఎంతగా ఉందో, ముఖ్యంగా అదనపు శిస్తు ఫలితంగా రైతాంగం ఎంతగాక్రుంగిపోతున్నదో ప్రభుత్వం ప్రకటించిన లెక్కలద్వారానే వెల్లడవుతున్నది

సవరించబడిన అంచనాల ప్రకారం, 1963–64 లో భూమి శిస్తు ద్వారా 19 కోట్ల 1 లక్ష 48 వేలు వసూలు అయింది. 1964–65 లో 19 కోట్ల 5 లక్షలు వసూలు అవుతుందని అంచనా 1962 – 63 లో నికరంగా వసూలైంది, 16 కోట్ల 57 లక్షల26వేలు

ఈ మూడు లెక్కలను మాత్రం బడ్జెటు ప్రసంగంలో ఇవ్వటంద్వారా, అదనపు భూమిశిస్తు ఫలితంగా కేవలం 3 కోట్ల పై చిలుకు పన్నులు మాత్రమే పెరిగినట్లు ఒక పొరపాటు అభిప్రాయాన్ని ప్రభుత్వం కల్పిస్తున్నది.

వాస్తవం అదికాదు 1961–62 లో భూమిశిస్తుద్వారా ప్రభుత్వం వసూలు చేసింది పది కోట్ల 20 లక్షల 94 వేలు మాత్రమే ఆ మరుసటి సంవత్సరం 6 కోట్లపై చిలుకు పన్నుల పెరుగుదలకు కారణం అదనపు భూమిశిస్తు తప్ప మరొకటికాదు. 1962 లో అదనపుశిస్తు బిల్లు చట్టమైంది ఈ శిస్తు వసూళ్ళు 62 ఆఖరుకే జరిగాయి కనుక 1961 లెక్కలతో పోల్చిచూసుకుంటేనే గాని అదనపు శిస్తు ఫలితంగా పెరిగిన పన్నులభారం పూర్తిగా బోధపడదు

ఈ వ్యత్యాసం 9 కోట్ల పై చిలుకు ఉన్న విషయం గమనార్హం.

ఇంతేకాదు 1956–64 సంవత్సరాలమధ్య భారతదేశంలోని ఇతరరాష్ట్రాల్లో భూమిశిస్తు నూటికి 29 శాతం మాత్రం పెరగగా. అదే కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో భూమిశిస్తు 140 శాతం పెరిగింది

వ్యవసాయాదాయంలో ఇతర రాష్ట్రాల కంటె ఆంధ్ర వెనకపడేఉంది. కాని భూమిశిస్తు పెరుగుదలలోమాత్రం ఇతర రాష్ట్రాల కంటె ముందున్నది

భూమిశిస్తుతోపాటు రాష్ట్ర ప్రభుత్వం విధించిన అమ్మకంపన్ను, పంచదార, తేయాకు కిరోసిన్, బట్టలువంటి అత్యవసర వస్తువులపై కేంద్రం విధించినపన్నులలో హెచ్చుభాగమూ రైతాంగమే భరించవలసి వస్తున్నది.

1957–58 లో రాష్ట్ర ప్రభుత్వం విధించిన అమ్మకం పన్ను 8 కోట్ల 30 లక్షలు కాగా 1963–64 లో ఈ మొత్తం 15 కోట్ల 14 లక్షలైంది.

కేంద్రంవిధించినఎక్సైజ్ పన్నులు 1953లో 94 కోట్లుకాగా 1963–64 లో, 700 కోట్లు అయినాయి.

ఇందులో ఆంధ్రప్రదేశ్ వాటా 21 కోట్ల నుండి 53 కోట్లకు పెరిగింది.

ఇందులో తిరిగి రైతాంగం భరించే వాటా 14 కోట్లనుండి 36 కోట్లకు పెరిగింది.

ఆంధ్రప్రదేశ్ మొత్తం ఆదాయం 1963–64 లో 68 కోట్ల 64 లక్షలు. ఇందులో కేవలం భూమిశిస్తుద్వారా లభించేది దాదాపు 48 కోట్లు

భారతదేశం మొత్తంమీద రైతు చెల్లించే సగటు భూమిశిస్తు 4 రూ॥ల 70 న పైసలు, ఆంధ్రలో ఈ సగటు 7 రూ

పై అంకెలన్నీ కంఠోక్తిగాతెలియజేస్తున్న విషయం ఒకేఒకటి

ఆంధ్ర రైతాంగం శిస్తు భారంతో కుంగిపోతున్నది

ఇక ఈభారం భరించలేకనే. నేడుయావదాంధ్రలోనూ మహోధృతంగా సత్యాగ్రహం కొనసాగుతున్నది.

ఈ పై అంకెలతోపాటు, మరొకఅంశాన్ని కూడా గమనించాలి 1939 రూపాయి విలువతో పోల్చిచూస్తే నేటి రూపాయి విలువ 19 న పైసలు మాత్రమే.

ధరల పెరుగుదల ఫలితంగా రూపాయి విలువ ఆ మేరకు పడిపోయిందన్నమాట.

ఈ వాస్తవాలేవీ ఆర్థిక మంత్రి దృష్టిలో లేవు.

మెట్టు మెట్టుగా తిరోగమనం

ఈ ఏడు నామమాత్రపు మిగులుతో బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు, అదనపు పన్నులు విధించనందుకు రాష్ట్ర మంత్రి తనను తానే అభినందించుకున్నారు. ప్రభుత్వ వాదనలకు వంతపాడే కొన్ని వర్గాలు కూడా ఆర్థిక మంత్రిని అభినందించాయి.

కాగా ఆర్థిక మంత్రి ప్రసంగాన్నే చదివితే, అన్ని రంగాలలోనూ. పురోగమనం కంటె తిరోగమనమే హెచ్చుగా ఉన్నట్లు స్పష్టమౌతుంది.

దేశంలోని ఇతర ప్రాంతాలవలెనే ఆహార ధాన్యాల ఉత్పత్తి కొంచెం తగ్గినట్లు అంకెలవల్ల తేలుతోంది.'

"వినియోగవస్తువుల సాలుసరి ధరలసూచీ సంఖ్య ఇదివరకటికంటె కొద్దిగా పెరిగింది.

"రాష్ట్రంలో కార్మికయజమానుల స్థితిగతులు 1962 లో ఉన్నంత తృప్తికరంగా లేవు."

'ఆహార ధాన్యాల ఉత్పత్తి కొంచెం తగ్గుముఖం చూపింది అనంతపురంజిల్లాలో రాగి, కృష్ణాజిల్లాలో ఫగం పుగాకుపంట దెబ్బతిన్నది"

కొత్తగూడెం, విశాఖపట్నాలలో ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణం 'కొంచెం మందగించింది.'

ఇటీవల ఏర్పాటుచేసిన సహకార పంచదార ఫ్యాక్టరీలలో కొన్ని చెరకు దొరకని కారణంగా ఏమంత పురోగమించలేదు.'

ఇలాంటి వాక్యాలు ఆర్థిక మంత్రి ప్రసంగం నిండా ఉన్నాయి.

ఐనప్పటికీ రాష్ట్ర పరిస్థితి సంతృప్తిగా ఉన్నదని ఆయన ప్రకటించుకోవటమేఆశ్చర్యకరం

రాజమండ్రి పేపరు మిల్లును ప్రయివేటు రంగానికివ్వకూడదని ప్రజలందరూ ఆందోళన చేస్తున్నారు కాని ప్రయివేటు రంగానికి ఈ పరిశ్రమను కట్టబెట్టాలనే ఆలోచనను ప్రభుత్వం ఇప్పటికీ విరమించుకోలేదు.

కనుకనేబడ్జెట్ ప్రతిపాదనపట్ల ప్రతిపక్షాల వారందరూ తీవ్ర అసంతృప్తి వెలిబుచ్చారు.

పంట జప్తులు, నిర్బంధ విధానం

అదనపు శిస్తుభారం ఎంత హెచ్చుగాఉందో తెలియజేయటానికి, ప్రభుత్వం నిర్బంధంగా చేస్తున్న పంటజప్తులే ఉదాహరణ

శక్తిలేకనే రైతాంగం శిస్తులు చెల్లించలేకపోతున్నారు ఈకాగా వాస్తవాన్ని ప్రభుత్వం గుర్తించక రాష్ట్రంలో పెక్కుచోట్ల పంట పొలాలను సైతం జప్తుచేయటానికి పూనుకుంటున్నది

ఒక్క కరీంనగర్ జిల్లాలోనే ఇప్పటికి పదివేలజప్తు నోటీసులను ప్రభుత్వం జారీచేసిందంటేనే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో బోధపడుతుంది.

శాంతియుతంగా పికెటింగ్ చేస్తున్న సత్యాగ్రహులపై ప్రభుత్వం నిర్బంధ విధానాన్ని తీవ్రతరం చేస్తున్నది

నెల్లూరు గన్నవరం, దేవరకొండ, పార్వతీపురం, కరీంనగర్ మొదలైన పెక్కు ప్రాంతాలలో పోలీసులు సత్యాగ్రహులపైన, మహిళలపై సైతం దారుణంగా లాఠీచార్జీలు చేశారు

కొన్నిచోట్ల సత్యాగ్రహులను నిర్బంధించి. కొన్ని మైళ్ళదూరం తీసుకువెళ్ళి వదలి వేస్తున్నారు

మెదక్ జిల్లాలో, దేశరక్షణ చట్టంక్రింద సత్యాగ్రహులను అధికారులు అరెస్టుచేశారు మరి కొందరిపై వారంట్లు జారీచేశారు.

ప్రజాభిప్రాయాన్ని గమనించి, తమ మొండి వైఖరి విడనాడటానికి బదులు నిర్బంధవిధానంద్వారా సత్యాగ్రహోద్యమాన్ని అణచివేయవచ్చుననే ప్రమాదకరమైనవైఖరిని రాష్ట్ర ప్రభుత్వం అనుసరించదలచుకున్నట్లుంది

ఈ ధోరణి శోచనీయం.

మూడో ప్రణాళికాలంలో, అనగా ఐదేండ్లలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అన్నీ కలిసి మొత్తం 1750 కోట్లు పన్నులు విధించాలని మొదట్లో తలపెట్టారు ఇందులో కేంద్రం వాటా రు. 1100 కోట్లు, కాగా గతమూడు సంవత్సరాలలోనే, కేంద్రం 1900 కోట్ల పన్నులను వసూలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు గత మూడేండ్లలో మొత్తం 500 కోట్ల పన్నులు విధించాయి, అనగా, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కలిసి పన్నుల విధింపులో ఐదేండ్ల లక్ష్యాన్ని మూడేండ్లకే అధిగమించా రన్నమాట.

కనుక ఈ ఏడు అదనంగా పన్నులేవీ విధించలేదని ఆంధ్ర ఆర్థిక మంత్రి చెప్పుకునేమాటలకు విలువలేదు.

ప్రజలపై పన్నులభారం తగ్గించటం నేటి సమస్య ఇదే నేటి ప్రజావాంఛ.

ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని ఆర్థికమంత్రి ప్రసంగం ద్వారా తెలుస్తున్నది.

మరొక వారంరోజులనో కేంద్ర ఆర్థిక మంత్రి కృష్ణమాచారి తన బడ్జెట్ ప్రతిపాదనలు చేయనున్నారు ప్రజావాంఛ ఎట్ల కేంద్రం ఎట్టి వైఖరి అవలంబిస్తుందోఅప్పుడుగాని తెలియదు.

ఒరిస్సా ఐ.ఎ.యస్. ఆఫీసర్ సస్పెన్షన్

భువనేశ్వర్, ఫిబ్రవరి. 21

ఐ. ఎ. యస్. ఆఫీసరు శ్రీ సోమనాద్ మిశ్రాను ఉద్యోగాన్నుండి సస్పెండ్ చేస్తూ నేడు ఒరిస్సా ప్రభుత్వం ఆర్డరు జారీచేసింది.

కలకత్తాలోని సెరాజుద్దీన్ అండ్ కంపెనీ వ్యవహారాలను దర్యాప్తు జరుపుతున్న సందర్భంలో 1963 అక్టోబరు 19 వ తేదీన ఈ ఆఫీసరు ఇంటిని కేంద్ర సి ఐ డి. శాఖ సోదాచేసింది.

ఈ ఆఫీసరును సస్పెండ్ చేయవలసిందిగా చాలాకాలం క్రిందటనే కేంద్ర ప్రభుత్వం ఒరిస్సా ప్రభుత్వానికి సలహా యిచ్చింది.

ఆ ఆఫీసరువద్దనుండి సంజాయిషీ కోరామనీ, ఆ సంజాయిషీపై కేంద్ర ప్రభుత్వ లేఖ రాష్ట్ర ప్రభుత్వానికి నిన్న మధ్యాహ్నమే చేరిందనీ, తత్ఫలితంగా ఆయనను సస్పెండ్ చేస్తూ ఆర్డరును జారీచేశామనీ హోమ్‌మంత్రి శ్రీ నీలామొహెంటాయి నేడు శాసనసభలో చెప్పారు.

'స్వాధీనత' పత్రిక మూసివేత

కలకత్తా, ఫిబ్రవరి 20

11 సంవత్సరాలనుండి పశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు దిన పత్రికగా నడుస్తున్న 'స్వాధీనత' ఆగిపోయింది.

భారత కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ తీర్మానానుసారం ఆర్గనైజింగ్ కమిటీ, పార్టీబాధ్యతలన్నింటితోపాటు 'స్వాధీనత' నిర్వహణను కూడ పునరుద్ధరించబడిన ప్రదేశ్ కమ్యూనిస్టు సమితికి అప్పగించింది. కాని ప్రదేశ్ సమితి తిరస్కరించినందువల్ల 'స్వాధీనత' ప్రచురణ ఆగిపోయింది.

ప్రదేశ్ సమితి సభ్యులలో అత్యధిక సంఖ్యాకులు అరెస్టయి, డిటెయిన్ చేయబడినప్పుడు 1962 నవంబరులో 'స్వాధీనత' పత్రిక నిలిచిపోగా, కేంద్ర కార్యవర్గం నియమించిన ఆర్గనైజింగ్ కమిటీ స్వాధీనత ప్రచురణను కొనసాగించింది

నెల్లూరుజిల్లా దర్శితాలూకా మొదటి సత్యాగ్రహదళం, దళ నాయకులు శ్రీ మేదగం రామసుబ్బారెడ్డి, తదితర సత్యాగ్రహులు వున్నారు.

'ప్రజాందోళన ద్వారా ప్రభుత్వాన్ని లొంగదీయగలం'

సిద్దిపేట బహిరంగ సభలో శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ప్రసంగం

హైద్రాబాద్, ఫిబ్రవరి 21

పంచవర్ష ప్రణాళికలను, అభివృద్ధి పథకాలను అమలు పరచేందుకు ఎక్కువ వనరులు అవసరమేనని కమ్యూనిస్టుపార్టీ అంగీకరిస్తుందని, అవిధంగా అందరూ ద్వేషించే అదనపు శిస్తు లాంటివి విధించకుండానే అనేక వనరుల ద్వారా డబ్బును నేకరించవచ్చునని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖర రెడ్డి అన్నారు.

మెదక్‌జిల్లా సిద్దిపేటలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ శాసనసభలోను, పార్లమెంటులోను కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు అనేక ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను చేశారని, అయితే ప్రభుత్వం వాటిని పెడచెవినిపెట్టి ఉద్దేశపూర్వకంగానే ప్రజలమీద ఈ అదనపు పన్నులభారాన్ని మోపిందని అన్నారు

ఈ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించేలా చేయగలశక్తి ప్రజానీకానికి ఉందనే విశ్వాసం తనకు గలదని, ఇప్పుడు జరుగుతున్నసత్యాగ్రహంలో కమ్యూనిస్టులేగాక కాంగ్రెసువాదులు, తదితర పార్టీల ప్రజానీకం కూడ పాల్గొంటున్నారని శ్రీ రాజశేఖరరెడ్డి అన్నారు.

ఒక వైపు రోజురోజుకీ సత్యాగ్రహం సంఖ్యలోను, కేంద్రాలలోను విస్తృతమవుతుంటే, సన్నగిల్లుతున్నదని ప్రభుత్వం ప్రచారం చేయటం ప్రజలను మభ్యపరచటానికి చేసే ప్రయత్నం మినహా మరొకటి కాదని ఆయన అన్నారు.

ఈ సభకు శాసన మండలి సభ్యులు శ్రీ ఎ గురవారెడ్డి అధ్యక్షత వహించారు. సిరాజుద్దీన్‌కూడ ఈ బహిరంగసభలో ప్రసంగించారు.

కార్మికుల ప్రభుత్వ భీమా పథకం

బందరు, తణుకు ప్రాంతాలకు అమలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

కార్మికుల ప్రభుత్వ భీమాపథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని బందరు, తణుకు ప్రాంతాలకు ఫిబ్రవరి 22 వ తేదీ అర్ధరాత్రినుండి విస్తరింపచేయడానికి నిర్ణయమైంది

దీని ఫలితంగా మరో 1780 ఫ్యాక్టరీ కార్మికులకు ఈ పథకంవలన లాభం కలుగుతుంది.

ఈ పథకం అమలులోవున్న ప్రాంతాల్లో కార్మికుల కుటుంబాలకు వైద్య సౌకర్యం లభించుతుంది ఇందుకోసం రెండు ప్రదేశాల్లో ఆసుపత్రులు ప్రత్యేకంగా వారికోసం పని చేస్తాయి.

ధరల పెరుగుదల: కేంద్ర ఆర్థికమంత్రి విచిత్రవైఖరి

వినిమయ వస్తువుల ధరలు అనాటికానాటు విపరీతంగా పెరుగుతున్నాయి. కనుక జీవన వ్యయసూచికకు అనుగుణంగా కరువుభత్యం పెంచాలని. వేతనాలలో 25 శాతం పెరుగుదల వెంటనే జరగాలనీ, పన్నులభారం తగ్గించాలనీ. వనరుల సేకరణ ప్రత్యామ్నాయ మార్గంలో ప్రథమచర్యగా బ్యాంకులను జాతీయం చేయాలని దేశవ్యాపితంగా ఆందోళన జరుగుతోంది. ఈ ఆందోళనలో తొలి ఘట్టంగా దేశమంతటా కార్మిక ప్రతినిధులు నాయకులు మూడు రోజులు నిరాహార దీక్ష సాగిస్తున్నారు. ఒక్క ఆంధ్రలోనే మూడో రోజున 9 వేలమంది నిరాహార దీక్ష సాగించారు. ఫిబ్రవరి 7 న పార్లమెంటు ఎదుటరైల్వే కార్మికులు గొప్ప ప్రదర్శన చేశారు.

ధరలు పెరిగినట్లు ప్రభుత్వమే అంగీకరించక తప్పటంలేదు.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ కృష్ణమాచారి లోక్‌సభలో ఒక ప్రకటన చేస్తూ

'గత సంవత్సరం అంతటా ఈ ధరలు పెరుగుతూనేఉన్నాయి ప్రభుత్వానికి ఇది ఎంతో ఆందోళన కలిగిస్తున్నది' అని అన్నారు.

ఈధరల పెరుగుదల ప. బెంగాల్, మధ్య ప్రదేశ్‌లలో హెచ్చుగా ఉన్నట్లు కూడా అంగీకరించారు.

కాగా, ధరల నిరోధానికి ఆయన సూచించే చర్యలు మాత్రం ఏమిలేవు

ఆహార, పారిశ్రామికోత్పత్తి తగినంతగా లేదు, ఉత్పత్తిని ప్రోత్సహించేందుకై ప్రైవేటు పెట్టుబడి దారులకు ప్రోత్సాహం కల్పించాలి, ఇందుకుగాను ఒక అభివృద్ధిబ్యాంకును ప్రభుత్వం ఏర్పరుస్తుంది" అని మాత్రం అన్నారు.

ఈ చర్యలవల్ల ధరలను అదుపులో పెట్టటం సాధ్యం కాదుగదా. ధరలు మరింత పెరగటమే జరుగుతుంది

ధరల పెరుగుదలకు ప్రధాన కారణం. బ్యాంకింగ్‌వంటి కీలక పరిశ్రమలు ప్రయివేటు వ్యక్తుల చేతులలో ఉండటం.

2 వేల కోట్ల పెట్టుబడితో, 20 వేల నిధులపై బ్యాంకర్లు యాజమాన్యం వహించి వినిమయ వస్తువుల ధరలను తమ చిత్తం వచ్చినట్లు పెంచుతున్నారు కనుక బ్యాంకులను జాతీయం చేయాలనే కోర్కె దేశం నలుమూలలా వ్యక్తమౌతోంది.

ఐనా ఈ ప్రజాఘోష చెవిటివాని ముందు శంకమూదినట్లు కేంద్ర ఆర్థికమంత్రికి మాత్రం వినపడటం లేదు.

కేంద్ర హోంమంత్రి శ్రీ నందా ఇటీవల రాజ్యసభలో ప్రసంగిస్తూ ధరల పెరుగుదలకు వర్తకులే కారణమని స్పష్టంచేశారు. కేంద్ర ప్రభుత్వం తన ఉద్యోగుల కరువుభత్యంలో ఇటీవల పెంచిన రెండు రూపాయలు ధరల పెరుగుదల నెదుర్కోటానికి ఏమాత్రమూ చాలదనికూడా ఆయన అంగీకరించారు

కనుక ఏవో కన్నీళ్ళతుడుపుగా రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాలు, ఉద్యోగుల కరువుభత్యాన్ని కొద్దిగా పెంచినంత మాత్రాన ఎట్టి ప్రయోజనమూ లేదు.

బ్యాంకుల జాతీయకరణ తక్షణ కర్తవ్యమై ఉండగా, ప్రభుత్వం అందుకు పూనుకోక ప్రైవేటు బ్యాంకులపై ఏవో అదుపులు విధిస్తామనుకోవటం కేవలం భ్రమ, బ్యాంకులను ప్రభుత్వం ఎప్పటికైనా జాతీయం చేస్తుందేమో అనే భయంతో బ్యాంకుల యజమానులు ఈ పాటికే అనేక లాలూచీ పనులు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

అఖిల భారత బ్యాంకు ఆఫీసర్ల సంఘాధ్యక్షులు శ్రీ చక్రవర్తి ఇటీవల ఒకప్రకటనచేస్తూ కొన్ని బ్యాంకులు ఉచితంగా బోనసు వాటాలను జారీచేస్తున్నాయని, తమ బంధు మిత్రులను కీలక స్థానాలలో చేరుస్తున్నాయని తెలియజేశారు జాతీయం చేయటమే జరిగితే ఎక్కువ నష్ట పరిహారాన్ని పొందేందుకు, తమ బంధు మిత్రులు, యిష్టులు, కొత్త వ్యవస్థలో సైతం కీలకస్థానాలలో ఉండేందుకు బ్యాంకింగ్ యజమానులు ఈమోసపు పనులు చేస్తున్నారు

దావ కింద నీరు వలె ప్రైవేట్ పెట్టుబడిదారులు ఇన్ని మోసాలు చేస్తున్నా ప్రభుత్వం విమ్మకు నీరెత్తినట్లు కూచోటమేగాక, ప్రైవేటు ఉత్పత్తిని పెంచేందుకై యజమానులకు ఇంకా అదనపు ప్రోత్సాహం ఇవ్వాలనిచూస్తున్నారు.

పాముకు పాలుపోయటం తప్ప ఇది మరొకటికాదు

బ్యాంకింగ్ రంగాలో 58 శాతం నిధులను కేవలం ఆరు బ్యాంకులుకంట్రోలుచేస్తున్నాయి ఈ బ్యాంకర్లకు, పారిశ్రామిక యజమానులకు సన్నిహిత సంబంధాలున్నాయి ఈ గుత్త పెట్టుబడిదారీవర్గం 3000 కోట్లు పై చిలుకు గుత్తధనంతో, ఆర్థికరంగంలో పోటీ ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నది. పన్నుల ఎగవేత ద్వారా ఏటా వందల కోట్లు రూపాయలు ప్రభుత్వాన్ని నష్టపరుస్తున్నది

ప్రభుత్వం ఇంతవరకూ అనుసరిస్తున్న ఆర్థిక విధానాల ఫలితంగా ప్రణాళికల లాభాలలో హెచ్చుభాగం, దేశంలోని పది గుత్తకుటుంబాలకు ధారాదత్తమౌతున్నాయి.

ప్రైవేటురంగం పెట్టుబడిలో 28 శాతం, అనగా 308 కోట్ల 90 లక్షల పెట్టుబడిపై కేవలం 18 కుటుంబాలు ఆధిపత్యం కలిగి ఉన్నాయి జాతీయాదాయం పెరుగుదలలో హెచ్చుభాగం వీరేస్వాహా చేస్తున్నారు.

ఆర్థిక వ్యత్యాసాలు హెచ్చుతున్నాయి.

గ్రామసీమలలో ఈ నాటికీ, 30 శాతం భూమి గ్రామీణ ప్రజలలో 5 శాతంగా మాత్రమే ఉన్న భూస్వాముల చేతులలో కేంద్రీకృతమై ఉంది. సాగుభూమిలో 1 శాతం మాత్రమే రైతాంగంలో 20 శాతం ప్రజల అధీనంలో ఉంది

గ్రామాలలోనూ, పట్టణాలలోనూ, ధనిక వర్గం మాత్రమే ప్రభుత్వ విధానాల ద్వారా లాభిస్తున్నది పేదల బతుకులు నానాటికి అధ్వాన్నమవుతున్నాయని, మహలనోబిస్ కమిటీ తెలియజేసిన పై లెక్కల ద్వారానే తెలుస్తున్నది.

ప్రత్యామ్నాయ మార్గం

ప్రస్తుత ఆర్థిక సంక్షోభంనుండి బయట పడాలంటే ప్రభుత్వ విధానాలలో సమూలమైన మార్పులు రావాలి

బ్యాంకులను ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయటం, ప్రభుత్వమే ధాన్యంటోకు వ్యాపారాన్ని చేపట్టటం అవసరం.

తిండిగింజలలో స్వేచ్ఛా వ్యాపారం కొనసాగినంతవరకూ, ఆహార ధాన్యాల ధరలు అదుపులోకి రావని, ప్రభుత్వమే ధాన్యవ్యాపారం చేపట్టాలని పంజాబ్ గవర్నర్ పట్టంథానుపిళ్ళైవంటవారు పంజాబ్ విధాన్ సభ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తూ తెలియజేశారు.

మద్యపాన నిషేధచట్టం విరర్థకమైందని ప్రతిరాష్ట్రంనుండీ వార్తలు వినవస్తున్నాయి

మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నాయక్, ఈ చట్టాన్ని స్వల్పంగా సవరించాలని తలపెట్టాడు. కాగా, టేక్‌చంద్ కమిటీ నివేదిక వెలువడేవరకు, ఆగవలసిందిగా కేంద్ర నాయకత్వం సలహా ఇచ్చింది.

టేక్‌చంద్ కమిటీ నివేదిక తయారీ పూర్తి అయింది త్వరలో ఆనివేదిక వెలువడనున్నది

మద్యపాన నిషేధ చట్టాన్ని సడలించే విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వంతలపెట్టినవిధానాలనునివేదిక పూర్తిగా బలపరచినట్లు తెలుస్తున్నది

ఆంధ్ర ప్రభుత్వం సైతం. టేక్‌చంద్ కమిటీ సూచనలను అమలు జరపడం ద్వారా ప్రత్యామ్నాయ వనరులను సేకరించవచ్చునుగదా

మనసుంటే మార్గం లేకపోలేదు.

కాగా ప్రస్తుత ప్రభుత్వం తనకు తానై ప్రజా వ్యతిరేక విధానాలను వదలుకోదు.

ప్రజాందోళన, పోరాటము ఒత్తిడి ఇవి మాత్రమే ప్రభుత్వవిధానాలలో మార్పు తీసుకురాగలవు

ఆంధ్రరైతాంగం, సాగిస్తున్న సత్యాగ్రహోద్యమం, దేశవ్యాపితంగా కార్మికవర్గం సాగిస్తున్న కార్యాచరణ ఈ లక్ష్యంతోనే జరుగుతున్నాయి

ఆంధ్రప్రభుత్వం ఈ నాటికైనా ప్రజాందోళనలోని పరమార్థాన్ని గుర్తించి తన మొండి వైఖరిని మార్చుకొని అదనపు భూమిశిస్తు రద్దుకు, బంజర్ల సక్రమపంపకానికి చర్యలు తీసుకోవటం ఉచితం కాగలదు

— బలరామమూర్తి.

అనేక పరిషత్తుల్లో నాటకాలలో ప్రథమ ప్రశంసలందుకొన్న పాలకొల్లు నటుడు రావూరి నాగభూషణంరావు తాను రచించిన 'మారినమనుషులు' నాటకం మహేంద్ర పిక్చర్సు అధిపతి శ్రీ మద్దుర్ల వెంకట్రామదాసుగారికి అంకితమిచ్చారు. సభకు స్థానిక శాసనసభ్యులు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణ మూర్తిగారు అధ్యక్షత వహించారు.

"ఆందోళనకరంగా ధరల పెరుగుదల"

గత సంవత్సర ఆర్థిక పరిస్థితిపై పార్లమెంటుకు ప్రభుత్వ నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

నేడు పార్లమెంటు ఉభయసభలకు ఆర్థిక మంత్రిశ్రీటి టి కృష్ణమాచారి 1963–64 సంవత్సరపు ఆర్థిక సమీక్షను సమర్పించారు. సాధారణంగా ఇది బడ్జెట్‌తోనే అందచేస్తారు. కాని ఈ ఏడాది కొద్దిరోజులు ముందుగానే దానినిచ్చారు.

గత సంవత్సరం అంతా ధరలు పెరుగుతూనే వుండడం చాల ఆందోళనకరమైన విషయమని ఆ నివేదిక తెలుపుతూంది.

ధాన్యం, గోధుమ, చెరకు మొదలయిన వ్యవసాయ వస్తువుల పంట తగ్గడంచేత ధరలు పెరిగాయనీ, సాధారణంగా ప్రతి సంవత్సరం ఉత్తరార్థ భాగంలో కనిపించే ధరల తగ్గుదల ఈ ఏడాది కనబడలేదనీ నివేదిక తెలుపుతూంది

వేరు వేరు రాష్ట్రాలలో వేరు వేరు వస్తువుల ధరల పెరుగుదలను సాకల్యంగా వివరిస్తూ 1964 జనవరి ఆఖరుకి నిరుడు ఆ రోజునాడు గన్న 10 శాతం పెరిగినట్లు వివరించాడు. తినుబడి నూనెల ధరలు తగ్గినా, అక్టోబరు తర్వాత బెల్లం ధరలు తగ్గుతున్నా గోధుమలకు, జొన్నలు మొదలయిన కాయ ధాన్యాలకు పత్తికి ఇటీవల ధరలు పెరగడం ఆందోళనకరమేనని నివేదిక తెలుపుతూంది.

ప్రజానీకం వుపయోగించే వస్తువులమీద పరోక్షపు పన్నులుహెచ్చుగా విధించకపోయినా లోటు బడ్జెట్టు కాకుండా చూసినా ధరలు పెరిగాయని తెలుపుతూంది.

ధరలు స్థిరంగా ఉండాలంటే ఉత్పత్తి పెంచాలనీ, కంట్రోళ్లు విధించడం తగ్గించాలనీ నివేదికలో తరచుగా పేర్కొనబడింది ఉత్పత్తిని పెంచేటందుకు ఇంతవరకు తీసుకొన్న చర్యలను వివరించింది

ధరలను స్థిరీకరించడానికి భవిష్యత్తులో చేయదలచిన వానిని సూచన మాత్రంగాయిస్తూ "వస్తువుల పంపకంమీద ప్రభుత్వ అధికారాన్ని బలపరచేటందుకు నిరంతర కృషి అవసరం" అన్నారు.

వస్తువుల వుత్పత్తి పెరుగుతున్న మాట నిజమే అయినా అనుకొన్న వేగంలో పెరగడంలేదని నివేదిక తెలిపింది

గత సంవత్సరం పెరిగినంతగా 63–64లో కూడా పెరుగుతుందని భావించేరు. కాని అల్లా జరగలేదు

అనుకొన్నంతగా కాకపోయినా ప్రధాన పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి పెరుగుదల మొత్తంమీద బాగానే వున్నదంటూ–"పరిశ్రమలలోనే కాదు. ముఖ్యంగా వ్యవసాయంలో ఉత్పత్తిని బాగా పెంచే కర్తవ్యాన్ని రాబోయే నెలల్లో దృఢపరచవలసి వుంటుందని" నివేదిక పేర్కొంది

ఎరువులు, రహదారులు, బొగ్గు మొదలయిన ప్రాథమిక వస్తువుల ఉత్పత్తి పెరిగింది, సీటి పారుదల విషయాలలో పెట్టుబడులు ఎక్కువలాభసాటిగా పెడుతున్నారు రాంచీలోని భారీయంత్ర నిర్మాణ కర్మాగారంలో మచ్చుకోసం ఉత్పత్తి చేస్తున్నారు. గని తవ్వకం యంత్రాల వుత్పత్తి వచ్చేసంవత్సరం ప్రారంభం అవుతుంది

ఇచ్చి పుచ్చుకోడాల సర్దుబాటు కొంత చక్కబడింది.దానినింకాచక్కబరచాలనీ.స్వల్ప వ్యవధి. మధ్యకాలిక వ్యవధిలో తిరిగి యివ్వవచ్చే అప్పులమీద దిగుమతులు చేయకుండా నిలపాలనీ లేకుంటే వాయిదా వచ్చిపడిన ఋణ మొత్తం పెరుగుతూన్నదనీ, నివేదిక తెలుపుతూంది

బంగారు దొంగ దిగుమతులకు తోడ్పడుతున్న విదేశీ ద్రవ్యాన్ని నిలుపుకొనే ఉద్దేశంతో బంగారు కంట్రోలు నిబంధనలుద్దేశించబడినాయనీ, బంగారు పనివారికి తాత్కాలికంగా పని కల్పించవలసి రావడంచేత కొన్ని నిబంధలను సడలించినా, బంగారు వాడకం తగ్గించేకృషిని సడలించడం జరగదని వ్రాస్తూంది.

రద్దీ సమయంలో ఋణసౌకర్యాలను సమకూర్చే ఉద్దేశ్యంతో రిజర్వుబ్యాంకు ఇటీవల కొంత ధారాళంగా అప్పు లిస్తూండడాన్ని పేర్కొని, ఆ సౌకర్యాల నుపయోగించి జట్టీ బేరాలు సాగించి, నిలువలు చేసుకోకుండా కనుగలిగి ఉండాలని నివేదిక హెచ్చరించింది.

భారతదేశం చైనాతో సామరస్యం కుదుర్చుకోవాలని ఆయూబ్

రావల్పిండి : ఫిబ్రవరి 21

భారత, అమెరికాదేశాలు చైనాతో సామరస్యం కుదుర్చుకోవాలంటూ పాక్ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్ నేడొక పత్రికాగోష్టిలో సలహా ఇచ్చారు చైనా భారత సంబంధాలుచెడినందుకు తప్పు భారతదేశానిదే అన్నట్లు ఆయన మాట్లాడారు. తనతో సజావుగా వ్యవహరించే వారిపట్ల తాను సజావుగానే వ్యవహరించేందుకు చైనా సిద్ధంగా ఉంది"ని కూడా ఆయన చెప్పారు.

ఇచ్చి పుచ్చుకునే పరణిలో సంప్రతింపులకు చైనా సిద్ధంగానే ఉన్నదనీ,అయితే సంప్రతింపులకు నిరాకరిస్తున్నది భారత దేశమే అనీ ఆయన ఆరోపించారు. ముఖాముఖి సంప్రతింపులకు ముందు షరతులు పెడితే ఏదేశమూ అంగీకరించ జాలదన్నారు.

సరిహద్దు తగాదాకు కూడా బాధ్యత భారత దేశానిదే అని ఆయన ఆరోపించారు

అమెరికాతోకూడా శాంతి కలిగి జీవించాలనేదే చైనా అభిలాష అనీ. అయితే ఛాంగ్-కైషెక్ విషయంలో స్వీకరించిన బాధ్యతలను నిర్వర్తించవలసిన కర్తవ్యం అమెరికాపై ఉన్నది కాబట్టి ఈ అభిలాష ఫలించలేదని ఆయన, అమెరికా కు నొప్పి కలుగకుంటా వ్యాఖ్యానించారు.

అమెరికా-చైనా సంబంధాలను గురించి తాను చౌఎన్-లైతో మాట్లాడటం అమెరికా కోరికపై జరగలేదని ఆయన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూఅన్నారు.

ఐక్యఅరబ్‌రిపబ్లిక్, సింహళ, యుగోస్లావియాలు తలపెట్టిన ద్వితీయ తటస్థదేశాల సమావేశంవల్ల ఫలితాలేమీఉండవని ఆయూబ్ ముందుగానే తేల్చేశారు ఈరోజుల్లో ఏదేశాన్నీ తటస్థమని అనడానికి వీల్లే దన్నారు. భారత దేశం తటస్థం కాదన్నారు.

ఈ పత్రికాగోష్టి జరగడానికి ముందు ఆయూబ్, చౌఎన్‌లైలు మూడుగంటలసేపు చర్చలు జరిపారు. అంతర్జాతీయ సంబంధాలను గురించి, ముఖ్యంగా భారత-చైనా, అమెరికా-చైనా సంబంధాలను గురించి చర్చించామని ఆయూబ్ అన్నారు తమ చర్చలలో నిర్ణయాలేవీ జరగలే దన్నారు.

కాశ్మీర్ సమస్య

కాశ్మీర్ సమస్యను గురించి చౌఎన్‌లై తన అభిప్రాయాన్ని చెబుతారని తా ననుకుంటున్ననసీ అయితే తమ చర్చలలో ఆ దశ ఇంకా రాలేదనీ ఆయూబ్ చెప్పారు.

తమ చర్చలవల్ల కొత్త ఫలితాలేమీ ఉండవని కూడా ఆయన అన్నారు.

భారత విలేకరుల మినహాయింపు

ఈ పత్రికా గోష్ఠికి రావల్పిండిలోని భారత పత్రికా విలేకరులను పిలవలేదు. పత్రికా గోష్ఠికి తమను రానివ్వవలసిందని వారు పంపిన అభ్యర్థనను కూడా త్రోసిపుచ్చారు.

కాలువలోకారుబోల్తా ఒకరి మరణం

పుల్లేటిక్కుర్రు ఫిబ్రవరి 16

కొత్తపేట తాలూకా పలివెల వంతెనవద్ద మలుపు తిరుగుతూ అమలాపురానికి చెందిన ఒక అద్దెకారు నేటి తెల్లవారుగట్ల ప్రమాదవశాత్తూ పదవల కాలువలోకి బోల్తాకొట్టింది. డ్రైవరు చనిపోయాడు. క్లీనరు మాత్రం ప్రమాదం నుండి బతికి బయటపడ్డాడు. కోనసీమలోని అతి ప్రమాదకరమైన వంతెనలలో ఇది ఒకటి. వంతెనకు ఇరువైపులా మలుపులను తగ్గించి, రోడ్డును వెడల్పు చేయడం అత్యావశ్యకం. (వి వి)

గోదావరిపై వంతెన నిర్మాణం ఖర్చు

ఆంధ్రప్రభుత్వంచే కోటి రూపాయల చెల్లింపు

హైద్రాబాద్, ఫిబ్రవరి 21

రాజమండ్రివద్ద గోదావరినదిపై వంతెనను నిర్మించేందుకుగాను తనవంతు భాగమైన ఒక కోటి రూపాయలను ఆంధ్ర ప్రభుత్వం రైల్వే మంత్రిత్వశాఖకు యిచ్చింది.

ఈ విషయాన్ని నేడు ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి 1964 – 65 సంవత్సరానికి బడ్జెట్‌ను ప్రతిపాదించుతూ తెలియజేశారు.



నూజవీడు తాలూకా ఆఫీసుముందు ముసునూరు రైతులు 20 వ తేదీన శ్రీ దేవినేని వెంకటరత్నంగారి నాయకత్వాన సత్యాగ్రహం జరిగింది.

శ్రీ నాగిరెడ్డిగారి సత్యాగ్రహం

ఫిబ్రవరి 25న [illegible]పురంలో

హైద్రాబాద్ ఫిబ్రవరి 23

అఖిలభారత కిసాన్‌సభాసహాయ కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సం కార్యదర్శి అయిన శ్రీ నండూరి ప్రసాదరావు ఫిబ్రవరి 25 వ తేదీన విజయవాడ తాలూకా ఆఫీసువద్ద ఒకదళంతో కలసి సత్యాగ్రహం చేస్తారు

శాసనసభ ప్రతిపక్ష ఉప నాయకుడు, ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గ సభ్యులూ అయిన శ్రీ తరిమెల నాగిరెడ్డి ఈనెల 28 వ తేదీన అనంతపురంలో సత్యాగ్రహంచేస్తారు. (వి. వి)

అమెరికా నిర్బంధించిన క్యూబా నావికుల స్వదేశాగమనం

హవానా, ఫిబ్రవరి

అంతర్జాతీయ జలాల్లో చేపలు పట్టుతుండగా అమెరికావారు నిర్బంధించి తీసుకుపోయిన క్యూబా జాలరి నావికుల్లో 29 మంది నేడు తిరిగి తమదేశంచేరుకున్నారు ఈ29మంది పైనీ అమెరికాలోని ఫ్లారిడా న్యాయస్థాన విచారణ జరిపి, అయిదేసి వందల డాలర్ల జరిమానా, ఆరేసిమాసాల జైలుశిక్ష విధించి విషయం పాఠకులకు తెలిసినదే జరిమానా కట్టేస్తే విడుదల చేసే స్తామని ఫ్లారిడాజ అన్నారు.

అమెరికావారు ఇలా అక్రమంగా బంధించి వారిలో మరొక 25 మందిని ఫ్లారిడా న్యాయస్థానం నిర్దోషులని మొదట్లోనే విడుదల చేశారు.

ఈవేళ తిరిగివచ్చిన 29 మందీ, అమెరికావారు బంధించిన తమ సొంత జాలరినావల్లో వచ్చారు

అయితే వాటిలోని సామాను కొంత అమెరికావారు దొంగిలించారని క్యూబా ప్రధాని కాస్ట్రో తెలిపారు. తిరిగివచ్చిన క్యూబా నావికులకు హవానా హార్బరులో కాస్ట్రో స్వయంగా స్వాగత మిచ్చారు. అమెరికావారు "సముద్ర బందిపోటు దొంగలకన్నా నీచులు"ని కాస్ట్రో ఈ సందర్భంలో ప్రసంగిస్తూ విమర్శించారు.

అమెరికానుండి క్యూబా వచ్చివేసిన ఒక అమెరికన్ ప్రయాణించేసిన నావ క్యూబాలోనే ఉన్నదనీ, క్యూబా జాలరి నావలనుండి దొంగిలించిన సరకుల నన్నిటినీ అమెరికా తిరిగి ఇచ్చివేసేవరకు ఆ నావను వారికి అప్పగించబోమనీకూడా కాస్ట్రో ప్రకటించారు.

బంజరు సమస్య మన బ్రతుకు పోరాటం

బంజరు సాగుదార్ల సభలో ప్రసంగాలు

నరేంద్రపురం, ఫిబ్రవరి 1

తూర్పు గోదావరి జిల్లా, కొత్తపేట తాలూకా బంజరు సాగుదార్ల సమావేశం పోలమ్మపేటలో శ్రీ చొల్లంగి సూర్యనారాయణగారి అధ్యక్షతన ఈ రోజున జరిగింది. సమావేశానికి సుమారు 80 మంది హాజరయారు.

అధ్యక్షుడు సమావేశ ప్రాముఖ్యాన్ని వివరించాక బంజరు రైతు నాయకులు శ్రీ సా సత్యం మాట్లాడారు ఆయన తన ప్రసంగంలో బంజరుసాగుదార్ల పరిస్థితులు వివరిస్తూ, ఇలా అన్నారు. ఈ బంజరు భూముల సమస్య ఈనాటిదికాదు. గత 22 ఏళ్ళనుండీ ఇది సమస్యగానే వుంది. పభుత్వం తాత్కాలికంగా చేసే వాగ్దానాలు తప్ప ఈ సమస్య ఈనాటి పరిష్కరింపబడలేదు

ప్రకాశం మంత్రివర్గ హయాములో మన నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు శ్రీ గం నాగేశ్వరరావు ఈ సమస్యపై ప్రవేశపెట్టిన తీర్మానం ప్రాసయుగా బంజర్లు పంపకం, సాగు దార్లకు పట్టాలివ్వడం ఈనాటికీ పూర్తి అవలేదు మన జిల్లాలో 307 గురు రాజకీయ బాధితులకి 1825 ఎకరాల భూమి మనం సాగులోకి తెచ్చినది పంపకం చేసింది ప్రభుత్వం మనకిక సత్యాగ్రహ మొక్కటే శరణ్యం గతంలో మేము భార్యాబిడ్డలతోసహా బంజరు పోరాటం నడిపి జైళ్ళకు వెళ్లాం ఈ పోరాటాన్ని బ్రతుకు పోరాటంగా మనం గ్రహించాలి"

తర్వాత తాలూకా వ్యవసాయ కార్మిక నాయకుడు శ్రీ కునుమ చినవీరాస్వామి మాట్లాడుతూ 'కులభేదాలు, పార్టీ భేదాలు పాటించక సత్యాగ్రహోద్యమంలో పాల్గొనాలి అన్నారు.

సత్యాగ్రహానికి కార్మికుల అండ

వరంగల్లులో 2 వేలమంది ఊరేగింపు

వరంగల్, ఫిబ్రవరి 18

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్‌కాంగ్రెసు పిలుపు ననుసరించి నిన్న బీడీ, సిగార్ వర్కర్సు యూనియన్ కార్మికులు, అజంజాహి మిల్లు కార్మికులు రైతు సత్యాగ్రహాన్ని బలపరుచుతూ బ్రహ్మాండమైన పూరేగింపు సాగించారు. దాదాపు 2 వేల మంది కార్మికులు దీనిలో పాల్గొన్నారు

ఇందులో అధిక సంఖ్య స్త్రీలది ఈ ఊరేగింపునకు యూనియన్ కార్యదర్శి యన్, రాజనారాయణ నాయకత్వం వహించారు. రైతు సత్యాగ్రహం వర్ధిల్లాలి అదనపు శిస్తు చట్టం రద్దు కావాలి బంజరు భూములకు పట్టాలు ఇవ్వాలని వెయ్యి బీడీలకు కూలి రెండు రూపాయ లివ్వాలని నినాదాలు ఇచ్చారు. పూరేగింపు చార్ బావులి నుండి ప్రారంభం అయి మొకరంజాహ్‌రోడ్ గుండా చౌరాస్తా స్టేషన్ రోడుమీదుగా జిల్లా లేబర్ ఆఫీసరు కార్యాలయానికి వెళ్లింది.

వెయ్యిబీడీలకు 2/- రెండు రూపాయలు ఇవ్వాలనికోరుతూ జిల్లా లేబరుకార్యాలయాధికారికి మెమోరాండం సమర్పించారు.

శాంతియుత పరివర్తన అంటే రివిజనిస్టు పంథాయా?

సోషలిస్టు విప్లవాన్ని, శాంతియుత పరివర్తన సమస్యను పోటీపెట్టడం తప్పు

ప్రశ్న : సోషలిస్టు విప్లవం అనే అభిప్రాయానికి బదులుగా శాంతియుత పరివర్తన అనే అభిప్రాయాన్ని కమ్యూనిస్టు ఉద్యమంలోని అధిక సంఖ్యాకులు ప్రతిపాదించుతున్నపుడు వారు రివిజనిస్టులు కాదనడానికి ఆస్కారంఏది ? (యస్ హనుమంతరావు, గుంటూరు.)

శ్రీ మోహిత్ సేన్

జవాబు. సోషలిస్టు విప్లవాన్ని, సోషలిజానికి శాంతియుత పరివర్తననూ ఒకదానికొకటి పోటీగాపెట్టడం, ఈ రెండు అభిప్రాయాలకు ముట్లు ముడి వేయడంలోనే ఈ ప్రశ్నలో ప్రధానంగా హేతురహిత స్వభావం కనపడుతోంది. కమ్యూనిస్టుపార్టీ యేదైనా-వాస్తవానికి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సమష్టిగా అంగీకరించిన పత్రాలు యేవైనా- శాంతియుత పరివర్తన సాధ్యతను గురించి మాటాడినపుడు సోషలిస్టు విప్లవ స్వరూపం గురించిన వరకే అది పరిమితమై ఉంది

సోషలిస్టు విప్లవం సోషలిస్టు విప్లవంగానే ఉంటుంది. అయితే నేడు ఆ విప్లవం శాంతియుత పరివర్తనద్వారా అంటే అంతర్యుద్ధ ఫలితం తప్పనిసరిగా అవసరంలేకుండానే సాధ్యంకావచ్చు అలా సాధ్యమయ్యే స్వరూపాలలో శాంతియుత పరివర్తన ఒకటి సాయుధ తిరుగుబాటూ, అంతర్యుద్ధంతోకూడిన పోరాటమే సోషలిస్టు విప్లవ స్వరూపం అని పైన ప్రశ్నించిన పాఠకుడు భావించుతున్నట్లు స్పష్టమౌతోంది. సోషలిస్టు విప్లవాన్ని సాయుధ తిరుగుబాటు అంతర్యుద్ధాలతో ఆయన సమతూకం వేస్తున్నాడు

చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం తీసుకొన్న వైఖరినే ఆయనకూడా తీసుకొన్నాడు. 1957 నవంబరులో ఒక పత్రంలో (అంతర్గతం ఇప్పుడు బహిరంగ పరచబడింది) చైనా కమ్యూనిస్టుపార్టీ ఇలా అంది

'మాకు తెలిసినంత వరకు ఇది(శాంతియుత పరివర్తన - రచయిత) సాధ్యం కాగలదేశం ఇంకా ఒకటి కూడాలేదు. అందుచే ఆచరణలో దీనికి ప్రాముఖ్యం లేదు"

ఇంగ్లండులో సోషలిస్టు విప్లవం శాంతియుత పద్ధతుల ద్వారా జరిగే అవకాశ మున్నదని 1870ప్రాంతాలలో మార్క్సు, ఎంగెల్సులు అన్నారనే విషయంమనం జ్ఞాపకం ఉంచుకోవాలి 1917 ఫిబ్రవరి విప్లవం తర్వాత "సోవియట్లకే అధికారమంతా" అనే నినాదం శాంతియుత పద్ధతుల ద్వారా సాధించ వచ్చుననీ, అందుచే సోషలిస్టు విప్లవాన్ని కూడా సాధించ వచ్చుననీ లెనిన్ అభిప్రాయ పడ్డారనే విషయం మనం గుర్తుంచుకోవాలి

ఈ రెండు విషయాలను చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం అదే పత్రంలో పేర్కొన్నందున, ఎవరూ దీనిని కాదని వాదించరు శాంతియుత పరివర్తన సోషలిస్టు విప్లవం సాధ్యమయే స్వరూపాలలో ఒకటిగా మార్క్సిజం - లెనినిజం స్థాపకులు గుర్తించారన్నది సుస్పష్టం శాంతియుత పరివర్తనకూ, సోషలిస్టు విప్లవానికి పోటీ పెట్టడం అంటే మార్క్సు లెనిన్‌లకు వ్యతిరేకంగా పోవడం. మార్క్సిజం-లెనినిజం ప్రధాన సూత్రాలను వ్యతిరేకించడం అన్నమాట.

మరో మూడు వాస్తవాలు

ఈ సందర్భంలో మరో మూడు వాస్తవాలను పేర్కొనవచ్చు. మొదటిది: 1919లో హంగరీ సోషలిస్టు విప్లవం శాంతియుత పరివర్తనా రూపంలోనే సాధించబడింది. ఈ విప్లవాన్ని లెనిన్ ప్రశంసించారు. అయితే తర్వాత ఈ విప్లవం అణచి వేయబడింది. అదే సమయంలో ప్రపంచంలో అనేక సాయుధ తిరుగుబాట్లు కూడా ఇదేవిధంగా అణచివేయబడ్డాయి.

రెండవది: సోషలిజానికి బ్రిటన్ పంథా అనే బ్రిటిష్ కమ్యూనిస్టుల కార్యక్రమం-1951 లో రూపొందించబడింది. అందులో శాంతియుత, పార్లమెంటరీ పద్ధతుల ద్వారా సోషలిజం అని చెప్పబడింది ఈ కార్యక్రమం మరెవ్వరోకాదు - స్టాలిన్ సహకారంతో రూపొందించబడింది. శాంతియుత పరివర్తనను అవహేళన చేసేవారు తాము స్టాలిన్‌ను గట్టిగా సమర్థించేవారమని ఎప్పుడూ చెప్పుకోవడం విచిత్రం.

మూడవది 1958 లో అమృత్‌సర్ పార్టీ కాంగ్రెస్‌లో భారత కమ్యూనిస్టుపార్టీ ఏకగ్రీవంగా అంగీకరించిన నిబంధనావళి ఉపోద్ఘాతంలో శాంతియుత పరివర్తన సాధ్యమనే విషయం స్పష్టంగా పేర్కొనబడింది ఆ సమయంలో భారత కమ్యూనిస్టుపార్టీ నాయకత్వపు "అతివాద" విమర్శకులు ఈనాటివలె ఈ సూత్రాల విషయంలో గగ్గోలు పెట్టలేదు.

శాంతియుత పరివర్తన గురించిన మాత్రం అసలు సరియైనదేమిటి ? 1957 మాస్కో ప్రకటన (1960 మాస్కో స్టేట్‌మెంటులో ఇదే పూర్తిగా అక్షరాలా పొందుపరచబడింది) నుండి సుదీర్ఘంగా ఇక్కడ ఉల్లేఖించుతున్నాము.

"ఈనాడనేక పెట్టుబడిదారీ దేశాలలో కార్మిక వర్గం ఐక్యమై వివిధ పార్టీలమధ్య ప్రజాసంస్థలమధ్య ప్రజాతంత్ర సంఘటనలేక మరొరకమైన ఒప్పందం రాజకీయ సహకారం సాధించగలిగితే, కార్మికవర్గం దాని అగ్రగామిశక్తి నాయకత్వాన, అధిక సంఖ్యాక ప్రజలను ఐక్యంచేసి అంతర్యుద్ధం లేకుండానే, రాజ్యాధికారంచే జిక్కించుకొని. ప్రధానమైన ఉత్పత్తి శక్తుల యాజమాన్యాన్ని ప్రజాపరం చేయగల అవకాశం ఏర్పడ్డది

'అధిక సంఖ్యాక ప్రజలపై ఆధారపడి, పెట్టుబడిదారీ, భూస్వామ్యశక్తులతో రాజీపడే ధోరణిని విడనాడలేని అవకాశవాద శక్తులను తంతా తిప్పికొడుతూ కార్మికవర్గం, అభివృద్ధి నిరోధక ప్రజావ్యతిరేకశక్తులను ఓడించగలదు, పార్లమెంటులో మెజారిటీ స్థానాలు సంపాదించగలదు పార్లమెంటును, బూర్జువా వర్గ ప్రయోజనాలను కాపాడేసాధనంనుండి కార్మికవర్గ ప్రయోజనాలనురక్షించే సాధనంగా మార్చగలదు, పార్లమెంటుకు వెలుపల ప్రజా పోరాటాలను నడపగలదు, అభివృద్ధి నిరోధక శక్తుల ప్రతిఘటనను ఓడించగలదు సోషలిస్టు విప్లవాన్ని శాంతియుతంగా పూర్తిచేసేందుకు అవసరమైన పరిస్థితులను కల్పించగలదు.

నిర్విరామ వర్గపోరాటం

గుత్తపెట్టుబడి దారులకు అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా సమూలమైన సాంఘికసంస్కరణలకు శాంతి- సోషలిజంకోసం, కార్మిక, రైతు, పట్టణమధ్య తరగతి ప్రజలవర్గ పోరాటాలను నిరంతరాయంగా విశాల ప్రాతిపదికపై కొనసాగించి నప్పుడే ఇదంతా సాధ్యమౌతుంది

ప్రజలకు వ్యతిరేకంగా దోపిడీ వర్గాలు దౌర్జన్యానికే పూనుకొన్నప్పుడు, శాంతియుత పరివర్తనకు భిన్నమైన మార్గానికిగల అవకాశాన్ని గుర్తించుకోవడం అవసరం, పాలక వర్గాలు అధికారాన్ని ఎప్పుడూ ఐచ్ఛికంగా వదులుకోరని లెనినిజం బోధిస్తున్నది. అనుభవం రుజువు చేస్తున్నది

అట్టి సందర్భంలో వర్గపోరాటాలరూపం, వాటి తీవ్రతస్థాయి కార్మికవర్గంమీదకంటే, అధిక సంఖ్యాకులైన ప్రజల కోర్కెలకు వ్యతిరేకంగా అభివృద్ధి నిరోధకవర్గాలు ప్రదర్శించే ప్రతిఘటనపైన, సోషలిజానికి జరిగే పోరాటంలో ఏదో ఒక దశలో ఈ అభివృద్ధినిరోధక శక్తులు ప్రయోగించే దౌర్జన్యంపైన ఆధారపడి ఉంటాయి.

సోషలిజానికి జరిగే పరివర్తన ప్రతి ఒక్క దేశంలో ఏ మార్గం తీసుకోంటుందన్న సమస్య ఆ దేశ నిర్దిష్ట చారిత్రక పరిస్థితులపై ఆధారపడి వుంటుంది .

ఈ సందర్భంలో కొన్ని అంశాలనుగురించి నొక్కిచెప్పవలసి వుంటుంది.

మొదటిది , శాంతియుత పరివర్తన, సోషలిస్టు విప్లవం సాధ్యంకాగల అవకాశాలలో ఒకటనీ, అదిసాధ్యంకాగల స్వరూపాలలో ఒకటనీ స్పష్టంగా పేర్కొనబడింది, శాంతియుతమో శాంతియుతం కానిదో, ఏదోఒకే పద్ధతి సాధ్యమనిచెప్పి శ్రామికులను శ్రామికవర్గ పార్టీని అది చేతులు కట్టివేయలేదు.

రెండవది : బాలట్ పెట్టెలపై ఆధారపడడంతోగాని, లేక ప్రజాతంత్రాన్ని ఎల్లప్పుడూ "గౌరవించే" అభివృద్ధినిరోధక శక్తుల మంచి నమ్మకంమీద ఆధారపడటంతోగాని, శాంతియుత పరివర్తనను సమతూకం చేయరాదు ఇలా సమతూచడం రివిజనిస్టులు, పిడివాద ధోరణిగలవారు మాత్రమే చేస్తారు. వీరిద్దరూ కూడా శాంతియుత పరివర్తన అనే భావనను వక్రంచేస్తారు.

పార్లమెంటుకూ, ఎన్నికలకూ, తప్పకుండా నిర్వహించవలసిన పాత్ర ఉంది. వీటిలో గట్టి మెజారిటీని సంపాదించడం శాంతియుతపరివర్తనకు ఒక ప్రముఖమైన విషయమే పార్లమెంటును నాశనం చేయకూడదు. విధ్వంసం చేయరాదు కాని పెట్టుబడిదారీ వర్గానికి సేవ చేసే సాధనంగా ఉన్న దానిని కార్మికప్రజలకు సేవచేసే సాధనంగా మార్చాలి.

శాంతియుత పరివర్తన సాధ్యమన్నది వాస్తవం చేసే పోరాటంలో ప్రస్తుత ప్రజా తంత్ర హక్కులను సంరక్షించుకొని విస్తృతపరచే పోరాటానికి చాలా పెద్ద పాత్ర వుంది.

ప్రజా ఐక్యతపైన, వర్గ పోరాటాన్ని విశాలంగా నిరంతరాయంగా అభివృద్ధి చేయడం పైన, పార్లమెంటేతర ప్రజా పోరాటంపైన, రాజ్యాధికారాన్ని సంపాదించే అవసరంపైన శ్రీతంగా నొక్కిచెప్పడం జరిగింది.

పొరపాటు విమర్శ

శాంతియుత పరివర్తన అనే భావం పోరాటం విలువను తగ్గించివేస్తుందనీ, వోట్లపెట్టెమీదనే సంపూర్ణంగా ఆధారపడుతుందనీ, పాలకవర్గంయొక్క చిత్తశుద్ధిని నమ్ముకుంటుందనీ, కొంతమంది "అతివాద" విమర్శకులు శాంతియుత పరివర్తనా భావాన్ని నిందిస్తున్నారు.

ప్రజానీక ఐక్యత లేకుండా, విస్తృతమైన స్వభావం గల వర్గపోరాటం లేకుండా కార్మిక వర్గ అధికారం లేకుండా, సోషలిజానికి శాంతియుత పరివర్తన వుండజాలదు ఇది లేకుండా సోషలిజానికి యితరవిధమైన పరివర్తనకూడా యేదీ వుండజాలదు.

కొంతమంది 'అతివాద" విమర్శకులు ఆశించేది శాంతియుత పరివర్తన లేకుండా సోషలిజాన్ని సాధించాలని కాదు. ప్రజానీక ఐక్యత విస్తృత వర్గపోరాటములేకుండా సోషలిజాన్ని సాధించాలని, 'విశాల' ప్రజానీకాన్ని సమీకరించడం "అతి కష్టం" అనీ, ఐక్య సంఘటనలు నిర్మించడం 'అతి కష్టం" అనీ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి విస్తృతపరచడం అతి కష్టం" అనీ, అతివాద' విమర్శకుల మనస్సుల లోపల ఒక భావం వుంది "పరిశుద్ధ" విప్లవకారుల సాయుధ తిరుగుబాటు కొన్ని కావించి, అంతర్యుద్ధంద్వారా బూర్జువావర్గాన్ని "తుదముట్టించడం' ఎంత సులభతరం ! ఎంత సూక్ష్మతరం ! అని వాళ్ళు భావిస్తున్నారు తరువాత అతి త్వరగా ప్రజానీకం మనవైపు వస్తారట !

ఇది కేవలం ఊహకూడాకాదు

1948-51 మధ్యకాలంలో ఈ విధమైన "అతివాద" దుందుడుకు విధానం భారత కమ్యూనిస్టు పార్టీమీద రుద్దబడిందికూడా, పార్టీసభ్యులూ అగ్రగామి ప్రజానీకమూ మహోన్నతమైన వీరకృత్యాలు గావించారు మృతవీరుల స్మృతి మనల నెల్లప్పుడూ ఉత్తేజ పరుస్తుంది కాని, ఐక్య ప్రజానీక కార్యాచరణకు బదులుగా సాయుధ పోరాటం సరిపోతుందనే పొరపాటు సిద్ధాంతమే ఆ (1948-51) కాలంనాటి మౌలికమైన పొరపాటు.

అందువల్లనే, ప్రజానీకాన్ని "ఉత్తేజపరచే" హింసా చర్య యేదైనా చేయాలని అగ్రగాములకు, జైల్లో వున్న వాళ్ళకు కూడా, అనాడు ఉద్బోధించబడింది. కానీ ప్రజానీకం ఉత్తేజం పొందలేదు. పార్టీకి, ప్రజా సంఘాలకూ, ప్రజలకూ విపత్తు సంభవిల్లింది.

పార్టీకి ప్రజలకూ జ్ఞాపకశక్తి తక్కువగా వుంటుందనీ, 1948-51 విధానం తెచ్చిన విపత్తులను మరిచిపోయి వుంటారనీ, మన "అతివాద' విమర్శకులు ఆశిస్తున్నట్లు కనపడుతుంది. ఇక్కడ కూడా వాళ్ళ ఊహ పొరపాటు జూదమే.

కాబట్టి, అతివాద" విమర్శకులు ప్రజానీక ఐక్యత, ప్రజానీక పోరాటం కావాలని కోరితే,, శాంతియుత పరివర్తన అనే భావం వాళ్ళకు విస్తారమైనఅవకాశం యిస్తుంది ఈ భావం అనుమతించని వేమిటంటే ఒంటెత్తు విధానమూ, దుందుడుకు విధానమూ, సోషలిజంవైపు పురోగమించడానికి చేసే ఏ ప్రయత్నానికైనా-శాంతియుత ప్రయత్నానికైనా తద్భిన్నమైన ప్రయత్నానికైనా - అవి హానికరం

మూడవది శాంతియుత పరివర్తన అనేది ఈనాడు ఒక సంభవమైన విషయం, లెనిన్ కాలంవలె అపురూపమైన అపవాదంకాదు ప్రపంచ వర్గశక్తుల బలాబలాలలో వచ్చిన మౌలికమైన మార్పువలన యిది ఏర్పడింది.

శాంతియుత పరివర్తనను విమర్శించే చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులూ, యితర అతివాదు'లూ, నూతనయుగాన్ని గురించి 1960 మాస్కో స్టేట్‌మెంటులో వున్న మౌలిక సూత్రీకరణను యెప్పుడూ ఉటంకించకుండా జాగ్రత్త వహిస్తున్న విషయం గమనించదగింది

ఈ నాడు ప్రపంచ సోషలిస్టు వ్యవస్థా,సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ సమాజంయొక్క సోషలిస్టు పరివర్తనకొరకూ పోరాడే శక్తులూ, యివే సమాజం యొక్క చారిత్రక పురోగతిలోని ప్రధాన సారాన్నీ, ప్రధాన ధోరణినీ, ప్రధాన లక్షణాలనూ నిర్ణయిస్తాయి.

రెండవ ప్రపంచయుద్ధ అంతానికి ముందు, ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ యేర్పడకముందు, వలసతత్వం ఛిన్నాభిన్నం కాకముందు, పెట్టుబడిదారీ విధానంయొక్క సార్వత్రిక సంక్షోభంలోని మూడవ దశకుముందు వున్న పరిస్థితి కాదు యిది సర్వదేశాల సోషలిస్టు విప్లవాలకు సంబంధించిన ప్రపంచ రాజకీయ వాతావరణంలో వచ్చిన మౌలికమైన గుణాత్మకమైన మార్పులవల్లనే అనేక దేశాలలోని నిజమైన శాంతియుత పరివర్తనావకాశాలు మనకు కలుగుతున్నాయి.

బలవంతంగా వచ్చే అంతర్యుద్ధం

రష్యావిప్లవమూ, చైనావిప్లవమూ రెండూ తీవ్రమైన అంతర్యుద్ధంతో గెలుపొందినాయి. కాని యీ రెండు విప్లవాలలోనూ అంతర్యుద్ధం కోరింది విప్లవకారులు కాదు. సామ్రాజ్యవాదుల సహాయమూ అండదండలూ కలిగిన అభ్యుదయ నిరోధకులు అంతర్యుద్ధాన్ని బలవంతంగా విప్లవకారుల మీద విధించారు

అందువల్లనే, పడగొట్టబడిన బూర్జువా వర్గం, దానికి అంతర్జాతీయ సంబంధాలు వున్నాయి గనుక, కార్మికవర్గంకంటె బలీయమైనదని లెనిన్ అన్నారు ఆరెండు విప్లవాలలోనూ ప్రతీఘాత విప్లవ ఎగుమతియొక్క ఒక నిర్దిష్టమైన రూపమే అంతర్యుద్ధమనేది

నూతనయుగంలో కార్మికవర్గమే తన ప్రత్యర్థికంటె బలీయమైన అంతర్జాతీయ సంబంధాలు-ప్రపంచ సోషలిస్టు వ్యవస్థ, సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులు - కలిగివుంది నూతన యుగంలో అభ్యుదయ నిరోధకులకు ప్రతీఘాత విప్లవ ఎగుమతి క్రమక్రమంగా కష్టతరమౌతుంది కాబట్టి అంతర్యుద్ధాన్ని విధించడం కష్టతరమౌతుంది

అంతేగాదు, సోషలిజంలోని ఆకర్షణశక్తి యొక్క బలం పెరిగే కొద్దీ ప్రతి దేశంలోనూ కార్మికవర్గానికి రాజకీయచైతన్యమూ, నిర్మాణశక్తి పెరగడమేగాక గతంలోకంటే ఎక్కువమంది స్నేహితులుగా యేర్పడుతున్నారు. రష్యాలో సోషలిజంకొరకు యేర్పడిన సంఘటనలో కార్మికవర్గమూ, అతి దరిద్రులైన రైతులూమాత్రమే వుండినారనీ, మధ్యవర్గాలు తటస్థులుగా వుండినారనీ లెనిన్ చెప్పిన విషయాన్ని మనం యిక్కడ స్మరించవచ్చు.

మౌలికమైన మార్పులు

నూతనయుగంలో సోషలిస్టు విప్లవంకొరకు ఏర్పడే సంఘటన విస్తరించి రైతు ప్రజానీకాన్నీ, పట్టణ మధ్యవర్గాలనూ కలుపుకుంటుంది. గతంలో ఎప్పటికంటేనూ ఈనాడుగుత్త పెట్టుబడిదారుల ఏకాకితనం ఎక్కువయింది. వాళ్ళ సాంఘిక పునాది సంకుచితమైంది.

ఈ రెండు మౌలికమైనమార్పులే. ఇవిగాక ప్రజాతంత్ర సంస్థలూ సంప్రదాయాలూ. రష్యాలో గాని కొమింటాంగ్ చైనాలోగాని లేనివి, యీనాడు అనేక పెట్టుబడిదారీదేశాల్లోవున్నాయి. అనేక పెట్టుబడిదారీ దేశాల్లో శాంతియుత పరివర్తనను సంభవమయ్యే విషయంగా చేస్తున్నాయి

ఈనాటివరకు సోషలిజానికి శాంతియుతంగా పరివర్తన చెందినదేశం యేదీ లేదంటూ చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఈభావాన్ని పరిహాసం చేస్తున్నారు. ఇది చాల విచిత్రమైనవాదం !

మార్క్సిజం అనేది ఆచరణకు మార్గదర్శి అనీ, ముందు బాటను చూపించగలిగేదనీ, ఎంగిల్స్ ఏనాడో చెప్పినారు. విజయవంతమైన మొదటి సోషలిస్టువిప్లవానికి 80 యేండ్లు ముందే సోషలిస్టు విప్లవ విజయం అనివార్యమని మార్క్సు శాస్త్రీయంగా రుజువుచేసినాడు

వలసతత్వవిధానం పడిపోతుందనీ, అది పడిపోవడానికి 50 యేండ్లుముందే లెనిన్ జోస్యం చెప్పినాడు. చైనా కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం కూడా, అనేక విషయాల్లో అసాధరణ లక్షణాలు గలిగిన చైనా విప్లవాన్ని విప్లవ మార్గాన్ని. 1949 కి కొన్ని దశాబ్దాలు ముందుగానే, జోస్యం చెప్పింది.

మరి యే విధంగా చైనా నాయకత్వంగానీ, వాళ్ళను సమర్థించే అతివాదులు'గానీ, శాంతియుత పరివర్తనకు గత చరిత్రలో ఉదాహరణలేదని తృణీకరించగలరు ?

నిజమైన కారణమేమంటే, ఈ యుగం నూతనమైందనీ, ప్రపంచ శక్తుల బలాబలాల్లో కొన్ని మౌలికమైన మార్పులు వచ్చినాయనీ అంగీకరించడానికి వాళ్లు నిరాకరిస్తున్నారు మౌలికమైన కారణం యేమంటే వాళ్ళ పిడివాదం ఆ పిడివాదం పేదకంటె హీనమైందని మావో సేటుంగ్ ఒకప్పుడు అన్నారు,

పిడివాదం కార్మికులనూ, వాళ్ళస్నేహితులనూ నిరాయుధులను చేస్తుంది నూతన యుగంలోని నూతన అవకాశాలను కార్మిక వర్గం ఉపయోగించుకోకుండా అడ్డుపడుతుంది. సోషలిస్టు విప్లవంవైపు జరిగే పురోగమనానికి అవరోధం కలిగిస్తుంది. పిడివాదం విప్లవానికి, కార్మికవర్గానికి శత్రువు.

ఒంగోలులో పార్లమెంటుసభ్యులు శ్రీ మాదాల నారాయణస్వామిగారి నాయకత్వాన ఫిబ్రవరి 17 న 61 మంది సత్యాగ్రహంచేశారు. అంతకుముందు దళం ఊరేగింపుగా వెళ్ళుతున్నదృశ్యం.

తరలిరండో రండి— —తండోప తండాలు

కడుపునిండా తిండి కంటినిండా నిదర
ఉండడానికి యిల్లు పండించుటకు నేల
ప్రజలకివ్వగ లేక పలుపాట్లు బెడుతోన్న
అసమర్థ పాలకులు మనకొద్దూ
అందుకే యీనాటి సత్యాగ్రహం.
పుట్టి నట్టాడికీ పుట్ట నట్టాడికీ
పొట్టలో దాగున్న పసిగుడ్డుకీ గూడ
నేల తల్లిని అబ్బసొమ్ముగా పంచేసి
కూలినాలీ జనం కొంపల్ని దీకారు
పేదరైతులనోట్లో మట్టినే గొట్టారు.
పాటిదిబ్బల్నీ పోరంబోకుల్నీ
కాటిలోనేలనీ బంజరూ భూముల్నీ
గంజికైనాలేని కడుపేద వారివలె
దేశభక్తులమంటు కాజేసినారు
వేలాది యెకరాలు తిండిపోతులకి
సెంటు భూమేలేదు పండించువాళ్ళకి
కొట్లకొద్దీ బేళ్ళగుడ్డ ఉత్పత్తి
కట్టుకొనుటకు గజం పీలికేలేదు గతి,
ఉప్పుమీదావన్ను నిప్పుమీదా పన్ను
కూటిమీదా పన్ను నీటిమీదా పన్ను
పండకున్నా పన్ను ఎండినా పన్ను
పండుకున్నా పన్ను కంచేను పన్ను
జుట్టుకీ ముట్టుకీ పెళ్ళికీ చావుకీ
పన్నువేసేరోజు పెద్దదూరంలేదు
పన్నులతో వస్తులతో శిస్తులతో జప్తులతో
బతుకిద్వేమురా యిహ యేద్వేమురా.
ఉప్పు పప్పుల ధరలు నిప్పులామండుతూ
రోజురోజుకి మరీ రాజుకొంటున్నాయి
కొనబోతె కొరివిరా అమ్మబోతే అడివి
ఇనపగజ్జెల తల్లి యింట్లోనె తిష్టేయ
కరువు బతుకే పరువు మర్యాద తీసేయ
చావో బతుకో యేదో తేలాలీ -
నేడు తాడో పేడో ఏదొతేలాలీ.
శిస్తు రా బట్టుటకు జప్తుజేస్తున్నారు
పుస్తెల్ని గింజల్ని తెగనమ్ముతున్నారు
అందలా లెక్కాక అధికారరోగంతో
బధిరాంధకులవోలె హుంకరిస్తున్నారు
తినడాని కన్నమూ కట్ట బట్టాలేక
కుమిలిపోతున్నట్టి కుంగిపోతున్నట్టి
నిరుపేదరైతులూ వ్యవసాయ కూలీలు
జరుగుబాటూలేక తిరుగుబడుతూంటె
పోలీసులొచ్చేసి మాలీసు జేస్తాంటె
తీవ్రంగా కొట్టుతూ బూట్లతో తంతోంటె
ఎవరి కీ స్వాతంత్ర్య మెవరి కీ స్వారాజ్యం ?
ఎవరికొర కీ రాజ్య మెవరికొర కీ స్వేచ్ఛ ?
ఎవరి దీ స్వారాజ్య మెవరి దీ రాజ్యం?
ఇది రామరాజ్యమా రాంధోళ్ళ రాజ్యమా
మాటాడరేమయ్య మాయ నాయకులార ?
అధిక శిస్తులతోటి అటమటించే మనకి
పస్తులతో జప్తులతో అలమటించే మనకి
చావు బతుకుమధ్య చస్తోన్న మనకి
పోలీసు లాఠీలు వొక లెక్కా ?
జైళ్ళు హింసలూ వొక లెక్కా ?
ఎవడడ్డ మొచ్చినా యేది యేమయినా
పార్టీ విభేదాల అడ్డుగోడలనన్ని
నిలువంట పెకలించి నిలిచి పోరాడ్దాం
బొందెలో జీవమ్ము వున్నంతవరకూ
అడుగులకి మడుగుల్ని వొత్తేదిలేదు.
బడుగుబతుకుల వికను గడిపేదిలేదు.
ఏదారి వెదకినా గోదారిగా మార
శాంతియుత సత్యాగ్రహోద్యమం ద్వారా
భూమికై భుక్తికై దాస్య విముక్తికై
రైతులూ యువతులూ వ్యవసాయ కూలీలు
చంకలో శిశువులతో గర్భిణీ స్త్రీలూ
స్వాతంత్ర్య సమరంలో మొనగాళ్ళవలె పోరి
అసువుల్ని అర్పించ పురికిన ముసలోళ్లూ
నేల యీనినయట్లు జలధి పొంగిన పగిది
తరలి రండో రండి తండోప తండాలు.

— సి. విజయలక్ష్మి.



నూజివీడులో ఫిబ్రవరి 20 న సత్యాగ్రహంచేసిన రేపల్లె బంజరు సాగుదార్లు

స్వతంత్ర ఆఫ్రికా దేశాలను కబళింప జూస్తున్న నయావలస విధానం

గబన్, తూర్పాఫ్రికా ఘటనలు అందజేస్తున్న హెచ్చరిక

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికా దేశాల్లో, సందు దొరికితేచాలు తమ పెత్తనాన్ని తిరిగి తెచ్చిపెట్టడానికి మునుపటి వలస రాజ్యాలు కాచుకుని కూర్చున్నాయన్న విషయాన్ని గబన్ ఘటనలు మరొకసారి రుజువుపరిచాయి. అంతేకాదు. తమ నయా వలస విధానాన్ని ఆ దేశాలపైరుద్దడానికి అవకాశాలు సృష్టించుకొనేందుకుకూడా సిద్ధపడుతున్నాయని ఈఘటనలవలననూ, నిన్న మొన్నటి తూర్పాఫ్రికా దేశాల్లోని సంఘటనలవలననూ స్పష్టమవుతూంది.

నైఋతి ఆఫ్రికాలోని ఒక చిన్న దేశం గబన్, ఇంతకుముందది ఫ్రెంచి వలసదేశం. ఇటీవలనే స్వాతంత్ర్యం పొందింది.

అక్కడ లియాన్ ఎంబా అధ్యక్షతకింద ఉన్న ప్రభుత్వం నిరంకుశ పాలన సాగించనారంభించింది ప్రజాస్వామ్య వాదులను, ముఖ్యంగా ప్రతిపక్షాల వారిని నిర్బంధించింది, ప్రతిపక్షాలను అణచివేయడానికి పూనుకుంది.

ప్రతిపక్షాలపై ఒక ప్రక్క దారుణ నిర్బంధ విధానాన్ని సాగించి. వాటికి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలేమీ లేకుండాచేస్తూ. మరొకవైపు తన ఈ పాలనకు ఒక ప్రజాస్వామ్య ముసుగు తగిలించడంకోసం, ఈనెలలో ఎన్నికలతంతు జరప తలపెట్టింది. ఇటువంటి వాతావరణంలో ఎన్నికలు జరపడం అంటే, అది ఈ ప్రభుత్వపు నిరంకుశాధికారాన్ని మరింత బలపరచుకోడానికి ఒక పన్నాగం మాత్రమే అవుతుందనేది వేరే చెప్పనక్కరలేదు.

ఇటువంటి ఈ ప్రభుత్వంపై మొన్న సోమవారం సైనిక తిరుగుబాటు జరిగింది, అధ్యక్షుడు లియాన్ ఎంబా ప్రభుత్వాన్ని కూలద్రోసి, విప్లవసమితి ఒకటి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. జీన్ హిలేర్ అబామే ప్రధానిగా కొత్త ప్రభుత్వంకూడా ఏర్పడింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజకీయ ఖైదీలనందరినీ విడుదలచేసింది.

ఈ పరిణామం దేశంలోని అభివృద్ధి నిరోధక వర్గాలకుగాని, మాజీపాలకులయిన ఫ్రెంచి సామ్రాజ్యవాదులకుగాని ఎంతమాత్రమూ ఇష్టం లేదు. బుధవారం ఫ్రెంచి సేనలు బాహాటంగా జోక్యం చేసుకున్నాయి, విప్లవ ప్రభుత్వాన్ని ప్రభుత్వానికి తిరిగి అధికారాన్ని కట్టపెట్టాయి లియాన్ ఎంబా కూలద్రోసి, మునుపటి లియాన్ ఎంబాస్నేహితులఅభ్యర్థనపైననే,గబన్‌కూ ఫ్రెంచి ప్రభుత్వానికీ మధ్య జరిగిన ఏర్పాటుల ననుసరించి. ఈ చర్య తీసుకున్నామని ఫ్రెంచివారు పారిస్‌లో స్పష్టం చేశారు. అక్కడినుండి ఫ్రెంచిసేనలు ఎప్పుడు నిష్క్రమిస్తాయోఎవరికీ తెలియదు అప్పుడే ఫ్రెంచి కీలుబొమ్మగా తిరిగి గద్దెనెక్కిన లియాన్ఎంబా ఇదివరకు నిర్ణయించిన ప్రకారం ఈ నెల 23 వ తేదీని ఎన్నికలను జరుపుతామని ప్రకటించారు. ఈ ఎన్నికల" ఫలితాలు ఎలా ఉంటాయో ఊహించడం కష్టమేమీకాదు,

తూర్పాఫ్రికాలోని టాంగన్యీకా, ఉగాండా, కిన్యాదేశాల్లో బ్రిటిష్ సేనలు జోక్యం కలిగించుకోడానికి, అక్కడి ప్రభుత్వాలు వాటి సహాయాన్ని అర్థించాయనే ఒకసాకు అయినాఉంది, గబన్‌లో సైనిక జోక్యానికి ఫ్రెంచి సామ్రాజ్యవాదులకు అటువంటి సాకు కూడా అక్కరలేక పోయింది. గబన్‌లో తమకు ఇష్టంలేని విప్లవ ప్రభుత్వం ఏర్పడడం పనికిరాదనుకున్నారు. బాహాటంగా జోక్యం కలిగించుకున్నారు. గబన్‌ని తిరిగి పూర్తిగా తమ రాజకీయ, సైనిక ప్రాబల్యం కిందికి తీసుకునే ప్రయత్నం తప్ప ఇది మరొకటికాదు.

నిన్న మొన్నటి తూర్పాఫ్రికా ఘటనల వెనువెంటనే జరిగిన ఈ సంఘటన ఎంతైనా ఆందోళనకరం.

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఆఫ్రికా దేశాల విషయంలో సామ్రాజ్యవాదుల నయా వలస విధాన కుతంత్రాలు ఎలా ఉంటాయో సోవియట్ వార్తా సంస్థ "టాస్" ఇటీవల ఒక ప్రకటనలో స్పష్టంచేసింది. తూర్పాఫ్రికాఘటనలను గురించి ఆ ప్రకటన ఈ దిగువ వివరాలను బయటపెట్టింది:

జాంజిబార్‌లో ఏర్పడిన విప్లవ ప్రభుత్వాన్ని బెదిరించేందుకు కొన్ని పశ్చిమ రాజ్యాలు ఆ దేశం తీరప్రాంతాల్లో తమ సైనిక బలాన్ని ప్రదర్శించిన తరువాతనే కిన్యా, టాంగన్యీకా, ఉగాండా దేశాల్లో బ్రిటిష్ సేనలు జోక్యంచేసుకోవడం జరిగింది.

ఆ దేశాల్లో సైనికాధికారులుగావున్న బ్రిటిష్‌వారిని తొలగించి, ఆఫ్రికన్ సైనికాధికారులను నియమించవలసిందిగా కోరుతూ స్థానిక సైనికులుజరిపిన ఆందోళన ఇందుకు సాకుగా ఉపయోగపడింది. ఇలా ఒకసాకు దొరకడంకోసం బ్రిటిష్‌వారే ఈ ఆందోళనకు అవసరమయిన వాతావరణాన్ని సృష్టించారని కూడా తూర్పాఫ్రికావర్గాలు గట్టిగా అనుకొంటున్నారు,

ఈ అలజడుల సందర్భంలో శాంతి భద్రతల రక్షణకు కొద్దిగా తోడ్పడ వలసిందిగా ఆ మూడు దేశాల ప్రభుత్వాలు బ్రిటన్‌ని కోరాయి. ఈ కోరికను అవకాశంగా తీసుకొని వచ్చిన బ్రిటిష్ సేనలు ఆ మూడు దేశాల్లోని ప్రధాన కీలక స్థానాలనన్నిటిని ఆక్రమించుకోడానికి ఉపక్రమించాయి ఇప్పటికి పంపిన కొన్ని వేల మంది సైనికులు చాల రన్నట్లు బ్రిటన్, ఉత్తర ఐర్లాండు, మాల్టా, పశ్చిమ జర్మనీలోని సైనిక దళాలకుకూడా కిన్యా, ఉగాండా, టాంగన్యీకా వెళ్ళడానికి సిద్ధంగా ఉండవలసిందని బ్రిటిష ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది. ఇదే సమయంలో అనేక బ్రిటిష్ యుద్ధ నావలను గూడా తూర్పాఫ్రికా తీరం సమీపంలో కేంద్రీకరించారు ఒక అమెరికా డిస్ట్రాయిర్ కూడా ఉంది.

ఇంత పెద్దఎత్తున సాగిస్తున్న ఈ సైనిక జోక్యానికి తగిన బలమయిన కారణం చూపించడంకోసం "కమ్యూనిస్టు ప్రమాదం" బూచిని కూడా బ్రిటిషవారు సృష్టించారు కాని టాంగన్యీకా, కిన్యా ప్రభుత్వాలు రెండూ కూడా ఈ ప్రచారాన్ని ఖండించాయి. తమ దేశాల్లోని ఘటనలకు కమ్యూనిస్టులు ఎంత

(మిగతా 6 వ పేజీలో)

విశాలాంధ్ర

ఈ వారం విశేషాలు

ఫిబ్రవరి **14** : భారత బల్గేరియాల మధ్య వ్యాపారం విషయమై 5 సంవత్సరాల ఒడంబడిక కుదిరింది.

— కాశ్మీర్ సమస్యపై బ్రిటన్ వైఖరికి కాంగ్రెస్ పార్లమెంటరీకార్యవర్గం ఆందోళనను వెల్లడించింది.

15 అశోక్ మెహతాను ప్రజా సోషలిస్టుపార్టీనుండి తొలగించుతూ ఆ పార్టీ జాతీయ కార్యవర్గం తీర్మానించింది

17 : కంకిపాడు నియోజకవర్గం ఉప ఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ మైనేని లక్ష్మణస్వామి గెలుపొందారు

—పార్లమెంటుముందు రైల్వే ఉద్యోగులు రెండువేలమందికి పైగా, ధరల పెరుగుదల కనుగుణంగా కరువుభత్యం పెంచాలని నినాదాలిస్తూ ప్రదర్శనలు చేశారు

—బీహార్ జైళ్ళలో కమ్యూనిస్టుడిటెన్యూలను దారుణంగా చూస్తున్నారని కమ్యూనిస్టు ప్రతిపక్షనాయకులు శ్రీ భూపేశ్ గుప్త రాజ్యసభలో విమర్శించారు

—కాశ్మీర్‌లో ప్రవక్త శిరోజాన్ని దొంగిలించిన వ్యక్తులపేర్లను లోక్‌సభలో శ్రీ నందా వెల్లడించారు.

18 . ఇటీవల అస్వస్థత నుండి కోలుకున్న ప్రధాని నెహ్రూ రాజ్యసభకు హాజరయ్యారు

— వాయిల్పాడు నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ తిమ్మారెడ్డి గెలుపొందారు

19 : కొలంబో ప్రతిపాదనల ఆధారంగా భారత చైనా దేశాలు సంప్రతింపులు జరపటానికి అవకాశం కలదని చైనా బర్మా దేశాలు చేసిన సంయుక్త ప్రకటనకు, భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి హర్షం ప్రకటించారు.

— చైనాతో చర్చలు విరమించేదిలేదని లోక్‌సభలో శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి అన్నారు.

20 ధరల అదుపు, పన్నుల తగ్గింపు బ్యాంకుల జాతీయకరణకై కార్మికుల మహోద్యమం దేశమంతటా ప్రారంభమైంది. వివిధ ప్రాంతాలలో కార్మికనాయకులు నిరాహారదీక్ష ప్రారంభించారు.

— కేరళ హోంమంత్రి చాకో రాజీనామా ఇచ్చారు.

— కల్వకుర్తి నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి శాంతాబాయి గెలుపొందారు.

21 : అదనపుశిస్తు రద్దుకు, బంజర్లు భూమి పంపకానికై ఆంధ్రప్రదేశ్‌లో 125 కేంద్రాలలో, 3874 మంది సత్యాగ్రహం చేశారు. ఈవారం రోజుల్లో సత్యాగ్రహులపై అనేకచోట్ల పోలీసులు లాఠీచార్జి,మెదక్‌లోబాష్ప వాయు ప్రయోగం చేశారు దేశరక్షణ చట్టం క్రింద మెదక్‌లో అర్థురిని అరెస్టు చేశారు. అధికపన్నులు కట్టవద్దని నినాదాలిచ్చారని వారిపై అభియోగం

— పన్నులభారం తగ్గించని బడ్జెటును ప్రతిపాదించినందుకు నిరసనగా శాసనసభనుండి ప్రతిపక్షాలన్నీ వాకౌట్‌చేశాయి

విదేశాల్లో

ఫిబ్రవరి **15** — సైప్రస్ మీదికి పంపడానికి టర్కీ తన సేనలను ఓడల్లోకి ఎక్కించి సిద్ధంచేసిందని వార్తలు. ఈలోగా

(మిగతా 4 వ పేజీలో)

విశాఖపట్టణం మున్సిపాలిటీ
టెండరు నోటీసు

వడ్లతవుడు, గుర్రములదానా, ఎండుగడ్డి, సాధారణ స్టేషనరీ సామానులు, ఇంజనీరింగ్ స్టేషనరీ సామానులు, టైపురైటింగ్ స్టేషనరీ సామానులు, ప్రింటింగ్ పనులు, చిల్లరవస్తువులు, ఎద్దులకునాడాలు, హిందూ స్మశానమునకుఅడవి కర్రలు, పాయిఖానాతొట్లు, పెట్రోలుమరియు హైస్పీడు డీజెలు ఆయిల్ మొదలైనవి సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు కమిషనర్,విశాఖపట్టణం మున్సిపాలిటీవారిచే దిం 5-3-64 సాయంత్రము 3 గంటల వరకు స్వీకరించబడును. టెండరు ఫారము కావలసిన వారు మున్సిపల్ ఆఫీసులో రు. 2/- లు చెల్లించి పొందవచ్చును. టెండరుషరతులు మరియుషెడ్యూల్లు కావలసినవారు దరఖాస్తుచేసి మున్సిపల్ కమిషనర్‌వారి నుండి పొందవచ్చును.

చేరిన టెండర్లు అదే రోజు సాయంత్రము 4 గంటలకు అప్పటికి హాజరైన టెండరుదార్ల లేక వారి ఏజెంట్ల సమక్షమున తెరువబడును.

(సం) వి. రవీంద్రనాథ్,
కమిషనర్, మున్సిపాలిటీ, విశాఖపట్టణం.
18-2-1964.

WESTEND
GUARANTEED SMOOTH WRITING
NEW
ANODISED CAP, GOLD, SILVER OR SATIN FINISH. PRICE RS 4/50
SRICHAND & BROS.
71 Canning St Calcutta 1
235, Janjikar St Bombay 2

సొగసైన కురులు
రీటా
ఎప్పుడు, అందంగా జుట్టును పెంచుతుంది
ఒకరి శిరోజ సౌందర్యంచూచి మరొకరు ఇక ఎంతమాత్రం అసూయపడవలసిన అవసరం లేదు రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకొండి.
ఏటో కంపెనీ, మద్రాసు 1
R 20 TG

హిందూ - ముస్లిం సమస్య

భారతదేశాన్ని వేధించుతున్న మొండిజాడ్యం

మార్క్సిస్టు తత్వ పునాదితో సమాజాన్ని నిర్మించినపుడే దీనికి పరిష్కారం

హిందూ ముస్లిం సమస్యా, హిందూముస్లిం మత కలహాలూ, భారతదేశానికి పురాతనమైన మొండి రోగంగా వున్నాయి ఈ దీర్ఘరోగానికి చికిత్స చేయడానికి యెన్నో ప్రయత్నాలు జరిగినాయి, యెందరో మహనీయులు మథన పడినాయి తుదకు కలహ ప్రియత్వమూ రౌడీ తత్వమూ దుర్భరమై, విభజించి పాలించే బ్రిటిషు విధానానికీ, ముస్లింలీగు విధానమైన మత తత్వానికీ అంగీకరించినాము: భారతదేశం రెండు ముక్కలుగా చేదింపబడింది ముస్లింలకు స్వతంత్ర పాకిస్తాన్ యేర్పడింది

దేశ విభజన తర్వాత మత సమస్య యిక వుండదనీ రెండు మతాలమధ్య మతకలహాలూ మతవైమనస్యాలు అంతమౌతాయనీ హిందువులూ ముస్లింలూ యిక సుహృద్భావపూరితులైన యిరుగు పొరుగులుగా శాంతిమయ జీవితం గడపగలరనీ, ఆనాడు భారతదేశంలో చాలామంది అనుకున్నారు.

బ్రిటన్‌తో రాజీపడి సంపాయించుకొన్న స్వాతంత్ర్యం కలిగించిన సంతోషం మనకు చాలాకాలం దక్కలేదు. మతకలహాలూ, మతవైమనస్యాలూ మళ్ళీ తలయెత్తినాయి ముఖ్యంగా 1950 లో, తూర్పు బెంగాల్‌లో వేలకొలది హిందువులు హత్య ఐనారు. దానికి ప్రతీకారంగా పశ్చిమ బెంగాల్‌లో కూడా తీవ్రమైన అల్లరులు జరిగినాయి. ఆనాటినుండి మత అల్లరులు యేనాడూ సంపూర్ణంగా ఆగిపోలేదు తూర్పు పాకిస్తాన్‌లో మౌలానా భసానీ నాయకత్వంక్రింద అవామీలీగ్ ప్రభుత్వం యేర్పడిన కొద్దికాలంలో మాత్రం మత వాతావరణం శాంతియుతంగా వుండింది, యెందుకంటే ఆ ప్రభుత్వంలో ఒక వామ పక్షం వుండేది.

కానీ ఆ తర్వాత మళ్ళీ ఆ పాత మురికి కూపమే ప్రత్యక్షమైంది ఖూనీలూ, లూటీలూ, గృహదహనాలూ, మానభంగాలూ ఈ కలహ ప్రియత్వంలో భాగాలు. తూర్పు పాకిస్తాన్ నుండి వచ్చే హిందూ నిర్వాసితుల ప్రవాహం 1950 లో ప్రారంభమైనప్పటినుండి యీ నాటివరకూ యే మాత్రం తగ్గకుండా సాగుతూనే వుంది. గత మూడేండ్ల తర్వాత యీ 1964 వ సంవత్సరంలో పాకిస్తాన్ ముష్కరత్వం ఉచ్చదశకు చేరుకుంది. జెస్సూరులో, ఖుల్నాలో, ఢాకాలో, నారాయణగంజ్‌లో, స్త్రీలూ పురుషులూ శిశువులూ కనీసం 1200 మంది హత్య ఐనారు. ఇవన్నీ తలచుకుంటేనే ఒళ్లు కంపరమెత్తుతుంది

ఇంకా దొరకని పరిష్కారం

భారతదేశాన్ని విచ్ఛిన్నంచేసి పాకిస్తాన్‌ను సృష్టించిన తర్వాతకూడా, ఉభయపక్షాలూ ఎన్ని ప్రయత్నాలు చేసినా, మత సమస్యా పరిష్కారంగానీ, మత సామరస్యంగానీ సాధ్యంకాలేదు. పండితులైనవాళ్ళు యెన్నో సంపుటాలు రాసినారు. యెన్నో రాజీ ఒప్పందాలమీద సంతకాలు జరిగినాయి.

అర్థశతాబ్దంనాడు లక్నోలో కాంగ్రెసూ, ముస్లింలీగూ ఒక ఒప్పందంమీద - "లక్నో సంధి"గా ప్రసిద్ధికెక్కింది యిదే - సంతకాలు చేసినప్పుడు మత ప్రశాంతి యిక యేర్పడుతుందని మొదటిసారిగా ఆశ కలిగింది. కానీ ఆశ్చర్యకరంగా, యీ సంధి జరిగిన వెంటనే బీహారులోనూ యితరచోట్లా భయంకరమైన హిందూ ముస్లిం కలహాలు జరిగినాయి

స్వదేశీ ఉద్యమంనాటినుండి యీ నాటి వరకూ యీ సమస్యకు పరిష్కారం లభించనే లేదు. ఖిలాఫత్ ఉద్యమాన్ని గాంధీమహాత్ముడు స్వయంగా బలపరిచినా - (ఆనాడు హిందూ ముస్లిం ఐక్యత కాంగ్రెస్‌పార్టీ ప్రముఖ నినాదం), ఈ హిందూ ముస్లిం సమస్యమీద మహాత్ముడు నిరశన వ్రతాలుచేసినా, తుదకు ఆత్మబలిదానం చేసుకున్నా, ఈ సమస్య ఆనాడు యెక్కడవుండిందోయీనాడూ అక్కడే వుంది

సరిహద్దు రాష్ట్రంనుండి బెంగాల్‌వరకూ భారతదేశంలోని ధీరోదాత్తులైన అనేక ముస్లింలు స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న మాట నిజమేకానీ, ముస్లిం ప్రజలలో అధిక సంఖ్యాకులు ముస్లింలీగుచేసే మతతత్వ ప్రబోధాలకు ఉత్తేజితులైనంతగా భారత స్వాతంత్ర్య పోరాటంతో ఉత్తేజితులుకాలేదు, వాళ్ళు 'జాతీయ' ముస్లింలను అపహాస్యం చేయడానికి కూడా వెనుకాడలేదు. అంటే, హిందూ ముస్లిం ఐక్యత సాధింపబడకపోవడమేగాక, అవిభక్త భారతదేశ స్వాతంత్ర్యంపట్ల ముస్లిం ప్రజలు యేవిధమైన సానుభూతి చూపలేదు

సంకుచితమైన పంథా

ఏమిటి దీనికి కారణం? ఒక్కమాటలో చెప్పాలంటే, భారతదేశంలో హిందువులూ ముస్లింలూ దేవాలయ రాజకీయాలనూ, మసీదు రాజకీయాలనూ సాగిస్తున్నారు. అనగా ఉభయ మతస్థులూ తమతమ మతవిహితమైన ఆచారాలూ, అలవాట్లూ, ఆలోచనా పద్ధతులూ, దృక్పథాలూ యిటువంటి సంకుచితమైనపంథాకే పరిమితులై వున్నారు: ఈ గాళ్లలో వుంటూనే వాళ్ళు రాజకీయ ఉద్యమాలు సాగించినారు

హిందువులతో పోల్చిచూస్తే ముస్లింలు మరింత వెనుకబడివున్నారు. ముస్లిం ప్రజానీకం అత్యధికంగా రైతులు - గ్రామాలలో బతికే వాళ్ళు వీళ్ళనుండి బలీయమైన మేధోపజీవి వర్గంగానీ, మధ్యతరగతిగానీ ఉద్భవించలేదు ఫలితంగా ముస్లింలలో యథాస్థితితత్వం అజ్ఞానం, అంధవిశ్వాసాలు, మూర్ఖపు పట్టుదల, ఇవన్నీ ప్రముఖంగా వున్నాయి

ఇందుకు భిన్నంగా, పాశ్చాత్య నాగరికతతో సంబంధం యేర్పడిన హిందువులు ఆధునిక విజ్ఞానమిచ్చే సందేశాన్ని క్రియాశీలమైన జీవిత విధానాన్ని అంగీకరించినారు. ఈ మాట విద్యావంతులైన హిందువులకూ మధ్యతరగతి హిందువులకూ మాత్రమే వర్తిస్తుంది తక్కిన హిందూ ప్రజానీకం ముస్లింల మాదిరే అంధ విశ్వాసాలకూ, అవిద్యకూ, గ్రామీణ ఆర్థిక విధానానికీ బానిసలై వున్నారు.

అవకాశాలుకలిగి విద్యావంతులైన ముస్లింలు అధిక సంఖ్యాకులైన హిందువుల పెత్తనానికి భయపడినారు ఈ భీతి మనస్తత్వంతో వాళ్లు మహమ్మదాలీ జిన్నా నాయకత్వంక్రింద రెండు జాతుల సిద్ధాంతాన్నిఅంగీకరించినారు "హిందూ స్వాతంత్ర్యం నుండి ముస్లిం ప్రజలను ఏకాకులుగాచేసి తమ బలాన్ని పెంచుకోడానికి విద్యావంతులైన యీముస్లింలు మసీదు మనస్తత్వాన్ని స్వీకరించి మసీదుతత్వాన్ని ఆశ్రయించినారు.

హిందువుల దృష్టి

హిందువుల దృష్టి యిందుకు భిన్నం. హిందువుల జాతీయతా జాగృతికి ప్రథమ నిదానంగా "ఆనంద మఠం" వుంది, 'వందేమాతరం' యిచ్చిన పిలుపులో మాతృస్తవం వుంది దీనితోపాటు హిందువులు పశ్చిమ దేశాల పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని కూడా దిగుమతి చేసుకున్నారు

ముస్లింలతో పోలిస్తే హిందువులు యింత మాత్రం అభివృద్ధి చెంది వుండవచ్చు. కానీ మరింత గాఢపరిశీలన చేస్తే హిందువులు కూడా దేవాలయ రాజకీయాలనుదాటి పైకి రాలేదని తెలుస్తుంది. దీనిఫలితంగా, దేవాలయానికీ, మసీదుకూ వైరుధ్యం యెప్పుడూ అంతం కానట్లే హిందూ ముస్లింల పరస్పర వ్యతిరేకత యేనాడూ అంతరించలేదు. మనలను మనం కేవలం హిందువులుగానో, కేవలం ముస్లింలుగానో భావించినన్నాళ్ళూ యీవ్యతిరేకత అంతరించదు.

శ్రీ వివేకానంద ముఖర్జీ

ఈ మాట వర్తించేది భారతదేశానికో, పాకిస్తాన్‌కో మాత్రమేకాదు యితర దేశాలకు కూడా వర్తిస్తుంది అరబ్‌దేశాల ముస్లింలకూ, ఇజ్రేల్ యూదులకూ మధ్యవున్న విరోధం ఒక ఉదాహరణగా చెప్పవచ్చు. సైప్రస్‌లో టర్కిష్ ముస్లింలకూ గ్రీక్ క్రైస్తవులకూ మధ్యవున్న విరోధం మరొక ఉదాహరణ. ఈ తగాదాల మూలంలోవున్న కారణం ఒకటే.

శాస్త్రీయ సోషలిజం

ఈ సమస్యనుగురించి చాలారోజులు ఆలోచించినాను ఈ మతసమస్యకు శాశ్వత పరిష్కార అన్వేషణగురించి ఈమధ్య కొన్నివారాలుగా పత్రికలు రాస్తున్నాయి దాదాపు అందరూ చీకటిలోనే దేవులాడుతున్నారు, లేదా సుహృద్భావంగురించి సందేశాలు పారేస్తున్నారు

దీర్ఘ పరిశీలన తర్వాత, దీర్ఘ అనుభవం తర్వాత, నేను ఒక్క తీర్మానానికి వచ్చినాను అది యేమంటే, మతతత్వానికి విరుగుడు కమ్యూనిజం ఒక్కటే. అంటే, ప్రభుత్వమూ, సమాజమూ మార్క్సిస్టు తాత్విక పునాదులమీద యేర్పడితే తప్ప మతసమస్యకు పరిష్కారమార్గం మరొకటిలేదు ఎందుకంటే, యిటు మసీదుమీదా, అటు దేవాలయం మీదా కేంద్రీకరింపబడిన జీవితమూ, సమాజమూ, సంపూర్ణ చిత్తశుద్ధితో యేనాడూ ఒక దానిలో ఒకటి లీనం కాలేవు. అటువంటి పరస్పర సంలీనం సాధ్యమే ఐతే, ఉదారుడైన అక్బర్ చక్రవర్తి కాలంనుండి తత్వవేత్త ఐన ప్రెసిడెంటు రాధాకృష్ణన్ కాలంవరకు, లేదా మార్షల్ అయూబ్‌ఖాన్ కాలంవరకు, ఇన్ని శతాబ్దాల దీర్ఘకాలంలో హిందూ ముస్లిం వ్యతిరేకత యెందుకు అంతరించలేదు? ఈ మౌలిక ప్రశ్నకు యెవరైనా ఒప్పిందగిన సమాధానం యివ్వగలరా?

కాబట్టి పాతభావాల నన్నిటినీ మార్చుకోవలసిన అవసరం వుంది. దేవాలయం, మసీదు, చర్చి వీటిని రష్యాలో మాదిరి దూరంగా పెట్టాలి రష్యాలో భిన్నమతాలకు చెందినవాళ్ళు, భిన్నజాతులకు చెందినవాళ్ళు వున్నారు గాని మతకలహాలు లేవు.

దీనిని సాధించడానికి విప్లవాత్మక దృష్టి, విప్లవాత్మక ఆలోచనా అవసరం. ఎందుకంటే, ఈనాటివరకూ హిందువులూ, ముస్లింలూ ప్రధానంగా దేవాలయ రాజకీయాలనూ, మసీదు రాజకీయాలనూ అనుసరిస్తూ ఉండడమే కాదు. వర్గ శక్తుల శృంఖలాలలోనూ లాభపరాయణుల శృంఖలాలలోనూ దేవాలయమూ, మసీదూ బందీలైనాయి

ఈ శృంఖలాలను ఈనాటికీ వదలించుకోలేకుండా వున్నాము ఎందుకంటే, మన మెవరమూ శాస్త్రీయ సోషలిజాన్ని యింకా అంగీకరించలేదు గనుక. ఏమీ లేనట్టి వాళ్ళు, అంతా పోగొట్టుకున్నవాళ్ళు నిరుద్యోగులు వీళ్ళ ప్రక్కనే లక్షాధికార్లు కోటీశ్వరులు యీ విధంగా అందరినీ ఒకరిప్రక్కన మరొకరిని వుండనిస్తున్న మన రాజకీయాలమధ్య-లాభైక పరాయణులూ, దారిదోపిడీదార్లూ పరస్పరం రహస్య ఒప్పందాలు చేసుకొని సంపాదనా పరులౌతున్న మన రాజకీయాల మధ్య-మౌల్వీ, ముల్లా, పురోహితుడు, ఓఝా భూతం, ప్రేతం అన్నీ చిత్రమైన శాంతియుత సహజీవనం చేస్తున్న మన రాజకీయాల మధ్య - మత సామరస్యమూ, శాంతీ యేనాటికీ రాజ్యం చేయలేవు ఎందుకంటే, అదిలోనే హంసపాది వుంది. మన సాంఘికవ్యవస్థలో ధనవంతులైన ఆస్తిపరులు కోటానుకోట్ల ప్రజలనూ, ప్రజల శ్రమనూ దోపిడీచేసి, తద్వారా ఐశ్వర్యాలను నిర్మించుకొని, ఆ ఐశ్వర్యాలు ఆధారంగా వంచనతో, మోసంతో, దౌర్జన్యంతో రాజ్యాధికారంమీదా, పరిపాలనా యంత్రాంగంమీదా పెత్తనం సంపాదించుకున్నారు. ఇటువంటి సాంఘికవ్యవస్థలో వర్గవిభేదాలు యేనాటికీ అంతరించవు. మత సామరస్యం యేనాటికీ లభ్యంకాదు.

ఒక మహా మోసంమీద, ఒక ప్రచండమైన దగామీద మొత్తం చక్రమంతా నిర్మించబడివుంది. మరొక పక్క శాంతి సామరస్యాల గురించి అందరూ సదుపదేశాలు యిచ్చే వాళ్ళే. అనేక శతాబ్దాలుగా యీదగా సాగుతూ వుంది. అందువల్లనే మత సమస్య యే పరిష్కారానికీ లొంగకుండా వుంది.

స్వలాభ పరాయణ శక్తులు

పాకిస్తాన్‌లోని ముస్లింలు తాము ముస్లింలమనే మాట మరచిపోయి, మసీదు రాజకీయాలను నిర్మూలించి, శాస్త్రీయ సోషలిస్టు పునాదులమీద ప్రజా రాజ్యాన్ని, ప్రజా వ్యవస్థనూ నిర్మించ గలిగితే, లేక అదే విధంగా విశాలమైన భారత దేశంలో జాతివర్ణ మత విభేదాలను వైదొలగించి, శాస్త్రీయ సోషలిస్టురాజ్యం నిర్మించగలిగితే, అప్పుడుమాత్రమే ఈ మత సమస్య అనే రోగాన్ని నిర్మూలించగలం.

అనగా, యీనాడువున్న విభజనలనూ, వర్గాలనూ, స్వలాభ పరాయణశక్తులనూ యథాతథంగా వుంచి హిందూముస్లిం సామరస్యాన్ని స్థాపించవచ్చుననుకోవడంపిచ్చితనమన్నమాట మధ్య ఆసియాలో, ఒకనాడు మూర్ఖపు పట్టుదలలకూ యథాస్థితివాదానికి నిలయమైన ముస్లిం ప్రజలు యీనాడు క్రైస్తవులతోనూ, యితర మతస్థులతోనూ కలిసి ఏక కుటుంబం మాదిరి జీవిస్తున్నారు దీన్ని సాధించినమంత్రం ఏమిటి? ఇది ఏవిధంగా సాధ్యమైందని మనదేశంలో యెవరయినా ఆలోచించినారా? పాములవాని మంత్రమో, పురివేటగాని మంత్రమో, లేక బూర్జువా సమాజంయొక్క టూటూ మంత్రమో కాదిది ఈ మంత్రమే మార్క్సిజం.

ఉజ్బెక్ ఘటన

ఈ సందర్భంలో ఒక చిన్న ఘటనను తెలియజేయడం ఉచితమనుకుంటాను. 1955లో భారతదేశ శాంతి ఉద్యమం తరపున ఒక పెద్ద ప్రతినిధి వర్గంతో కలిసి నేను సోవియట్ రష్యాకు పోయినాను. మాతో కలిసి కొందరు ముస్లిం ప్రతినిధులు కూడా వుండినారు ఉజ్బెకిస్తాన్ రాజధానిఐన తాష్కెంట్ చేరినతర్వాత వింతలు చూడడానికి పోయినప్పుడు. మేము కొంతమంది ప్రముఖ ఉజ్బెక్ పెద్దమనుష్యులను కలుసుకొన్నాము, వాళ్ళుముస్లింలనితెలిసి మాలోని ఒక అమాయక ముస్లిం ప్రతినిధి, బహుశా తన సందేహాలను నివృత్తి చేసుకోడానికేమో వాళ్లలో ఒకరిని "మీరు ముసల్మానులా?" అని అడిగినాడు: ఆ పెద్దమనిషి చిరునవ్వుతో సమాధానం ఇచ్చినాడు 'అవును నేను ముసల్మానునే.

మాలోని ముస్లిం ప్రతినిధి మరికొంత ఉత్సాహపూరితుడై మళ్లీ అదే ప్రశ్న అడిగినాడు ఆఉజ్బెక్ ప్రముఖుడు, కన్నుల్లో చిలిపితనపు వెలుగు ప్రసరిస్తూ సూటిగా సమాధానం యిచ్చినాడు 'ఔను నేను ముసల్మానునే కానీ నేను కమ్యూనిస్టును కూడా"

అనగా, ఆ ఉజ్బెక్ ప్రముఖుడు, తన పరిచయం మతంద్వారానో కులంద్వారానో కాదనీ, అటువంటితెలివి తక్కువ భేదభావాలు తమ దేశంలో లేవనీ, యెందుకంటే తాము కమ్యూనిస్టులు గనుకననీ, మాలోని ముస్లిం ప్రతినిధికి పరోక్షంగా స్పష్టపరిచినాడు

పై ఘటన చాలా జ్ఞానదాయకమైంది. దీని నుండి స్పష్టపడ్యే సత్యమేమిటంటే ఏ దేశంలో ఐతే దేవాలయానికీ,మసీదుకూ చర్చికీ అనుబంధింపబడిన రాజకీయాలు అంతరించినాయో ఆ దేశంలో మాత్రమే మత సామరస్యమూ శాంతీ స్థాపించబడగలవు భారతదేశానికిగానీ పాకిస్తాన్‌కు గానీ మరొక మార్గమంటూ లేదు. ('మెయిన్‌స్ట్రీమ్'నుండి)



అనంతపురంజిల్లా కల్యాణదుర్గంలో ఈనెల 14 న శ్రీమతి బి. లక్ష్మీదేవమ్మ నాయకత్వాన 65 మంది స్త్రీలు సత్యాగ్రహం జరిపారు, అందులో లంబాడీస్త్రీలు, వృద్ధురాండ్రు పాల్గొన్నారు



అనంతపురంజిల్లాకదిరితాలూకా ఆఫీసుముందుసత్యాగ్రహంజరిపిన మొదటిదళం

ఈ వారం

(3 వ పేజీ తరువాయి)

సైప్రస్‌లో గ్రీకు, టర్కీజాతీయులమధ్య పోరు పడమట పాఫోస్‌కి కూడా విస్తరించింది అమెరికా విదేశాంగ సహాయ కార్యదర్శి జార్జి బాల్ తిరిగి సైప్రస్ వెళ్లాడు

• • సోవియట్ తన సాయుధ బలాలను తగ్గించుకోడానికి ఆర్థిక ఇబ్బందులు కారణమని అమెరికావారు చేస్తున్న ప్రచారం అసత్యమని కృశ్చేవ్, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు

16—టర్కీ సైనికసన్నాహాలదృష్ట్యా సైప్రస్ సమస్యను గురించి చర్చించేందుకు భద్రతాసంఘ అత్యవసర సమావేశం జరపాలని సైప్రస్ ప్రభుత్వం కోరింది 'త్వరలో సమావేశం జరపాలని బ్రిటన్‌కూడా కోరింది

• • ఇండొనేషియాచుట్టూ వలయం పన్నేందుకే బ్రిటన్ మలేషియా నిర్మాణాన్ని తలపెట్టిందనేందుకు తనవద్ద రుజువులున్నాయని ఇండొనేషియా అధ్యక్షుడు సోకర్నో జకార్తాలో ఒక బహిరంగసభలో అన్నారు.

• • ఆఫ్రికా ఐక్యతా సంస్థ విజ్ఞప్తి ననుసరించి సరిహద్దు పోరాటాన్ని విరమించుకోడానికి ఇథియోపియా, సోమాలియాలు అంగీకరించాయి

17—తటస్థ దేశాల రెండవ శిఖరాగ్ర సమావేశానికై కొలంబోలో, రాయబారుల స్థాయిలో సన్నాహక సమావేశం మార్చి 23 న జరిపేందుకు నిర్ణయించారు.

• • గబన్‌లో సైనిక తిరుగుబాటు జరిగి విప్లవ సమితి ప్రభుత్వం ఏర్పడింది లియాన్ ఎంబా ప్రభుత్వం కూలిపోయింది.

• • కాశ్మీర్ సమస్యపైకొత్తగా ఏలాంటి తీర్మానంగాని, అభిప్రాయ ప్రకటనగాని లేకుండానే భద్రతాసంఘ సమావేశం వాయిదాపడింది

18 — చైనా ప్రధాని చౌ ఎన్ లై కరాచీ చేరుకున్నారు

దారిలో రంగూన్‌లో బర్మా ప్రధాని నెవిన్‌తో ఆయన జరిపిన సంభాషణల్లో భారత-చైనా సరిహద్దు సమస్యకూడా చర్చకు వచ్చింది కొలంబో ప్రతిపాదనలు ప్రాతిపదికగా ఆ తగాదా పరిష్కారం కావాలని ఉభయులూ కలిసిచేసిన సంయుక్త ప్రకటన కోరింది.

• • క్యూబాతో వర్తకం సాగిస్తున్నందుకు ప్రతిక్రియగా బ్రిటన్, ఫ్రాన్స్, యుగోస్లావియా దేశాలకు ఆయుధ సహాయంలో అమెరికా కోతపెట్టింది. స్పెయిన్, మొరాకో దేశాల విషయంలో కూడా ఇలాంటిచర్య తీసుకోబో తున్నట్లు అమెరికా విదేశాంగ శాఖవారు తెలిపారు.

19-గబన్‌లో ఫ్రెంచి సేనలు బాహాటంగా జోక్యం కలిగించుకొనిఅభివృద్ధినిరోధక, నిరంకుశ లియాన్ ఎంబా ప్రభుత్వాన్ని పునస్థాపించాయి.

• • సైప్రస్‌కు పంపే అంతర్జాతీయ శాంతి సైన్యం చిన్నదేశాలకు చెందిన సైనికదళాలతో ఏర్పడాలనీ, అవికూడా సైప్రస్ సమ్మతి ఉంటేనే ఇది అమలు జరుగుతుందనీ ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్, తెరవెనుక సంప్రతింపుల్లో స్పష్టం చేశారని తెలుస్తోంది.

• • సింహళంలోని తూర్పు జర్మనీ వర్తక ప్రతినిధివర్గం హోదాను దౌత్య ప్రతినిధి స్థాయికి పెంచడానికి సింహళ ప్రభుత్వం నిర్ణయించుకోవడం పశ్చిమ జర్మనీకి ఆక్రోశం కలిగించింది ఇది జరిగినట్లయితే సింహళానికి ఆర్థిక సహాయాన్ని కొనసాగించ జాలమని తెలిపింది

• • గ్రీసులో జార్జిపపాండ్రో ప్రధానిగా "యూనియన్ ఆఫ్ సెంటర్ పార్టీ" ఏక పక్ష మంత్రివర్గం ఏర్పడింది. ఇటీవల జరిగినఎన్నికల్లో పార్లమెంటులోని మొత్తం 300 స్థానాల్లో ఈ పార్టీకి 170 స్థానాలు లభించాయి.

21 — తూర్పు జర్మనీతో దౌత్య సంబంధాలు పెట్టుకుంటే తాము ఆర్థిక సహాయాన్ని నిలిపివేస్తామని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం బెదిరించినందుకు సింహళ పత్రికలు ఆగ్రహం వెలిబుచ్చాయి

తారాస్థాయినందుకొన్న విపరీత అసత్యాలు

సోవియట్ వ్యతిరేకంగా చైనా నాయకత్వ ధోరణి

1964 ఫిబ్రవరి 3 వ తేదీన పెకింగ్ డైలీ "లిండన్ జాన్సన్‌ను కొట్టిన దెబ్బ 'ప్రావ్దా' కు బాధ కలుగజేసింది" అనే వ్యాసాన్ని ప్రకటించింది "ఎందుకు తప్పుదారి పట్టించడం?" అన్న ప్రావ్దా వ్యాసానికి ఇది జవాబు అనిఆ పత్రిక చెప్ప ప్రయత్నించుతోంది

ఆ వ్యాసం ఈ క్రిందివిధంగా ప్రారంభమైంది:

"స్యాం కవలపిల్లల (రెండుదేహాలూ అతుక్కొన్న కవలలు) గురించి పూర్వం ఒక కథ ఉండేది. ఆజంటలో, ఎవరిని కొట్టినా రెండవవానికి బాధకల్గేదని చెప్పేవారు. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుల, అమెరికా అధ్యక్షుని మధ్య పైన చెప్పిన ఈ విచిత్ర బాంధవ్యం ఎందుకు కన్పించుచున్నదా అని ఆశ్చర్యం కలుగుతుంది."

అసంగతమైన ఈ వాక్యాలు వ్రాసే పెద్దమనుష్యులకు ఇది చాలా నవ్వు కల్గించవచ్చు. కాని చిత్తశుద్ధిగల ప్రపంచంలో ఎక్కడైనా ఏ కమ్యూనిస్టుకైనా ఈలాంటి అపనింద అనే దుర్వాసన ముక్కుపుటాలను తీవ్రస్థాయిలో బ్రద్దలుకొడుతుంది

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి అగ్రస్థానంలో నిల్చిన పార్టీ నాయకత్వాన్ని అమెరికా సామ్రాజ్యవాదులతో కూడిన "కవల పిల్ల" గా చిత్రించడం సహించరానిది: అసహ్యకరమైన ఉన్మాదం. చైనా నాయకత్వం ఎంత క్రిందికి దిగజారిందో ఇది తెలియచేస్తుంది.

ఎందుకీ వైరం?

ఇదంతా దేనినిగురించి: ప్రాంతీయసమస్యలను, సరిహద్దు వివాదాలను పరిష్కరించుకొనేటప్పుడు బలప్రయోగం విసర్జించుతూ అంతర్జాతీయ ఒడంబడిక చేసుకోవాలని సోవియట్ యూనియన్ చేసిన విజ్ఞప్తిపై "పెకింగ్ డైలీ" తీసుకున్న వైఖరి పైజనవరి 30 న 'ప్రావ్దా' వ్యాఖ్యానించింది, "ఎందుకు తప్పుదారి పట్టించడం?" పేరుతో 'ప్రావ్దా'వ్యాఖ్యానించింది. 'సామ్రాజ్యవాద వ్యతిరేకపోరాటాన్ని నిరోధించడానికి' "విప్లవాన్ని ప్రతిఘటించడానికి" సోవియట్ యూనియన్ "పాశ్చాత్య దేశాలతో చేతులు కలుపుతూంది" అని సూచించడానికి "పెకింగ్‌డైలీ" ప్రయత్నించింది. దీనిపై "ప్రావ్దా" వ్యాఖ్యానించింది. ఆ వ్యాఖ్య ఈ క్రింది వాక్యాలతో ముగిసింది.

'సోవియట్ శాంతిసూచనను వక్రంగా చిత్రించే మార్గాన్ని "పెకింగ్‌డైలీ" తదితర చైనావార్తాపత్రికలు అవలంబించుచున్నందుకు విచారిస్తున్నాం. స్పష్టమైన అసత్యాను గందరగోళంచేస్తున్నాయి.ప్రపంచభవిష్యత్తునుగురించీ, అంతర్జాతీయ ఉద్రిక్తతను మరింత సడలించాలనీ నిజంగా ఆందోళన చెందుతున్న సోవియట్, తదితర దేశాల ప్రయత్నాలను కుంటుపడచేయడానికే అవి ఆ విధంగా ప్రయత్నించుచున్నాయి."

"పెకింగ్ డైలీ" ఫిబ్రవరి 3 న 'ప్రావ్దా'కు ఇచ్చిన సమాధానంలో, పూర్వం చేసిన సోవియట్ వ్యతిరేక నిందలను తిరిగి వల్లించడంతో సంతృప్తిపడక, ఇంకా కొంత మసాలా తగిలించడానికి "సయాంకవలల" కథను పొందుపరచింది.

"ప్రావ్దా" వ్యాఖ్యానించిన "పెకింగు డైలీ" మొదటివ్యాసం (ఫిబ్రవరి 24), వివిధ ప్రభుత్వాధినేతలకు కృశ్చేవ్ పంపిన సందేశానికి 'ప్రత్యక్షప్రస్తావన' చేయలేదన్నట్లు నటించింది. ఆ సందేశానికి అమెరికా అధ్యక్షుడు జాన్సన్ జవాబుకు మాత్రమే ఇచ్చినట్లు, అమెరికా అధ్యక్షుని మాత్రమే విమర్శించినట్లు ఆ పత్రిక నటిస్తోంది.

పట్టి దగా

కాని ఇది పట్టిదగా. ఆ జవాబులోనే సామ్రాజ్య వాద దుష్కృత్యంలో సోవియట్ భాగస్తురాలైందని తిరిగి ఆరోపణ చేసింది. "సయాంకవలల" కథతో పోల్చి చేసిన ఆరోపణ అన్నిటినీ మించి పోయింది. అమెరికా సామ్రాజ్య వాదుల్ని విమర్శించి నప్పుడల్లా సోవియట్ నాయకులు "బాధపడతారు" అనీ, "పరస్పర ప్రభావం" (కండిషనల్ రిఫ్లెక్స్) కల్గియున్నారనీ సోవియట్ నాయకత్వాన్ని "పెకింగ్ డైలీ" విమర్శించింది.

ఇదేసమయంలో "ప్రావ్దా" ఉల్లేఖించిన ఆ పత్రిక సోవియట్ వ్యతిరేక నిందలను 'పెకింగ్ డైలీ' ఒక్క క్షణంకూడా ఖండించడంలేదు, పైగా వీటిని ధృవపరుస్తూ పునరుల్లేఖించుతూంది.

"సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని అడ్డగించడానికి ..'విప్లవాన్ని నిరోధించడానికి' 'పాశ్చాత్యులతో చేతులు కలపడానికి' సోవియట్ నాయకులు కోరుతున్నారా లేదా అనే విషయంలో మీ అభిప్రాయం మీకున్నవిషయం నిజమే."

చైనా అభిప్రాయాలు

చైనా నాయకత్వం అభిప్రాయం" ఏమిటో మనకు తెలుసు. సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ బహిరంగలేఖపై వ్యాఖ్య చేస్తూ వ్రాసిన ఆరవ వ్యాసంలో (1963 డిసెంబర్ 2) పీపుల్స్‌డైలీ రెడ్‌ఫ్లాగ్ పత్రికలు ఇదివరకే తమ తీర్పుల"ను సంపాదకీయాల్లోవివరించాయి. అబద్ధాలూ, అపనిందలతో కూడిన ఈ 'తీర్పు' నుండి రెండు మూడు ముక్కలు చెప్పడం అవసరం:

శాంతియుత సహజీవనం అనే వంకతో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు అమెరికా సామ్రాజ్యవాదం అనుగ్రహం పొందాలని తమ శక్తికొలదీ ప్రయత్నించుతారు .

'శాంతియుత సహజీవనం అనే వంకతో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు, శాంతియుత సహజీవన సూత్రాన్ని పీడిత పీడక వర్గాలమధ్య సంబంధాలకు, పీడిత దేశాలకు పీడక దేశాలకుమధ్య సంబంధ్యాలకు వర్తింపచేస్తున్నారు వారు విప్లవాన్ని వ్యతిరేకిస్తూ, దానిని తుడిచిపెట్టడానికి యత్నించుతున్నారు.

"శాంతియుత సహజీవనం అనే వంకతో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకులు అంతర్జాతీయ వర్గపోరాటానికి బదులు అంతర్జాతీయవర్గ సామరస్యాన్ని స్థాపించడానికి ప్రయత్నించుతున్నారు, సోషలిజానికి,సామ్రాజ్యవాదానికి మధ్య 'సర్వతోముఖ సహకారం' అవసరమని ప్రబోధించుతున్నారు. ఆ విధంగా సోషలిస్టు దేశాలలోకి సామ్రాజ్యవాదుల చొరబడటానికి ద్వారం తెరుస్తున్నారు. .'

ఇదీ చైనావారి "తీర్పు" ఈ తీర్పుపై ఆధారపడినదే "సయాంకవలల"నే చెత్త ఆరోపణ

నిజాన్నిదాచడానికి ప్రయత్నం

కృశ్చేవ్ సందేశాన్ని, దానికి వచ్చిన సమాధానాల పాఠాలను చైనా ప్రజలకు తెలియకుండా చైనానాయకత్వం తిరస్కరించిందని "ప్రావ్దా" సరిగానే పేర్కొన్నది. సోవియట్ యూనియన్ శాంతి విధానానికి చైనా పత్రికలు పూర్తిగా వక్రభాష్యం చేశాయి. అంతేగాక సోవియట్‌పత్రాలను స్వయంగా చదివి నిజాన్ని తెలుసుకోకుండా చైనాప్రజలను నిరోధించాయి

శ్రీ రమేష్‌చంద్ర

ఉదాహరణకు కృశ్చేవ్ సందేశాన్ని తీసుకొండి అందులో స్వాతంత్ర్య ఉద్యమాన్ని సమర్థించవలసిన అవసరాన్నిగురించి నిర్ద్వంద్వంగా చెప్పబడింది పీడిత ప్రజలు సాయుధులై పోరాడే పవిత్ర హక్కులగురించి అందులో చెప్పబడింది.

స్వాతంత్ర్యఉద్యమానికిఅండ

అందులో ఇలావుంది:

"దేని అవశేషాలైతే మన ప్రపంచంలో వాతావరణాన్ని ఇంకా విష కలుషితం చేస్తున్నాయో, ఆ అవమానకరమైన వలసవ్యవస్థ సత్వర సంపూర్ణ నిర్మూలనంలో మనఃపూర్వకంగా ఆసక్తి కలవారందరూ వలస పీడనను అతి త్వరగా వదిలించుకోడానికి యీ ప్రజలకు విధిగా సాయపడాలని నేను చెప్పదలచుకొన్నాను.

"వలస అధికార్యంక్రింద ఇంకా వున్న ప్రజలు శాంతియుతమైన సాధనా ద్వారా తమ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించుకోడానికి పాటుపడుతున్నారు. కాని ఈ సాధనాలు ఎల్లప్పుడూ చాలవు. ఎందుకంటే - వలస వ్యవస్థ అవశేషాలను రక్షించుకోవాలనీ, శాశ్వతంగా అట్టిపెట్టుకోవాలనీ అనుకొనేవారు వలస పరిపాలన రద్దుకోరకు ఆ ప్రజల న్యాయమైన వాంఛలకు ఆయుధబలంతో అప్పుడప్పుడు జవాబు చెపుతుంటారు.

"ఈ సందర్భంలో తాము ఆయుధ ధారణ చేయడం వినా, పీడితప్రజలకు గత్యంతరంలేదు. ఇది వారి పవిత్రమైన హక్కు "

ప్రజలను మోసం చేయడం

ఐనా చైనా నాయకత్వం ఇంకా చైనా ప్రజలను, ప్రపంచ ప్రజలను మోసం చేయడానికే ప్రయత్నించుతూవుంది. "సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని అడ్డుకోడానికి" "విప్లవాన్ని అడ్డుకోడానికి' సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు ప్రయత్నించుతున్నారని సూచిస్తున్నారు. నిజాన్ని అణచివేయడం ద్వారా, సోవియట్ నాయకుల విధాన వాస్తవ ప్రకటనను ప్రకటించకుండా ఉండటమేగాక ఆ ప్రకటనలు చేసినందుకు వారిని విమర్శించుటద్వారా, మోసాన్ని కొనసాగించాలని వారు ప్రయత్నించుతున్నారు

చైనా కమ్యూనిస్టు నాయకత్వాన్ని, పార్టీని చీల్చే కార్యక్రమాలు చేపట్టినందుకు గాను ప్రపంచంలోని తదితర భాగంలోని కమ్యూనిస్టు పార్టీలు విమర్శించుతున్నాయి. ఒకప్రక్క ఇతర కమ్యూనిస్టుపార్టీలను అపనిందల పాలుచేస్తూనే, విమర్శించుతూనే ఆ కమ్యూనిస్టుపార్టీల పత్రాలను ప్రచురించడానికి చైనా నాయకత్వం నిరాకరించి నందుకు విమర్శించుతున్నాయి అందుకని ఫిబ్రవరి 3 వ తేదీన పీపుల్స్ డైలీ" అద్భుతమైన "వివరణ" (లేక అది బెదరింపా?) ఒకటి ఇచ్చింది

చైనా వాదన

డిసెంబర్ 31 వ తేదీన వివిధ దేశ ప్రభుత్వాధినేతలకు కృశ్చేవ్ వ్రాసిన లేఖను ప్రకటించక పోయినందుకు 'ప్రావ్దా' మందలించినందుకు సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకత్వానికి మేమిలా స్పష్టంగా జవాబు చెబుతున్నాం.

— మీ రెందుకు తొందరపడతారు? మేం దాని వ్యవహారం చూస్తాం దాని పైన వ్యాఖ్యానంకూడా చేస్తాం ఒక రోడును అధిగమించడానికి ఒక్కొక్క అడుగే వేసుకుంటూ పోవాలి ఒక లెక్కల బిల్లును సరిచూడాలంటే ఒక్కొక్క అంశాన్ని పరిష్కరించుకొంటూ పోవాలి గత జూలై 14 న మీరు ప్రకటించిన బహిరంగ లేఖకు జవాబును మే మింకా పూర్తిచేయలేదు ఎందుకు మీరంత అసహనంప్రదర్శించుతారు:

మరోమాటల్లో చెప్పాలంటే, చైనా నాయకత్వం, ఎక్కువ వాద వివాదాంశాలను, ఎక్కువ అబద్ధాలను, ఎక్కువ విధ్వంసక కృత్యాలను, సోవియట్ నాయకులకు (యావత్తు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికీ) దత్తం చేయడానికి సిద్ధమైంది అన్న మాట.

దీని అంతటివల్లా ఎవరు లాభపడతారు? సామ్రాజ్యవాదులూ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి శత్రువులూ మాత్రమే.

ఫిబ్రవరి 3 వ పీపుల్స్ డైలీ" యిలా వ్రాసింది:

"మార్క్సిజం-లెనినిజం అంటే సైన్సు, చర్చ అంటే సైన్సు ఎన్నడూ భయపడదు. చర్చకు భయపడేది సైన్సు కాజాలదు.

సోవియట్ నాయకత్వమూ, అమెరికా సామ్రాజ్యవాదులూ "సయాంకవల"లని అనడం సైన్సు కాదు. చర్చా కాదు అది ప్రమాదకరమైన బుద్ధిహీనత అహంభావమూ, గర్వపోతుతనంతో కూడిన ఉన్మత్త జాత్యహంకారం.

ఇక ఏమాత్రం ఆలస్యం లేకుండా దీనిని అపడానికి అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ఐక్యంగా కార్యాచరణకు పూనుకోవాలి.

(న్యూఏజ్‌నుండి)

కడపజిల్లా ప్రొద్దుటూరు తాలూకా ఆఫీసుముందు ఫిబ్రవరి 14 న శ్రీ కె. కేశవులురెడ్డి నాయకత్వాన సత్యాగ్రహం జరిపిన కొత్రపాటి దళం

గస్‌హాల్ ప్రకటన

(8 వ పేజీ తరువాయి)

పోటీ', 'శాంతియుత పరివర్తన', 'యావత్ ప్రజలరాజ్యం', 'యూవ [illegible]'లతో కూడిన పోకడకు వ్యతిరేక [illegible] పోరాటానికి అవసరమైన సాధనంగా అనైక్యతను పెంపొందించడాన్ని సమర్థించడం ముఖ్యంగా గమనించాలి అంటే, ఇతర విషయాలతో ఇది ప్రపంచశాంతికై సాగించే పోరాటంలో సాధ్యమైనంత విశాల ఐక్యతను నెలకొల్పదలచే వారికి వ్యతిరేకంగా ఉద్దేశింపబడిందన్నమాట.

చైనాపార్టీ సంపాదకీయ సిద్ధాంతం ఓటమి తత్వానికి సూచన - కార్మికవర్గంలో, సోషలిజంలో, మార్క్సిజం - లెనినిజంలో విశ్వాసం లేకపోవడం అందుచేతనే సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీని గురించి తమ ప్రకటనలోని ఈ క్రిందివాక్యాలకు మరో అర్థం ఉండబోదు. 'అద్భుతమైన సోషలిస్టుశిబిరాన్ని ఆ విధంగా వారు గందరగోళం చేశారు' అని ఆ ప్రకటనలో వుంది కాని వాస్తవం పూర్తిగా దీనికి విరుద్ధంగా వుంది

నేటి ప్రపంచంలో ప్రముఖ విషయం ఆలాంటి "గందరగోళం" ఉంటటంకాదు, పైగా సోషలిస్టురంగం యొక్క, విముక్తిచెందిన దేశాలవలనే దేశాల పెట్టుబడిదారీ దేశాలలోని కార్మికవర్గ ప్రజల పెంపొందుతున్న శక్తియే ప్రపంచ సంబంధాలలో ఇవే ప్రబలమైన పలుకుబడి కల్గి ఉన్నాయి.

ఈ ప్రధాన వాస్తవాన్ని గుర్తించడమే ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి, సామ్రాజ్యవాదంపెట్టుబడిదారీవిధానాలపై విజయంసాధించ గలమనే ఆత్మవిశ్వాస దృష్టిని కల్గించుతున్నది. ఉన్న గందరగోళమల్లా సామ్రాజ్యవాదంలోనే ఉంది అందుచేతనే ప్రపంచ కార్మికవర్గాన్ని చీల్చే విధానంవల్ల లాభం పొందేది ఏదైనా ఉంటే నిజంగా అది సామ్రాజ్యవాదమే.

ఎన్నికల సభలో కామరాజ్‌పై రాళ్ళు

మద్రాసు, ఫిబ్రవరి 21

మద్రాసు మున్సిపల్ ఎన్నికల ప్రచార సందర్భంలో ఏర్పాటయిన ఒక సభలో అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నాడార్ ప్రసంగిస్తుండగా గత రాత్రి కొంతమంది ఆయనపైకి రాళ్లు విసిరారని, అయితే ఆయనకు దెబ్బలు తగల లేదని పోలీసు అధికారి ఒకరు తెలియ చేశారు.

కర్నూలుజిల్లా పత్తికొండతాలూకా గొల్లల హోసూరులో శ్రీ సి. గోవిందరెడ్డి నాయకత్వాన 10 మంది సత్యాగ్రహం చేశారు.

కుర్దు ప్రజల విజయం

(6 వ పేజీ తరువాయి)

పాదనకు సుముఖత తెలుపుతూ కుర్దు నాయకులు పంపిన జవాబు దృష్ట్యానూ, సామ్రాజ్యవాదుల కుట్రలను తుదముట్టించాలనే దృఢనిశ్చయంతోనూ, ముస్తాఫా బార్జాని (కుర్దు ప్రజానాయకుడు) చేసిన ప్రకటనకు అనుగుణంగానూ ప్రభుత్వం ఈ దిగువ నిర్ణయాలు చేసింది -

—ఇరాక్ రిపబ్లిక్ పరిధిలో కుర్దు ప్రజల జాతీయ హక్కులకు ప్రభుత్వం హామీ ఇస్తుంది. తాత్కాలిక రాజ్యాంగచట్టంలో ఈ హామీని పొందుపరుస్తారు.

—ఉత్తరాన (కుర్దుప్రాంతం) జరిగిన ఘటనల సందర్భంలో అరెస్టయిన వారినందరినీ వెంటనే విడుదల చేసి క్షమిస్తారు. ప్రభుత్వం జప్తుచేసిన వారి ఆస్తులను తిరిగి ఇచ్చివేస్తారు

—ఉత్తరాది రాష్ట్రాలలోని స్థానిక ప్రభుత్వానికి అధికారాన్ని తిరిగి అప్పగిస్తారు

— ప్రభుత్వం బర్తరఫుచేసిన అధికారులనూ, ఉద్యోగులనూ తిరిగి వారివారి పదవుల్లో నియమిస్తారు

— ఉత్తరాది రాష్ట్రానికి ఆహార పదార్థం సరఫరా విషయమై విధించిన ఆంక్షలను రద్దుచేస్తారు.

— పై చర్యలన్నీ అమలు జరిగేలా చూచేందుకు ప్రత్యేక కమీషన్లను నియమిస్తారు ఎలాంటి నష్టాలు పొందినవారికయినా సరే పరిహారం చెల్లించడం జరుగుతుంది.

— దర్బందిఖాన్, దోకన్ ఆనకట్టలను ధ్వంసంచేసి నందువల్ల పాడయిన భూముల యజమానులకు నష్టపరిహారం చెల్లిస్తారు

— ఉత్తరాది ప్రాంతాల్లో శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుంది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని సాగించేందుకై కుర్దు జాతీయులూ, అరబ్బు జాతీయులూ జాతీయ ఐక్యతను కాపాడుకుంటారని ప్రభుత్వం ఆశిస్తుంది. కుర్దు ప్రజల న్యాయమైన హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం సర్వశక్తులాకృషి చేస్తుంది.

— పై ప్రకటనలో ఆయా అంశాలు అమలు జరిగేందుకై అవసరమయిన ఉత్తరువులను ఆయారంగాలకు చెందిన మంత్రిత్వశాఖలు జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశిస్తోంది.

ముస్తాఫా బార్జాని ప్రకటన

ఈ సందర్భంలో కుర్దు ప్రజలను ఉద్దేశించి, వారి జాతీయ నాయకుడు ముస్తాఫా బార్జాని ఒక ప్రకటన చేశారు బాగ్దాద్ రేడియో ప్రసారంచేసిన ఈ ప్రకటనలో ఇలా వుంది:

'ప్రియసోదరులారా, ఇరాక్ ఐక్యతను కాపాడి, యుద్ధాన్ని తుదముట్టించాలని అధ్యక్షుడు చేసిన విజ్ఞప్తికి జవాబుగా, యుద్ధాన్ని ఆపివేసి, శాంతియుత జీవితానికై ఇళ్లకు మరలడానికీ, దేశంలో శాంతియుత జీవితాన్ని పదిలపరచేందుకు అధికారులకు అవకాశం ఇవ్వడానికీ, ఇరాక్ పరిధిలో కుర్దుప్రజల జాతీయ హక్కులను సాధించేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకొనేందుకూ, మేము నిర్ణయించాము."

'కవిరాజ దర్శనం' ఆవిష్కరణ

విజయవాడ, ఫిబ్రవరి 22

విజయవాడ కవిరాజ సాహితీ సమితి ఆధ్వర్యాన రామమోహనగ్రంథాలయంలో నిన్న శ్రీ నార్ల వెంకటేశ్వరరావుచే 'కవిరాజదర్శనం' పుస్తకావిష్కరణ జరిగింది. సభకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు ఈ దర్శనాన్ని శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు ప్రభృతులు రచించారు.

సదస్యులకు సమితి అధ్యక్షులు శ్రీ కతిపాల సూర్యప్రకాశరావుగారు స్వాగతమిచ్చారు.

ప్రారంభంలో శ్రీ కొడాలి ఉమామహేశ్వరరావుగారు గేయాలాపన చేశారు. సభను శ్రీ గోరాగారు ప్రారంభించారు

శ్రీయుతులు ఆవుల గోపాలకృష్ణమూర్తి, డా॥ కె. వి కృష్ణారావు. యర్రోజు మాధవాచార్యులు, కొడాలి లక్ష్మీనారాయణ, కొండవీటి కవి ఎన్. వి. బ్రహ్మం కాకాని నరసింహారావు, గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగార్లు మాట్లాడారు.

అటుపిదప శ్రీ కోదూరి అచ్చయ్యగారి దర్శకత్వంలో 'ఖూనీ' నాటకం ప్రదర్శించబడింది

సాహితీస్రవంతి

విమర్శలకు సమాధానం

శ్రీ ఆర్. రామచంద్రారెడ్డి

'అభ్యుదయ సాహిత్య స్వభావం' అనే పేరుతో 26-1-64 ఆదివారం 'విశాలాంధ్ర' సంచికలో నేనొక వ్యాసం రాసినాను. దాని మీద శ్రీ 'పరుచూరి' గారు 9-2-64 ఆదివారం 'విశాలాంధ్ర' సంచికలో 'అభ్యుదయ రచయితలపై దాడి' అంటూ నా మీద అనేక విసుర్లు విసరుతూ నా వ్యాసంలోని విషయాలమీద అనేక విమర్శలు చేసినారు.

నేను రాసిన వ్యాసం కొంత జటిలమైన సమస్యకు సంబంధించిందని యెవరైనా గుర్తించగలరు. సాహిత్యంతో తగు పరిచయం, కొంతైనా చరిత్రను గురించి పరిజ్ఞానం, స్థూలంగానైనా ఒకరాజకీయఅవగాహన, ఇవన్నీవున్న వాళ్ళకుమాత్రమే ఆవ్యాసం సంపూర్ణంగాఅర్థం కాగలదు. సామాన్య పాఠకులందరికీ అది అర్థమయ్యేది కాదని ఆ వ్యాసం రాసేటప్పుడే నాకు తెలుసు. అందువలన 'పరుచూరి' గారి ప్రశ్నలూ విమర్శలూ నాకు ఆశ్చర్యమేమీ కలిగించలేదు

1. నా వ్యాసంలో శ్రీశ్రీ రాస్తున్న పంచపదుల్లోని లజ్జా రహితమైన సర్కాస్‌ను పరిశీలించండి" అని నేను అన్నాను. అది విమర్శ కాదనీ, దూషణఅనీ, 'పరుచూరి'గారు అభిప్రాయపడితే ఆయన అభిప్రాయ స్వేచ్ఛకు నేనేమి అడ్డుపడను కానీ లజ్జారహితమైన సర్కాస్ ఏమిటో ఆవ్యాసంలో నేను వివరించి వుండాలని కోరడం చూస్తే వ్యాసాలురాసే పద్ధతి ఆయనకు తెలియదేమో అనిపిస్తుంది.

వ్యాసాలు రాసేవాడెవడైనా తాను ఆ వ్యాసంలో ముఖ్యంగా చెప్పదలచుకొన్న అంశాలకు పరిమితుడై రాస్తాడు కానీ సందర్భవశాత్తు వచ్చే అనేకానేక చిల్లర విషయాలను వివరిస్తూ కూర్చోడు. అప్పటికే సుమారు 6 కాలంలవరకూ వుండిన ఆ వ్యాసంలో అన్ని విషయాలనూ నేను వివరిస్తూపోతే అది యెన్ని పేజీలవుతుందో చెప్పలేను. తాను రాసింది పదిమందీ చదవాలని కోరేవాడెవడూ బాటభారతాలు రాయడు.

ఇంతకూ యేదికవిత్వమో, యేదిసర్కాసో, అందులోనూ యేది లజ్జారహితమైన సర్కాసో, ఒకరు వివరిస్తే మరొకరికి అర్థమయ్యే విషయంకూడా కాదు. కవిత్వం చదివి అనుభవించగల హృదయసంస్కారం లేనివాళ్ళకు లక్షవ్యాసాలు రాసి వివరించినా అర్థంకాదు. ఈ సమాధానం తృప్తి ఇవ్వకపోతే కవిత్వమంటే యెటువంటి దైందీ శ్రీశ్రీ మాటల్లోనే తెలుసుకోవడం మంచిది.

"నా రచనలలో లోకం ప్రతిఫలించి,
నా తపస్సు ఫలించి.
నా గీతం గుండెలలో మూర్ఛిల్లగ
నా జాతి జనులు పాడుకునే
మంత్రంగా మ్రోగించాలని,
నా ఆశాలను
లోకానికి చేరవగా
నా ఆదర్శాలను
సోదరులంతా పంచుకునే
వెలుగుల రవ్వల జడిగా
.. .. "

అదీ కవిత్వం! ఆ రచనలో లోకం ప్రతిఫలిస్తే, కవి తపస్సు ఫలిస్తే. ఆ గీతం గుండెల్లో మూర్ఛిల్లితే, మనజాతి జనులు పాడుకునే మంత్రంగా మ్రోగితే ...... అదీ కవిత్వం!

శ్రీశ్రీ 'పంచపదు'లలో కూడా కవిత్వాన్ని చూసేవాళ్లు శ్రీశ్రీ మీద భక్తితో ఆపని చేస్తున్నారని నేను నమ్మలేను. యెందుకంటే శ్రీశ్రీ మీద నాకూ అపరిమితమైన భక్తి వుంది (అపరిమిత మనే పదానికి అర్థం తెలిసే అంటున్నాను.) శ్రీశ్రీ మీద యెంత భక్తి వున్నా, యేది కవిత్వమో, యేది సర్కాసో, తెలుసుకోగల హృదయ సంస్కారం కూడా నాకు కొంత వుందని మాత్రమే మనవి చేస్తున్నాను.

2. వ్యాసంలో స్వవచన విఘాతాలు చాలా వున్నాయటూ ఉదాహరణగా, "ఒకచోట నేమో సాహిత్య ధర్మం, అభ్యుదయ లక్షణం, ఒకటికాదన్నట్లురాశారు మరొకచోట ఆరెండూ ఒకటే నన్నారు.' అని 'పరుచూరి' గారు నామీద ఒక విమర్శ విసిరినారు.

సాహిత్యానికి వస్తువు, శిల్పం, అని రెండు అంగాలున్నాయి ఒక రచనలో వస్తువు యెంత అమూల్యమైనదైనా, శిల్పం లేకుంటే దాన్ని సాహిత్యం అనం అట్లే ఒక రచనలో శిల్పం యెంత అమోఘంగావున్నా వస్తుహీనమైనదో, నిరాదరణీయమైనదో అయితే దాన్నికూడా సాహిత్యం అనం. లేదా తుచ్ఛ సాహిత్యం అంటాం. పరిపుష్టమైన శిల్పమూ, విలువగల వస్తువూ, యీ రెండూ వున్నప్పుడే ఒక రచన ఉత్తమ సాహిత్యమౌతుంది. అంటే సాహిత్యధర్మమనేది శిల్పనిష్ఠమైనదీ, వస్తుగతమైనదీ, అని రెండు రకాలుగానూ వుంటుంది వస్తువు అభ్యుదయకరంగానూ వుండవచ్చు, తద్భిన్నంగానూ వుండవచ్చు వస్తువులో అభ్యుదయ లక్షణం లోపించినపుడు ఆ రచనలో సాహిత్యధర్మం లోపిస్తుంది. ఇతర విమర్శకులు దాన్ని సాహిత్యధర్మం లోపించడంగామాత్రమే గుర్తిస్తారు. అభ్యుదయ విమర్శకులు మాత్రమే అభ్యుదయ లక్షణం లోపించడంగా గుర్తించగలరు.

మంచి వస్తువు వున్న రచనకో సాహిత్య ధర్మంలోపిస్తే అపుడా సాహిత్యధర్మం శిల్పసంబంధమయింది. మంచి శిల్పంవున్న రచనలో సాహిత్యధర్మం లోపిస్తే అప్పుడా సాహిత్య ధర్మం వస్తుసంబంధమైనది. వస్తుగతమైన సాహిత్య ధర్మాన్ని గురించి చర్చించేటప్పుడే సాహిత్య ధర్మమూ, అభ్యుదయ లక్షణమూ, ఒకటేనని నేనన్నది. నావ్యాసంలోనుండి 'పరుచూరి'గారు ఉటంకించినవాక్యాలలో కూడా యిది స్పష్టంగా వుంది 'వస్తువుకు సంబంధించిన యే లోపాన్నే సాహిత్యధర్మంలోపించడంగా చాలమంది విమర్శకులు గుర్తిస్తున్నారు దీన్ని అభ్యుదయ లక్షణం లోపించడంగా కూడా చెప్పవచ్చు అభ్యుదయం అనే మాటకు బెదురుకునేవాళ్ళు ఈ రెండూ ఒకటేనని గుర్తించలేరు" పైవాక్యాలలో "వస్తువుకు సంబంధించిన' అనే మాటలు స్పష్టంగానే వున్నాయి

మనం చర్చించే సాహిత్య ధర్మం వస్తుగతమైన దైనప్పుడు, ఆ సాహిత్య ధర్మమూ అభ్యుదయ లక్షణమూ రెండూ ఒకటే మనం చర్చించే సాహిత్య ధర్మం శిల్పగతమైనదైనప్పుడు, ఆసాహిత్య ధర్మమూ అభ్యుదయ లక్షణమూ ఒకటికావు

3 నాకు 'సాహిత్యం గురించి నిశ్చితాభిప్రాయాలు వున్నట్లు కన్పించడంలే' దనీ, గందరగోళం మాత్రమే వున్నట్టు ద్యోతకమవుతుం'దనీ 'పరుచూరి' గారు నా మీద నిందవేస్తున్నారు. "బాహ్యస్వరూపాలు". "బాహ్యశక్తులు" అని నేను వాడిన మాటలను అర్థం చేసుకోలేని 'పరుచూరి' గారు తమ 'గందరగోళా"న్ని నాకు అంటగడుతున్నారు "పాఠకుని దృష్టి సమస్యల బాహ్యస్వరూపాల మీద కేంద్రీకరింపబడుతుందేగాని వీటికి కారణమైన సామాజిక మూలసత్యాలపైపు ప్రసరించదు. అన్న నా వాక్యంలో 'బాహ్యస్వరూపా" లంటే పైకి కనిపించే రూపాలనే అర్థం యెవరికైనా స్ఫురిస్తుంది. సామాజిక సమస్యల పైపై రూపాలతో తృప్తిపడకుండా వాటి మూలకారణాలను తెలుసుకోవాలని ఆ వాక్యంలోని భావం. మరొక వాక్యంలో నేను 'మనుషుల ప్రవర్తననూ, అంతరిక స్వభావాలనూ చిత్రించడంతోబాటు వాటిని నిర్ణయించే బాహ్యశక్తులనుగూడా రచయిత చిత్రించాలి' అన్నాను. ఇక్కడ బాహ్యశక్తులంటే మనిషికి వెలుపల వుండే శక్తులని, 'మనుషుల ప్రవర్తననూ ఆంతరిక స్వభావాలనూ . నిర్ణయించే' ఆర్థిక సాంఘిక రాజకీయాది శక్తులని, యెవరికైనా అర్థమౌతుంది.

4 'అభ్యుదయ సాహిత్య ఆవిర్భావం సామాజిక అన్యాయాలపై తిరుగుబాటుగా వచ్చింది. గాని, ఆయన అంటునట్లు కేవలం భావకవిత్వంపై తిరుగుబాటుగా మాత్రం అది పుట్టలేదు. అని 'పరుచూరి' గారు నామీద మరొకనింద వేసినారు అభ్యుదయ సాహిత్యం భావకవిత్వం మీద తిరుగుబాటుగా వచ్చిందని నేనన్న మాట నిజమే కానీ, 'కేవలం" అనే మాటగానీ, 'మాత్రం' అనే మాటగానీ నేను ఉపయోగించలేదు అభ్యుదయ సాహిత్యం సామాజిక అన్యాయాలపై తిరుగుబాటు చేయలేదని కూడా నేనన లేదు.

'సామాజిక మూలసత్యాలను గుర్తించకుండా సమాజంలోని దురాచారాలనూ దురన్యాయాలనూ ఖండించినంత మాత్రాన అవి సమసిపోవు. స్పష్టమైన ఈ పరిజ్ఞానమే సామాజిక చైతన్యం భావకవిత్వమూ తదనుబంధమైన వచన సాహిత్యమూ పాఠకులలో ఈ చైతన్యం కలిగించడంలేదు గనుకనే వాటిమీద తిరుగుబాటుగా అభ్యుదయ సాహిత్యం ఆవిర్భవించింది.' యివీ నేనన్న మాటలు. ఈ వాక్యాలు 'పరుచూరి' గారికి యెందుకు అర్థంకాలేదో యెవరైనా సులభంగా ఊహించ వచ్చుననుకుంటాను

5. 'కావ్య గుణం, కావ్యలక్షణం ఎలా యేర్పడుతాయి అన్న విషయంలో కూడా" నా అవగాహనను 'పరుచూరి' గారు ఆక్షేపించినారు 'వస్తువునుబట్టికాదు కావ్యలక్షణం యేర్పడేది. కావ్యవస్తువును కవి వీక్షించే దృక్కోణాన్ని బట్టి కావ్యలక్షణం – అభివృద్ధికరమైనదో, అభివృద్ధి నిరోధకమైనదో – నిర్ణయమవుతుంది." అంటూ 'పరుచూరి' గారు సాహిత్య పాఠాలు మొదలు పెట్టినారు. సాహిత్యంలో వస్తువును గురించి మాట్లాడేటప్పుడు కవి దృక్కోణంకూడా వస్తువులో భాగమే అని యింత విశాల దేశంలో యెవరూ ఆయనకు యెందుకు తెలియ జెప్పలేదో చిత్రంగా ఉంది

6 నాకు "మధ్యతరగతిప్రజలపట్ల ఎక్కడలేని అక్కసు ఉన్నట్టుంది' అని 'పరుచూరి' గారు మరొక మాట అన్నారు. అక్కసు ప్రసక్తి యెందుకుగానీ, మధ్యతరగతి ప్రజల గురించి నా అభిప్రాయాలను దాచుకోకుండా నా వ్యాసంలో ప్రకటించినాను. నా అభిప్రాయాలు కొంతమంది మధ్యతరగతి ప్రజలకు బాధ కలిగించవచ్చునని నాకు ముందే తెలుసు

7 ఈనాడు ఒక్క కార్మికవర్గమే ప్రగతిశీలమైందని నే నన్న మాటకూడా 'పరుచూరి' గారికి అభ్యంతరకరంగా వుంది. ఈ పెట్టుబడిదారీ సమాజాన్ని మార్చాలనే వర్గమే ప్రగతిశీలమైందని నా అభిప్రాయం.

8 సంస్కరణ వివాహమూ, ప్రేమ వివాహమూ స్త్రీస్వాతంత్ర్యమూ ఈ నాడు సర్వజనామోదం పొందిన ధర్మాలని నా వ్యాసంలో అన్నాను 'ఈ ధర్మాలు సర్వజనామోదం పొందాయనడం అవాస్తవం' అని 'పరుచూరి' గారు అంటున్నారు మన సామాజిక జీవితంలో అవి యింకా నిత్యకృత్యాలు కాలేదుగానీ నైతికంగా శాస్త్రీకంగా వాటిని యెదిరించేవాళ్ళు ఈనాడు యెవరూ లేరు,' అని నా వ్యాసంలో స్పష్టంగా వివరించినాను ఇందులో అవాస్తవం వున్నట్లు 'పరుచూరి'గారు రుజువు చేయగల్గితే స్వీకరించడానికి సిద్ధంగా వున్నాను.

9 సంస్కరణ వివాహం, ప్రేమ వివాహం, స్త్రీస్వాతంత్ర్యం. వీటిని గురించి 'పరుచూరి'గారు మరొక విమర్శ చేసినారు 'ఇవి పెట్టుబడిదారీ నాగరికత యొక్క ప్రాథమిక లక్షణాలనడం సరికాదు ఇవి పెట్టుబడిదారీ నాగరికతప్రాథమికలక్షణాలయిన పక్షంలో కమ్యూనిస్టు నాగరికతలో వితంతు వివాహానికి, ప్రేమ వివాహానికి స్త్రీస్వాతంత్ర్యానికి ఎలాంటి తావుండదా?' అని ఆయన ప్రశ్నించినారు ఈ ప్రశ్నకు సమాధానమే అనవసరమని అనుకుంటాను

[ఈ అంశంపై చర్చను ఇంతటితో ఆపివేస్తున్నాం—సం.]

స్వీకారం

ఇంద్రధనుస్సు
రచయిత : శ్రీ చిత్రభాను
వెల 70 న. పై
చిత్రభాను ప్రచురణలు – విజయనగరం 2

• • •

దివోదాసు
రచన : రాహుల్
అనువాదం : శ్రీ ఆలూరి భుజంగరావు.
వెల : రు. 3-0-0

పుత్రవతి
మహాదేవశాస్త్రి జోషి కథామాల
అనువాదం : శ్రీ జగన్నాథ్
వెల 2 రూపాయలు
విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ-4

వాగ్దత్త వసుంధర

—శ్రీ బైరాగి

ఏలినవారి ఎముకల ఎరువువేసి
తాతలనాటి పాతబూతుల క్రుళ్ళినసంఘనీతుల చెత్తతోలి
నెత్తుటిచెమట వాకలు పారసాగుచేసిన బీడు నేడు
పండుతున్నది బంగరుపంట,
పండుగ క్రాంతి కర్షకులింట

జీవిత కుసుమాన్నింక చింతాక్రిములు తొలచలేవు
భావిని సంశయాలు భయాలు కలచలేవు
రేపన్నది బూచికాదు, ఆదరణీయుడైన అతిథి
మాపన్నది పాచికాదు మాగిన మధురస్మృతి
నేడన్నది చల్లనిపాట పిల్లలఆట

కోటిరంగుల కోటితావుల తులికే తోట,
నేడన్నది వెలుగుబాట
మనిషికి మనిషికి మధ్య సంఘర్షంఉండదింక
సహజీవనపావనహర్షం స్నేహాకర్షణ తప్ప
మనిషికి మనిషికి మధ్య అమర్షం వుండదింక
సహజ స్నేహాకర్షణతప్ప
మనిషికి మనిషికి మధ్య గోడలుండవు, గోతులుండవు
దుర్విధిగీచిన గీతలుండవు

విప్లవపు బుల్‌డోజరుతో మిట్టపల్లా లేకంచేసి
మురికిగుంటలు పూడ్చేశాం
బండరాతిగుండెలు బ్రద్దలుకొట్టి అద్దాలాంటి రోడ్లేశాం
గాలిలాగ, నీరులాగ నేలనుకూడ అందరికిచెందజేశాం
అందాన్నీ ఆనందాన్నీ అందరికీ అందజేశాం
ఆకలినీ, చీకటినీ అకాలమరణాన్నీ రద్దుచేశాం
ఉదయసూర్యుని ఉద్యోగాన్ని ఖాయపరచాం
ఆకాశాన్ని అటకనుచేసి సంద్రాలను స్నానాలతొట్లుచేశాం
ఊహను వాస్తవంచేసి వాస్తవాన్ని సుందరస్వప్నంచేసి
మేధకూ క్రియకూ మధ్య ఆశయానికీ, సంశయానికీ మధ్య
సాధనానికీ సాధ్యానికీ మధ్య పడినపీడలు తుడిచివేశాం.

గురివిందకు నలుపుండదు, దీపంక్రిందచుండదు క్రీనీడ ఇంక
మనిషిమనసులో మమతకు పట్టదులే చీడ ఇంక,
కచ్చలు, మచ్చరాలు విచ్చుకత్తులు అచ్చుతప్పులు అన్నీ రద్దు
రద్దురద్దు ముద్దుల సామ్రాజ్యానికి సరిహద్దులు రద్దు
మారుమూల ఆకలిగొందుల చీకటిదుకాణాలు
స్త్రీలశీలం, పురుషులపరువు, పసిపాపల ప్రాణాలు
అమ్మే అంగడులు మూశేశాం సిరికివిరుగుడు కనిపెట్టాం
భీషణశోషణయంత్రపు పండ్లచక్రాలు, ముండ్లకంచెలు
బ్యాంకులు షేర్‌మార్కెట్లు స్టాక్ఎక్సేంజి
అంకెలగారడీతో పేదవానికడుపుకొట్టే లంకాసురుల
మాయా సింహాసనాలు రహస్యసొరంగాలు
అన్నీ కూలద్రోశాం, నేలపాలుచేశాం

నిర్భాగ్యపు నాగరికతల విశాలశ్మశానాల్లో తోడేళ్ళు, గుంటనక్కలు
తిరుగ వింక
రాబందులు ఎగురవింక
చిల్లరబేరాల నల్లులకూ జలగలకూ స్వస్తి
ఋణాలకూ ధనాలకూ వడ్డీలకూ చక్రవడ్డీలకూ స్వస్తి
కరుగబోసిన ఆయుధాలు పలుగులు పారలయ్యాయి
టేంకులు ట్రాక్టర్లయ్యాయి
విజ్ఞానపు చెర విరగడచేసి యుద్ధానికి బుద్ధిచెప్పాం
మానవజాతి దొక ప్రాణం ఒక గానం ఒక ధ్యానం
మానవులంతా సమానం
న్యాయంతూచే తరాజుతప్ప రాజులేడు
యథాశక్తి శ్రమచేస్తాం
యథావసర మనుభవిస్తాం

వృధాకాదు చేసిన శ్రమ, ఈనగాచి నక్కలపాలు చేయమింక
ఒక్కొక్కడు అందరి కొరకు
అందరు ఒక్కొక్కనికొరకు ప్రజలచెలిమిలోనే కలిమి
పన్నులు నరుని ఎముకలు కొరికేందుకుకాదు
రెండునాల్కల అధికారపు కోరలు పీకివేశాం
చిల్లరదేవుళ్ళనూ చిన్నచిన్న హిట్లర్లనూ తరిమివేశాం
ఎరహింసా పాపపంకిల ప్రపంచచరిత్రలోన ప్రప్రథమంగా
ప్రభుత ఉండదు
ఖానిసల నెత్తుట దోగివిరియబూచిన విభవముండదు
జనులమోసే ఆసనమెక్కి శాసించదు బలిసిన భయం
బక్కచిక్కిన డొక్కలను వెక్కిరించదు బకాసురుని స్వాతిశయం
సైరంధ్రి జోలికి రాడు కీచకుడు

చారిత్రకరాత్రిలోన కలలుగన్న కాంచనయుగం ఉదయిస్తోంది
సామాన్యుణ్ణి విజయలక్ష్మి వరిస్తోంది.
తరతరాల తామసయాత్ర కడప్రాణం కొడిగట్టగ
అడుగడుగున రాలిపడే ఎర్రని నెత్తుటిచుక్కల
చిరదినాల నిరాశలకు మరణశాసనం లిఖించి
నేటికి గదా మానవుడు చేరుకున్నాడు కోరుకొన్నతీరాన్ని
ద్రష్టలు యుగస్రష్టలు సూచించిన వాగ్దత్త వసుంధరను

(ఆల్‌ఇండియారేడియో, [మద్రాసు] సౌజన్యంతో)

గ్రంథ సమీక్ష

మార్క్సిస్టు లెనినిస్టు మూలసూత్రాలు
పెట్టుబడిదారీ విధానపు అర్థశాస్త్రం

అనువాదం – కంభంపాటి సత్యనారాయణ
విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ
వెల రు 2—40

పెట్టుబడిదారీ విధానంలో కార్మికులు, పేద ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారని గుర్తించి ఏదో రకమైన సోషలిజం అవసరమని ప్రచారం చేసిన ఊహాజనిత సోషలిస్టులు మార్క్సుకు పూర్వం చాలామంది ఉండేవారు ఈ నాటికీ చాలామంది ఉన్నారు

పెట్టుబడిదారీ విధానాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసి, అంతర్గత వైరుధ్యాలను బహిర్గతం చేసి సోషలిస్టు సమాజ స్థాపనకు మార్గం నిర్దేశించిన వ్యక్తి మార్క్సు కనుకనే మార్క్సిజం, శాస్త్రీయ సోషలిజానికి సిద్ధాంతమైంది

అంతఃపూర్వమున్న ఆర్థిక విధానాలలో వేటిలోనూ ఉత్పత్తి సాధనాలకు ఉత్పత్తి దారుకు ద్వైధీభావంలేదు చేనేత కార్మికుడు స్వహస్తాలతో, తన స్వంతపనిముట్లతో బట్టలను నేసి అమ్ముకునేవాడు తన తన శ్రమ ఫలితాన్ని మార్కెట్ చేశాడు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో ఈస్థితిమారింది. ఉత్పత్తి చేసేది కార్మికులు, ఉత్పత్తి సాధనాలు మాత్రం పెట్టుబడిదారుల చేతులలో ఉన్నాయి. కార్మికుడు తన శ్రమ ఫలితాన్ని వస్తురూపంలో సరాసరి మార్కెట్టు చేయలేడు తన శ్రమశక్తిని, నిర్ణీతమైన వేతనానికి యజమానికి అమ్ముకుంటాడు. ఈ శ్రమశక్తిని, మార్కెట్టు ఒడుదుడుకుల కనుగుణంగాకొని శ్రమ ఫలితమైన వస్తువులను, సరుకుల రూపంలో, పెట్టుబడిదారు అమ్మి లక్షల లాభాలు ఆర్జిస్తున్నాడు

శ్రమ గర్భంలోనుండి శ్రమశక్తి ఉద్భవించింది. వస్తువు, సరుకుగా (Commodity) గామారింది శ్రమ శక్తిని అమ్ముకునే కార్మికుడు తన వేతనానికి సమానమైన విలువను మాత్రమేగాక, అదనపు విలువనుకూడా సృష్టించి, తనకు తెలియకుండానే, యజమానికి ధారాదత్తంచేస్తున్నాడు.

పెట్టుబడిదారీ విధానంలోని దోపిడీ కిదే మూలం. ఇదే అంతర్గత వైరుధ్యాలు ఈ వైరుధ్యాలనే, ఆర్థిక పరిభాషలో, ఉత్పత్తి సంబంధాలకు, ఉత్పత్తి సాధనలకు మధ్య ఘర్షణ అనీ, రాజకీయ పరిభాషలో వర్గ పోరాటం అని అంటున్నాము

ఇట్టి అంతర్గతవైరుధ్యాలతో ప్రభవించిన పెట్టుబడిదారీ వ్యవస్థ గతమూడు శతాబ్దాలలో దేశదేశాలకు, ఖండఖండాలకు విస్తరించి 1914 నాటికి విరాట్‌రూపం ధరించింది; వైరుధ్యాలు పరాకాష్ఠనందుకున్నాయి.

మొదటి ప్రపంచ మహాయుద్ధం రష్యాలో సోషలిస్టు విప్లవం, రెండో ప్రపంచయుద్ధం, పెక్కు సోషలిస్టు దేశాల ఆవిర్భావం, పెట్టుబడిదారీ ఎదాన శాశ్వత సంక్షోభం, గుత్త పెట్టుబడిదారీ విధానం, ప్రభుత్వ గుత్తపెట్టుబడిదారీ విధానం మొదలైన అనేక పరిణామాల ఫలితంగా ప్రపంచపెట్టుబడిదారీ వ్యవస్థ అవిటి కాళ్ళ మహారాక్షసినిపలె లోలోపలకుళ్ళుతూనే, పైకి మాత్రం భీకరంగా నేటికీ కనిపిస్తుంది.

ఈ శాస్త్రీయ పరిశీలన అంతా ఈగ్రంథంలో సవివరంగా ఉంది

అమెరికా, పశ్చిమజర్మనీ, బ్రిటన్, ఫ్రాన్సువంటి దేశాలలో ప్రబలమౌతున్న ప్రభుత్వ గుత్త పెట్టుబడిదారీ విధాన స్వభావాన్ని గురించి ఈ గ్రంథంలో ఇలా వుంది :

"ప్రభుత్వ గుత్త పెట్టుబడిదారీ విధానం పెట్టుబడిదారీవర్గ విభజనను తీవ్రతరంచేస్తుంది. చీలికలు తెచ్చే పర్యంతం ఆ విభజనను పెంచుతోంది ఒకవైపు సర్వాధికారం గల గుత్త పెట్టుబడిదార్లు మరొకవైపు ఈ వర్గంలోనే అధిక సంఖ్యాకులైన చిన్న పెట్టుబడిదారులు, మధ్యరకపు పెట్టుబడిదారులు ఉన్నారు. పెట్టుబడిదార్ల గుత్తాధిపత్యపు సామాజిక పునాది అంతకంతకు సంకుచితమౌతోంది."

(పేజీ 177)

కనుకనే, సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ఇటీవల ఆమోదించిన కార్యక్రమం ఇలా వివరించింది.

ప్రభుత్వ గుత్త పెట్టుబడిదారీ విధాన గతి తర్కం ఎలాంటిదంటే, పెట్టుబడిదారీ విధానాన్ని అది నిలబెట్టివుంచటానికి బదులు ఆ విధానంలోని వైరుధ్యాలను తీవ్రతరం చేస్తుంది దాని పునాదుల్ని విచ్ఛిన్నం చేస్తుంది.

(పేజీ 182.)

శాస్త్రీయ సోషలిస్టు సిద్ధాంతాన్ని తెలుసుకోగోరే ప్రతి ఒక్కరూ అధ్యయనం చేయవలసిన గ్రంథాలలో ఇది ఒక్కటి మార్క్సిస్టు లెనినిస్టుమూలసూత్రాల పేరుతో మాస్కో విదేశ ప్రచురణాలయం వారిచే ప్రచురితమైన గ్రంథంలో ఇది మూడో భాగం.

అనువాదం సరళంగా ఉంది. గ్రంథాంతంలో వివరణలున్నాయి

కూనలమ్మ పదాలు

రచన ఆరుద్ర
వెల 1—0—0
జ్యోతిబుక్స్, విజయవాడ-2

పదసాహిత్యంఅతి ప్రాచీనం సామాన్యులను సైతం తేలికగా ఆకట్టే ఆ నోట, ఆ నోట, పాటల రూపంలో ప్రచారం కాగల వ్యయం చలిత శక్తి పద సాహిత్యానికున్నది

అట్టి పద సాహిత్యంలో కూనలమ్మ పదాలు కొన్ని ఈ పేరుతో ఉన్న ప్రాచీన పదాలు చాల కొద్దిగా మాత్రమే లభ్యమవుతున్నాయి కూనలమ్మ మకుటంతో ఎవరో ప్రాచీన కవులు వ్రాసిన పదాలు.

ఛందో రీతుల విన్యాసంలో సిద్ధహస్తుడైన ఆధునిక కవి శ్రీ ఆరుద్ర, ఈ ప్రాచీన రూపంలో, ఆధునిక వస్తువుతో నూటికి పైగా పదాలను వ్రాసి, జ్యోతి మాస పత్రికలో ప్రచురిస్తూ వచ్చారు. అవే గ్రంథ రూపం ధరించాయి మచ్చుకు.

'కసినిపెంచే మతము
కనులుగప్పే గతము
కాదు మన అభిమతము
ఓ కూనలమ్మా—'
'కులము నిచ్చెన నెక్క
జనము క్రిందికితొక్క
దివికి చేరును నక్క'

ఇట్టి పదాలు కొద్దిమాత్రమే.

హెచ్చుపదాలు సరదాకు కాలక్షేపానికి మాత్రమే ఉపయోగ పడతాయి.

వస్తుసేకరణ విషయంలో రచయిత తగినంతశ్రద్ధ వహించినట్లు కనపడదు.

బాపుచిత్రాలు ఈ గ్రంథానికొక ప్రత్యేక ఆకర్షణ.

—బలరామమూర్తి

సిద్ధిపేటతాలూకా మన్‌గోల్ పంచాయతీ అధ్యక్షురాలు శ్రీమతి జహిరా నాయకత్వాన స్త్రీలు సత్యాగ్రహం జరిపిన దృశ్యం

కార్మికవర్గ పార్టీని చీల్చే చైనా ధోరణుల ఖండన

అమెరికా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి గస్‌హాల్ ప్రకటన

హాంగ్‌కీ (ఎర్రజెండా) సంపాదకీయంగా ఇటీవల చైనా నాయకత్వ ప్రకటన ఒకటి వెలువడింది. అమెరికా కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి గస్‌హాల్ ఆ ప్రకటనను ఖండించుతూ ఫిబ్రవరి 7వ తేదీన ఒక ప్రకటన చేశారు అందులో గస్‌హాల్ ఇలా అన్నారు.

తమ సిద్ధాంత పత్రికైన హాంగ్‌కీ (ఎర్రజెండా)లో చైనా కమ్యూనిస్టుపార్టీ సంపాదకీయంగా ప్రచురించిన ప్రకటనను వివరంగా అధ్యయనం చేసి సమాధానం ఇవ్వవలసి యుంటుంది అయితే వెంటనే సమాధానం ఇవ్వవలసిన అంశం ఒకటి వుంది.

కార్మికవర్గాన్ని, దాని సంఘాలను చీల్చడం అవసరమనీ, వాంఛనీయమైన విషయమనీ సమర్థింప జూసుకొనే రాజకీయ, తాత్విక సిద్ధాంతాన్ని ఈ ప్రకటన మనముందుంచుతోంది. కమ్యూనిస్టు పార్టీలను చీల్చడానికి ఉద్దేశించబడిన బాధ్యతారహితమైన, చీలికలు కల్గించే విధ్వంసక కార్యకలాపాలను అనైక్యతే లక్ష్యంగా అందుకోసం కృషిచేసే కార్యకలాపాలను ఆకాశానికెత్తే సిద్ధాంతం అది.

ఈ క్రింది ప్రకటనలను పై విధంగా తప్ప మరోవిధంగా భాష్యీకరించడానికి మార్గం లేదు. వారి ప్రకటనల్లో ఇలా వుంది:

మొదటిది : "అన్నిటిలాగానే, అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమం రెండుగా చీల్చబడే అవకాశం ఉన్నదని అది (అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం) తెలియజేస్తోంది. శ్రామికవర్గానికి, బూర్జువాకు మధ్య వర్గపోరాటం తప్పనిసరిగా కమ్యూనిస్టు అనుయాయులలో ప్రతిబింబించింది."

మరొకటి : "ఐక్యత, పోరాటం, లేక చీలికలు సైతం నూతన ప్రాతిపదిక పై నూతన ఐక్యత – అంతర్జాతీయ కార్మికవర్గ ఉద్యమ అభివృద్ధియొక్క గతిశాస్త్రాలు."

కార్మికవర్గ అనుయాయులను చీల్చడాన్ని సమర్థించే సిద్ధాంతం ఎన్నడూ కార్మికవర్గ ప్రయోజనాలకు అనుగుణమైందికాదు. ఇది ప్రపంచశాంతిపోరాటానికి హానికరం, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటానికి, వలసదేశాల విముక్తికై సాగించే పోరాటానికి అపాయకరం. ప్రజాతంత్రం, సోషలిజాలకై సాగించే పోరాటానికి ఇది ప్రతిబంధకం కల్గించుతుంది.

ప్రకృతిలోని చీలికద్వారానే అభివృద్ధి క్రమాలు జరుగుతున్నాయని విజ్ఞప్తి చేస్తూ కార్మికవర్గ ఉద్యమాన్ని చీల్చడానికి ఒక వాదనగా తీసుకురావడం యాంత్రికధోరణి. అంతా ద్వైవేద్య అనే ధోరణియే. సామాజికాభివృద్ధిలో చైతన్య మానవాంశాన్ని, దాని ప్రభావాన్ని ఈ ధోరణి లెక్కగట్టడం లేదు

కార్మికవర్గ అనుయాయుల్లో పోరాటం ఉండేమాట నిజమే. అయితే అది కార్మికులను చీల్చి ఒకరిపై ఒకరిని ఉసికొల్పే పెట్టుబడిదారీ సిద్ధాంతానికి వ్యతిరేకమైనది. ఈ ప్రభావానికి వ్యతిరేకంగా పోరాడే పద్ధతి కార్మికవర్గ ఐక్యతకై పోరాడటమూ ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా ఉమ్మడి పోరాటం సాగించడమూ

కార్మికవర్గాన్ని కావాలని చీల్చడం ద్వారా దానిని ఎదుర్కోలేము అనైక్యత, చీలికలను ప్రబోధించేఆసిద్ధాంతం కొత్తదిగానీ, మౌలికంగానీ కాదు విధ్వంసక చర్యలకు ముసుగుగా ఎల్లప్పుడూ పనిచేస్తూ తరతరాలుగా కమ్యూనిస్టు వ్యతిరేక చీలికముఠాలు అనేకవిధాల అమలుపరుస్తూ వచ్చినదే.

'శాంతియుత సహజీవనం'. 'శాంతియుత

(మిగతా 4 వ పేజీలో)

ప్రభ
ప్లాస్టిక్ పెన్సు
తయారుచేయువారు ;
ప్రసాద్ పెన్ వర్క్సు
తెనాలి-1 A P)

మల్టి కాంప్లెక్స్
ఆయుర్వేద ఇంజక్షన్
నరముల బలహీనతకు, అనేకరకములైన విటమినులు లోపమువలన కలుగు బాధలకు రామబాణము. 10 మి. లి. వయలు రు 3-50. పోస్టేజి రు. 1-20
ఇండియన్ మెడిసన్ హౌస్
విజయవాడ 2

నారసింహలేహ్యం
బంగారు చేరినది మేహము, నిశ్శక్తి నిస్సత్తువను హరించి వీర్యవృద్ధిని, బలమును, రక్తవృద్ధినికలిగించును 20కు డబ్బీ రు.6-6-0
రోజాపుష్ప లేహ్యము
అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి దక్కగా విరేచనమును, జీర్ణశక్తి కలిగించును 15 కు డబ్బీ రు. 1-4-0, పోస్టేజి రు 1-1-0 మా క్యాటలాగు, క్యాలండరు ఉచితం. వి.సి.వి. అండ్ కో., ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా



ఆరోగ్యాభివృద్ధికై తీసుకోవలసిన తక్షణ కర్తవ్యము
పనితో మీరు అలసిపోవటం...పనిచేయుటానికి తగినశక్తి పొందలేక పోవటం లేక జబ్బులలో బాధపడటం...లేక ఒకవేళ ఆహారంమీద ఇష్టంలేక పోవటం లేక మీరు తీసుకున్న ఆహారాన్ని సక్రమంగా జీర్ణంచేసుకోలేక పోవటం.
ఈపరిస్థితులలో మీరుగనుక రెండు చెంచాల మృతసంజీవనితో బాటుగా రెండు చెంచాల మహాద్రాక్షారిష్ట (6 సంవత్సరాల నాటిది) కలిపి సేవించిన యెడల మీ ఆరోగ్యం అతిత్వరితంగా అభివృద్ధి చెందును.
మృత సంజీవని
మహా ద్రాక్షారిష్ట
(6 సంవత్సరముల నాటిది)
సాధనా ఔషధాలయ–ఢక్కా
36 సాధనా ఔషధాలయ రోడ్
సాధనానగర్, కలకత్తా - 48
అధ్యక్ష డా॥ జోగేశ్ చంద్రఘోష్
ఎమ్. ఎ. ఆయుర్వేదశాస్త్రి,
ఎఫ్. సి. యస్ (లండన్) కలకత్తా కేంద్రము : డా॥ నరేశ్ చంద్రఘోష్
ఎమ్. సి. యస్ (అమెరికా) భాగల్పూర్ [illegible] (కాలిఫోర్నియా) ఆయుర్వేదాచార్య
కాలేజీ మాజీ రసాయన శాస్త్రజ్ఞు

జూపిటర్సువారి 'మర్మయోగి'లో కృష్ణకుమారి, రామారావు

"మర్మయోగి"

క్రొత్తసంవత్సరంలో విడుదలైన స్టంటు చిత్రం జూపిటర్‌వారి "మర్మయోగి" రామారావు కాంతారావు కత్తియుద్ధాలు, గొలుసు టివిటీ యుద్ధాలు ముఖ్యంగా రామారావు కత్తియుద్ధాలు హెచ్చుగా వున్న ఈ చిత్రాన్ని ఈస్టిండియావారు ఫిబ్రవరి 21 వ తేదీ ఉదయం విజయవాడ జైహింద్ థియేటర్‌లో పత్రికల వారికి ప్రివ్యూ యిచ్చారు.

మహేంద్రగిరి రాజు (గుమ్మడి) చంచల (లీలావతి) అనే నర్తకి వలలో కాలుజారి చిక్కుకుంటాడు. దాంతో ఆతడూ, ఆతని ఇద్దరు కుమారులు అంతా ఆపదపాలయ్యారు. రాజ్యమూ కోల్పోయారు. తల్లిలేని ఆ యిద్దరు కుమారులు చెరొక మార్గం అయ్యారు.

రాజును నదిలో త్రోసి హత్య చేయించా ననుకొంటున్న చంచల, ఈమాయోపాయంలో తోడునీడగావున్న భుజంగం (లంకసత్యం) ఆనేవాణ్ణి కూడ హతమార్చిన చంచల, తనికిక ఏ అడ్డూలేదనుకొంటుంది,

కాని, ఎలాగో బ్రతికి బయటపడిన రాజు ఇరవయ్యేళ్ళ తర్వాత తన చిన్న కొడుకు భాస్కర్ (కాంతారావు) ను చంచలవద్ద చేర్చి సేనాధిపతిత్వం యిప్పించాడు. తాను రాజగురువుగా అక్కడే వుంటూ 'మర్మయోగి'గా తగిన సమయం కొరకు వేచియుంటాడు.

పెద్దకొడుకు ప్రభాకర్ (రామారావు) ప్రజాకంటకమైన రాణి పరిపాలనను తీవ్రంగా ప్రతిఘటించి ప్రభుత్వంచే దోపిడి దొంగగా ప్రకటించబడతాడు

మహారాజు నదవదినట్లు అసమ్మతిగా సేనాపతిత్వాన్ని వదులుకొన్న పురుషోత్తం కుమార్తె ప్రభావతి (కృష్ణకుమారి) కూడా రాజగురువు మూలంగా రాణివాసంలోనే పెరిగింది. ప్రభాకర్‌ను పట్టి తేవటానికి గూఢచారిణిగా వెళ్ళిన ప్రభావతి ప్రభాకర్‌ను ప్రేమిస్తుంది.

కడకు రాణి చంచల మాయోపాయాలన్నీ విఫలమై మరణిస్తుంది తమతండ్రితో అన్నదములు భాస్కర్ ప్రభాకర్‌లు కలుస్తారు. ప్రభావతీ ప్రభాకర్‌ల వివాహం జరుగుతుంది.

సరళస్పష్టిగా వున్న ఆత్రేయ గేయ సాహిత్యం పాటలు లీల, జమునారాణి, ఘంటసాల కంఠంలో శ్రావ్యంగా వినిపించాయి, ముఖ్యంగా 'నవ్వుల నదిలో పువ్వుల పడవ కదిలే' "చోద్యం చూశావా ఓ చుక్కలం పెలరాజా" "రావాలి రావాలి రమ్మంటే రావాలి" అనే పాటలు "కడగంటి చూపుతో కవ్వించి కవ్వించి" అనే సీస పద్యమూ వినసొంపుగా వున్నాయి.

కథానాయకుని వేషం శివాజీని పోలియుండటంవల్ల ఇది శివాజీకి చెందిన కథేమో ననుకొనే వీలుంది కాని ఆదేమీకాదు. అది కేవలం వేషం మాత్రమే.

రామారావు కాంతారావు, కృష్ణకుమారి, కన్నడనటి లీలావతి తమ తమ పాత్రలను యథోచితంగా నిర్వహించారు.

నిర్మాణం : జూపిటర్ పిక్చర్సు
దర్శకత్వం బి. ఏ సుబ్బారావు
కథ : జూపిటర్ పిక్చర్సు
మాటలు ముద్దుకృష్ణ
పాటలు ఆత్రేయ, కొసరాజు
సంగీతం ఘంటసాల
కళ వాలి
నృత్యం వి. జె శర్మ
ఛాయ పి. దత్
నేపథ్యం ఘంటసాల, సుశీల, లీల, జమునారాణి, కోమల, సరోజిని, విజయలక్ష్మి.
విడుదల : ఈస్టిండియా
నటీనటులు ఎన్. టి రామారావు, కృష్ణకుమారి, కాంతారావు, లీలావతి, మీనావతి, గుమ్మడి, బాలకృష్ణ, లంకసత్యం, చదలవాడ, ఏ. వి. సుబ్బారావు (జూ) మొదలగువారు.

మార్చిలో రానున్న 'కలవారికోడలు'

ఈనెల 20, 21 తేదీలలో జరిగిన షూటింగ్‌తో రఘురాం ఫిలిమ్సువారి 'కలవారి కోడలు' చిత్రం పూర్తి అయింది. ఇందులో రామారావు, కృష్ణకుమారి, గీతాంజలి, గిరిజ, సూర్యకాంతం, హేమలత, రమణారెడ్డి, చలం, ప్రభాకరరెడ్డి, పద్మనాథం మొదలగు వారు నటించారు. మాటలు చిరంజీవి, పాటలు చిరంజీవి, ఆత్రేయ, నారాయణరెడ్డి కొసరాజు రాఘవయ్యచౌదరి, సంగీతం చలపతిరావు, కళ - వి. ఎస్ కృష్ణ ఛాయ యం. జి సింగ్ నృత్యం వెంపటి సత్యం, అసోసియేట్ ప్రొడ్యూసర్ అట్లూరి పూర్ణచంద్రరావు దర్శకుడు కె హేమాంబరధరరావు

రఘురాం ఫిలిమ్సువారి 'కలవారికోడలు'లో రామారావు, గిరిజ

ఆంధ్రప్రదేశ్ తృతీయ సినిమాప్రేక్షక మహాసభలు

ఆంధ్రప్రదేశ్ తృతీయ సినిమా ప్రేక్షక మహాసభలు 1964 ఫిబ్రవరి 22, 23, 24 తేదీలలో తణుకులో జరుగుతాయి.

శ్రీ బందా కనకలింగేశ్వరరావు(ఆలిండియా రేడియో నాటక ప్రయోక్త - విజయవాడ) గారు మహాసభలకు అధ్యక్షత వహిస్తారు.

కార్యదర్శి నివేదికను శ్రీ తుర్లపాటి కుటుంబరావుగారు సమర్పిస్తారు.

ఈ సందర్భంగా గత సంక్రాంతి నాడు అసోసియేషన్ జరిపిన ఫిలిం బ్యాలెట్‌లో ఎన్నికయిన నటీనటుల, సాంకేతిక నిపుణులకు సన్మానం కూడ జరుగుతుంది

హైదరాబాదులో సావిత్రికి సన్మానయత్నం

ఆంధ్ర, తమిళ, హిందీచిత్రసీమలో నటించి తారాపథాన్ని అందుకొన్న కళారాధకురాలు శ్రీమతి సావిత్రిని హైదరాబాద్ నగరంలో మార్చి 9 వ తేదీ సోమవారంనాడు బర్కత్ పురాలోని ఆంధ్రయువతీ మండలి హాలులో సన్మానించడానికి మహిళాలోకం నిశ్చయించింది.

ఆర్. ఆర్. పిక్చర్సు

'మంచి-చెడూ' చిత్రాన్ని నిర్మించిన ఆర్ ఆర్ పిక్చర్సువారు, తాము తమిళంలో లోగడ నిర్మించిన 'పెరియ ఇడత్తుపెణ్' చిత్రాన్ని అనుసరించి తెలుగులో చిత్ర నిర్మాణం ప్రారంభించారు గత డిసెంబరులో దీని షూటింగు మొదలయింది రామారావు, కృష్ణకుమారి, నాగభూషణం, వాసంతి ముఖ్య పాత్రలను ధరిస్తున్నారు. మాటలు ఆత్రేయ, పాటలు దాశరథి, ఆత్రేయ సంగీతం: విశ్వనాథన్, రామమూర్తి ఛాయ రహమాన్ దర్శకుడు బి ఎస్ మూర్తి విడుదల : విజయ



ఇటీవల శ్రీ ఛాయాచిత్ర అనే నూతన చిత్రనిర్మాణసంస్థ ప్రారంభ సందర్భంలో ప్రఖ్యాత సంగీతదర్శకులు శ్రీ సాలూరు రాజేశ్వరరావుగారికి మరొక సంగీతదర్శకులు శ్రీ టి. చలపతిరావుగారు గౌరవపురస్సరంగా శాలువను సమర్పిస్తున్నారు.

సినిమా

ఉత్తమ చలన చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు

1963 లో ఉత్తమ చలన చిత్రాలకు ప్రభుత్వ బహుమతులు ఇచ్చే నిమిత్తం నిర్వహించబడే పోటీకి 123 చలన చిత్రాలు 4 చిన్న చలన చిత్రాలు వచ్చాయి పోటీకి వచ్చిన కథాత్మక చలన చిత్రాలలో ఒక ఒడియా చలన చిత్రం కుటుంబ నియంత్రణపై తీసిన ఉత్తమ చలన చిత్రాల పోటీకి స్వీకరించబడింది, పోటీకి వచ్చిన 70 కథాత్మక చలన చిత్రాలలో 17 హిందీ 8 మరాఠీ, 7 తెలుగు, 7 కన్నడం, 6 తమిళం. 4 మళయాళం, 2 అస్సామీ, 2 గుజరాతీ, 1 ఒరియా, 1 పంజాబు భాషలలో తీసిన చలన చిత్రాలు కొంకణి భాషలో తీసిన ఒకచలన చిత్రంకూడా ఈ యేడాది పోటీకి వచ్చింది మిగతా వాటిలో 40 డాక్యుమెంటరీ చిత్రాలు, 10విద్యా విషయక చలన చిత్రాలు, 3 బాలల చిత్రాలు ఉన్నాయి

డాక్యుమెంటరీ చిత్రాలలోనూ, విద్యా విషయక చిత్రాలలోనూ ఉత్తమ చిత్రాలను నిర్ణయించేందుకు నియమించబడిన సంఘాలూ, కథా చిత్రాలలో ఉత్తమమైన వాటిని నిర్ణయించేందుకు నియమితమైన ప్రాంతీయ సంఘం ప్రాథమిక నిర్ణయాలు చేసిన అనంతరం వాటిని కేంద్ర సంఘం పరిశీలించి అంతిమ నిర్ణయాలు చేస్తుంది.

ఆ కేంద్రసంఘానికి డా॥ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షులు ఆ సంఘంలో తొమ్మండుగురు అనధికార ప్రముఖులుంటారు. ప్రాంతీయ సంఘాల అధ్యక్షులు, డాక్యుమెంటరీ, విద్యా విషయక చిత్రాల బహుమతి నిర్ణాయక సంఘాల అధ్యక్షులూ సభ్యులుగా ఉంటారు

1964 ఏప్రిల్ 18 వ తేదీన న్యూఢిల్లీలో జరిగే ఒక ఉత్సవంలో రాష్ట్రపతి ఉత్తమ చలనచిత్ర నిర్మాతలకు బహుమతు లిస్తారు.

ఆంధ్రప్రదేశ్ ఫిలిం జర్నలిస్టుల యూనియన్

హైదరాబాద్‌లోని ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో ఫిబ్రవరి 10 వ తేదీన స్థానిక పత్రికలోని సినిమాశాఖ సంపాదకులు సమావేశమయ్యారు. వీరొక అడ్‌హాక్ కమిటీని ఎన్నుకొన్నారు మద్రాసులోని ఆంధ్ర ఫిలిం జర్నలిస్టుల అసోసియేషన్ (అఫ్జా) అధ్యక్షుడు శ్రీ ముగాపు రామన్ సమావేశాన్ని ప్రారంభించారు.

అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడుగా శ్రీ రామాచారి ('నటన') - కన్వీనర్‌గా శ్రీ శ్రీహరిరావు ('ఎలైట్') శ్రీ వి. ఎస్. ఆర్ ఆంజనేయశాస్త్రి ('గోలకొండ'), శ్రీ కె. ఎస్. సుబ్రహ్మణ్యం ('ఆంధ్రజనత'). శ్రీ వరదాచారి ('ఆంధ్రభూమి') గార్లు సభ్యులు.

హైదరాబాద్‌లో ఏర్పాటయ్యే ఫిలిం జర్నలిస్టుల ఈ కేంద్ర యూనియన్‌కు మద్రాసులోని అసోసియేషనూ, విజయవాడలోని ఫిలిం జర్నలిస్టులూ అనుబంధంగా వుండాలని ఉద్దేశించబడింది యూనియన్ త్వరలో రిజిష్టర్ చేస్తారని తెలుస్తున్నది.



"హమ్‌రాహి"లో జమున, రాజేంద్రకుమార్

హమ్ రాహి

తెలుగులో రాష్ట్రపతి రజత పతకాన్ని బహుమతిగా పొందిన ప్రసాద్ ఆర్ట్సు పిక్చర్సు వారి 'భార్యాభర్తలు' ను అనుసరించి ప్రసాద్ ప్రొడక్షన్సు వారు శ్రీ టి ప్రకాశరావు దర్శకత్వంలో 'హమ్‌రాహి' చిత్రాన్ని హిందీలో నిర్మించారు నాయిక పాత్రధారిణి జమున తప్ప మిగతావారంతా హిందీ నటులే

పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుమారుడు శేఖర్ (తెలుగులో ఆనంద్) రంగేళీ రాజాగా తిరుగుతూ శారద అనే పంతులమ్మను - ఆమెకు యిష్టంలేకున్నా - వివాహమాడటం, చాలకాలం ఎడమొఖం పెడముఖంగావున్న ఈ కాపురం శేఖర్‌లో కలిగిన పరివర్తనను శారద గుర్తించటంతో చక్కబడటం. ఈ మొదలయిన కథాక్రమమంతా తెలిసిందే.

శేఖర్‌గా రాజేంద్రకుమార్, శారదగా జమున, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నజీర్ హుస్సేన్, హేమలతగా శశికళ నటించారు. ఇంకా మహమూద్, శుభాఖోటే, ధూమల్, ఆగా లలితా పవార్ మొదలగువారు కూడా నటించారు

రెండు మూడు పాటలు శ్రావ్యంగా వున్నాయి సంగీతం : శంకర్ జై కిషన్

శ్రీ రేలంగికి సన్మానం

ప్రముఖ తెలుగుచిత్ర హాస్యనటుడు శ్రీ రేలంగి వెంకట్రామయ్యగారికి కాకినాడ నాటక సాహిత్య సమాఖ్యవారు ఫిబ్రవరి 13వ తేదీ సాయంత్రం స్థానిక సూర్యకళామందిరంలో సన్మానం చేశారు. సన్మానసభకు శ్రీ దంటు భాస్కరరావు ఎం ఎల్ ఎ అధ్యక్షత వహించారు. డా॥ వి ఎస్. రావు యండి స్వాగత వచనాలు పలికారు, శ్రీ రేలంగిని హాస్యనటచక్రవర్తి శ్రీగండికోట జోగినాథం గారు.గురువుగా ఆశీర్వదించి చిన్నప్రసంగం పలికారు కార్యక్రమం అనంతరం కుమారి వి వి రత్నకుమారి నృత్య ప్రదర్శన, శ్రీ ఎమ్ సూర్యనారాయణరాజుగారిచే బాగు బాగు నాటకంలోని ఒక ఘట్టము మోనోయాక్షన్ 'కథ కంచికి' అనునాటిక ప్రదర్శింపబడ్డాయి.

సోవియట్ చలన చిత్రోత్సవం

భారతదేశంలో సోవియట్ చలన చిత్రోత్సవం జరుగుతూంది ఫిబ్రవరి 7 నుండి 13 వరకు సోవియట్ ఫిల్ములను ఢిల్లీలో ప్రదర్శించారు

ఇప్పుడు 21 నుండి 27 వ తేదీ వరకు హైదరాబాదులో సోవియట్ ఫిలిములు ప్రదర్శింపబడతాయి కలకత్తా, మద్రాసు, బొంబాయిలలోకూడా ఆరు కథ చిత్రాలూ (ఇందులో మూడు వర్ణచిత్రాలు). ఏడు వార్తాచిత్రాలూ ఈ ఉత్సవంలో ప్రదర్శించ బడతాయి.

'లక్ష్మీనారాయణ'

కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, రాజశ్రీ, కాంతారావు, పద్మనాభం, నాగభూషణం అమర్‌నాథ్ మొదలగువారితో దేవీ చిత్రాలయ అనే నూతన చిత్ర నిర్మాణ సంస్థ "లక్ష్మీనారాయణ"అనే పౌరాణిక చిత్రాన్ని నిర్మించ నున్నది. మాటలు, పాటలు: రాజశ్రీ సంగీతం బాబూరావు.-ఛాయ: కె. సత్యనారాయణ, కళ, చలం, నృత్యం: వి జె శర్మ, దర్శకత్వం మానాపురం అప్పారావు వీరు త్వరలోనే సెట్సుపైకి వెళ్ళగలరట.

'ముళ్ల కిరీటం'

ఏసుక్రీస్తు చరిత్రను చిత్రించిన కోటి ఫిలింసవారి 'ముళ్ళకిరీటం' త్వరలో విడుదల కానున్నది ఇందులో ఎల్. విజయలక్ష్మి ముఖ్యపాత్రను ధరించింది మాటలు,పాటలు రాజశ్రీ, ఎర్మాత, సంగీత దర్శకుడు : దేవదాసు

హర్‌నాథ్‌కు సన్మానం

ఇటీవల తూర్పు గోదావరిజిల్లా కొమరిపాలెం పంచాయతీ నూతన భవనానికి జనవరి 26 న ప్రారంభోత్సవం జరిగిన సందర్భంలో సినీ నటులు శ్రీ హరనాథ్‌ను సన్మానించారు కడప పంచాయతీ అధ్యక్షులు శ్రీ రాజబాబు ఈ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ హరనాథ్ సన్మానానికి కృతజ్ఞత తెలియజేస్తూ యీ ప్రాంతంలో ఒక బహిరంగ నాటక కళామందిరాన్ని నిర్మించుకోవడానికి తను తనబృందంతో ఉచిత ప్రదర్శన లిచ్చి సహకరించగలనని వాగ్దానం చేశారు. శ్రీయుతులు పడాల రామారావు జి.బి శర్మ, డా॥ ధర్మారెడ్డి, మహర్షి సత్తిరాజు, యం మల్లికార్జునరెడ్డి, పి. రమణమూర్తి ప్రభృతులు పాల్గొన్నారు.

'ది గరల్స్' అనే సోవియట్ చిత్రంలో ఒక దృశ్యం ఈ చిత్రంలో కథానాయకి పాత్ర వహించిన నదేష్ఠా రుమ్యంత్సేవాకు, అర్జెంటైనా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో "ఉత్తమ నటి"గా బహుమతి లభించింది.



ఎస్ సి ఫిలిమ్సు 'దారాసింగ్'లో దారాసింగ్, నిషి

దారాసింగ్

ప్రఖ్యాత మల్లయోధుడు దారాసింగ్ కుస్తీలు, యుద్ధం నాట్యతార నిషి నృత్యాలు, 'దారాసింగ్' చిత్రంలో ముఖ్యమైన అంశాలు.

ఈ అంశాలను కొనిరావటానికిగాను అవసరమైనట్లుగా కథ నడుస్తుంది.

ఆ దేశపు మహారాజును చంపింది. యువరాజును కూడా బంధించి అతనిని కేవలం కీలుబొమ్మగా వుంచుకొని మహామంత్రి తానే రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొని ఏలుతుంటాడు అతని కుట్రలను ఎదుర్కొనటానికి హిమ్మత్ సింగ్ అనే రాజక్షత్రియుడు తన కుమార్తె మధుమతి (నిషి)ని రాజాస్థానంలో నర్తకిగా నియోగిస్తాడు.

ఈ సందర్భంగా మహామంత్రికి అతని దుష్పరిపాలనను ఎదిరించిన రైతుయువకుడు, యోధుడు దారాసింగ్ (దారాసింగ్)కూ అనేకసార్లు ఘర్షణలు జరుగుతాయి

ఇద్దరూ ఒకే ఆశయం కొరకు కృషి చేస్తున్నందుకు మధుమతీ దారాసింగ్‌ల మధ్య అదివరకే కుదిరిన పరిచయం అనురాగంగా మారుతుంది.

మహామంత్రి కుట్రలు, ఎత్తులు విఫలమయ్యాయి, యువరాజుకు, దారాసింగ్ చెల్లెలు లాజా (తబస్సుం)కు, దారాసింగ్ మధుమతులకు వివాహాలు జరిగాయి.

ట్రిక్ ఫొటోగ్రఫీ కుస్తీలను చూస్తూవుండే మనకు దారాసింగ్‌కు అతనితో సరితూగగలరనిపించే యోధునితో జరిగే కుస్తీ పోటీలు చాల ఉల్లాసం కలిగిస్తాయి. అటువంటివాటిలో ఏనుగుతోటి అతని పోరాటం ఒకటి.

నిషీ, దారాసింగ్‌తోపాటు యింకా తివారీ, జీవన్, పహిల్వాన్ సీతారామ్ లక్ష్మీనారాయణ్ (బరోడా), వసన్‌సింగ్ పహిల్వాన్, హర్బిక్ సింగ్ పహిల్వాన్, సౌదాగర్‌సింగ్ పహిల్వాన్‌లు కూడా యిందులో వస్తాదులుగా నటించారు

దీని దర్శకుడు : శ్రీ కేదార్ కపూర్. సంగీత దర్శకుడు హంసరాజ్ బాల్.

విడుదల : విక్టరీ ఫిలిమ్సు

'చిరకాల వాంఛ ఈడేరింది'

శ్రీ బి. ఎస్. రంగా మధుర స్మృతులు

"అమరశిల్పి జక్కన్న"ను నిర్మించిన శ్రీ బి యస్. రంగా, ఆ చిత్రాన్ని నిర్మించాలన్న తనచిరకాల వాంఛనెరవేరిన సందర్భంగాక్రింది విధంగాతన అభిప్రాయాలను, మధుర స్మృతులను ప్రకటిస్తున్నారు

"ముప్పదిఏండ్లకుముందు నేను అమెచ్యూర్ ఛాయాగ్రాహకుడుగావ విచేస్తున్నప్పుడు బెంగుళూరుకు 160 మైళ్ళు దూరంలోవున్న ప్రపంచ ప్రసిద్ధమైన బేలూరు, హళేబీడు దేవాలయాలను దర్శించే మహాభాగ్యం కలిగింది సుమారు 1000 సంవత్సరాల క్రితము అనగా క్రీ. శ. 1000 ప్రాంతంలో హోయసల రాజులు ఆదేవాలయాలను కట్టించారు. ఆదేవాలయాలు నన్ను ముగ్ధుణ్ని చేశాయి అప్పటి కళాసంస్కృతులు, ఆనాటికంటే వెయ్యేళ్ళు ముందున్నవన్న భావం నాలో కలిగించాయి

ఈనాటి ప్రసిద్ధ కళాకారుల శిల్పాలకంటే నవనవ భావాలతో, కల్పనతో మహోన్నతంగా ప్రకాశిస్తున్నవి. ఏనాటికైనా చిత్ర నిర్మాణం చేసే అవకాశం లభిస్తే దైవం చల్లగాచూచి నా జీవితంలో నేనొక చిత్ర పారిశ్రామికుణ్ణయితే, ఆ దేవాలయ శిల్పకళను చలన చిత్రంగా తీసి సర్వజనులకు ఆ సౌందర్యం ప్రదర్శించి తీరాలని అనుకున్నాను

ఆ శిల్పకళను లోకానికి ప్రదర్శించే అదృష్టం నాకు ఇప్పుడు కలిగింది రంగులచిత్రంగా తీద్దామని నిశ్చయించుకున్నాను అందుకు తగినట్లే అభినవ విశ్వకర్మ బిరుదాంకితులైన ఆ దేవాలయశిల్పి జక్కనాచార్యుల జీవిత ఇతిహాసం దొరికింది

అది కళాభిమానులైన శాంతలదేవి, విష్ణువర్ధన మహారాజుల స్వర్ణయుగం ముప్పదేండ్లుగా నన్నుఉవ్విళ్లూరిస్తున్న సంకల్పం సఫలమయ్యే సుముహూర్తం సమీపించింది

నటసామ్రాట్ శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారితో ప్రస్తావించి కథ సంగ్రహం చెప్పినప్పుడు వా రెంతో సంతోషించి సంపూర్ణ సహకారం యిస్తామని ప్రోత్సహించారు

ఈ చిత్రాన్ని ఉత్తమ చిత్రంగా నిర్మించడానికి వ్యయప్రయాసలను గమనించకుండా కృషిచేశాను ఏసీ రంగంలో ఆరితేరిన నటీనటుల సహకారం రచనలో, సంగీతంలో, కళా దర్శకత్వంలో ప్రసిద్ధులైన శ్రీ సముద్రాల, శ్రీ యస్ రాజేశ్వరరావు, శ్రీ ఏ. కె. శేఖర్ గారల సహకారం ఈ చిత్ర నిర్మాణంలో నాకు లభించింది శక్తి వంచనలేకుండా మేమంతా కృషిచేశాము కళాప్రియులు, సహృదయులు అయిన ప్రేక్షకులు మా ప్రయత్నం ఫలించినట్లు భావిస్తే మేము చరితార్థులమైనట్లే"

'అమర శిల్పి జక్కన్న'

(పూర్తి ఈస్టుమన్‌కలర్ చిత్రం)

విదేశీయులను కూడా ఆకర్షించిన మన భారత శిల్ప సంపద వెనుక అనేక గాథలు దాగి వున్నాయి ఆ గాథలు ఆనందాన్ని, ఆహ్లాదాన్ని కలిగివుండటమేకాక, విషాదం కూడా కలిగివున్నాయి అట్టి వానిలో 'అమరశిల్పి జక్కన్న' గాథకూడ ఒకటి.

అచేతనమైన శిలలను అపూర్వ శిల్పాలుగా మలచగల మహాశిల్పి మల్లన్న కుమారుడు జక్కన్న. జక్కన్న నల్లరాతి బొమ్మలకు ప్రాణంపోసి, నవరసాలు చిలికించగల శిల్పసామ్రాట్, బేలూరు, హళేబీడు దేవాలయాలను నిర్మించిన అమరశిల్పి ఆయన. ఇతని కుమారుడు ఢంకన్న. ఢంకన్న శిల్పకళనంతా ఉగ్గుపాలతోనే రంగరించుకొని, తండ్రిని మించిన ప్రముఖ శిల్పి అయ్యాడు ఈముగ్గురు శిల్పుల జీవిత సమ్మేళనమే యీ చిత్రము

"ఈ నల్లనిరాలలో యే కనులు దాగెనో జీవమున్న మనిషికన్న శిలలే నయమనిపించును" అన్న నారాయణ రెడ్డి గేయం జక్కన్న పాత్రధారి నాగేశ్వరరావు ద్వారా ఘంటసాల గాత్రంలో రాజేశ్వరరావు బాణీతో మీరు వింటారు.

'అమరశిల్పి జక్కన్న' చిత్రము మొట్టమొదటసారిగా తెలుగులో విడుదల కాబోతున్న పూర్తి ఈస్టుమన్‌కలర్ చిత్రంకూడా.

తనపై మరులుగొన్న రాజు గోపదేవుని ఆస్థాన నర్తకి పదవిని తిరస్కరించి, కఠిన పాషాణాలనుండి కమనీయ మూర్తులను సృష్టింపగల అమరశిల్పి జక్కన్ననే వరించి, పరిణయమాడిన మంజరికి మధ్యగల అనురాగగాథే యీ రంగుల చిత్రం

జక్కన్నగా నాగేశ్వరరావు, నాట్యతార మంజరిగా బి. సరోజాదేవి, మంజరితల్లిగా సూర్యకాంతం, రాజుగోపదేవుడుగా ఉదయకుమార్ హాస్యజంట సుందరం, గంగులుగా రేలంగి, గిరిజ, ఢంకన్నగా హరనాథ్, మల్లన్నగా నాగయ్య ప్రధాన భూమికలు నిర్వహించిన యీ చిత్రంలో యింకా ధూళిపాళ, ఎ వి సుబ్బారావు, పుష్పవల్లి, శకుంతల రాజశ్రీ (గెస్టు) మొదలగువారు నటించారు, నిర్మాత, దర్శకుడు, ఛాయాగ్రాహ దర్శకుడు, శ్రీ బి యస్ రంగా, సంగీతం శ్రీ యస్ రాజేశ్వరరావు

ఇది నవయుగ వారిచే మార్చి మొదటి వారంలో విడుదలకానున్నది

రాజకుమార్, బీనారాయ్, రహమాన్, కిశోర్‌సాహూ, బిబిరాణా, ముంతాజ్, ఫిరోజ్ ఖాన్ మొదలగు వారితో నవరంగ్ ఫిలిమ్సువారు "జహామిరేద శ్రీ ఆకాశ్" చిత్రం ఇన్‌డోర్ షూటింగ్ ముగిసింది ఇక ఔట్‌డోర్ షూటింగ్ వుంది కిశోర్‌సాహూ దీనికిదర్శకులు పాటలు రాజేంద్రకిషన్, సంగీతం: మదన్ మోహన్.

• • •

బొంబాయిలో సంగీత, నృత్య, నాటకాభివృద్ధి లక్ష్యంగా ఏర్పడిన సంస్థ 'సూచిక' జనవరి 31 న ప్రఖ్యాత తెలుగుతార జమునను సన్మానించింది. ఇంకా చాల సంస్కృతీ సంస్థలు జమునను సన్మానించాయి

బొంబాయిలోని ఆంధ్ర ఔత్సాహిక కళాకారులు 'పార్వతీ కల్యాణం' 'అర్ధనారీశ్వరి' అనే గేయ నృత్య నాటికల్లో కొంత భాగాన్ని ప్రదర్శించారు.

నయావలస విధానం

[3 వ పేజీ తరువాయి]

మాత్రమూ కారణం కారని స్పష్టంగా ప్రకటించాయి

ఇదే సమయంలో పశ్చిమదేశాలలో బయలుదేరిన ఒక ప్రచారం ముఖ్యంగా గమనించదగినది. ఆఫ్రికా ప్రజలు రాజకీయంగా ఇంకా పరిపక్వం పొందలేదనీ, వారికి తొందరపడి స్వాతంత్ర్యం ఇవ్వడం జరిగిందన్నది ఈ ప్రచారం ఆఫ్రికా దేశాలకు స్వాతంత్ర్యం ఇవ్వడంలో బ్రిటిష్‌వారూ, ఆ స్వాతంత్ర్యాన్ని స్వీకరించడంలో ఆఫ్రికా రాజకీయనాయకులూ తొందరపడ్డారని 'న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్" అనే అమెరికా పత్రిక వ్యాఖ్యానించింది

తూర్పాఫ్రికా ఘటనలు నయా వలస విధానానికి మరొక ప్రబల నిదర్శనమనేది దీనినిబట్టి స్పష్టం. బ్రిటన్‌కీ, తూర్పు ఆఫ్రికా దేశాలకూ ప్రాంతీయ భద్రత ఒప్పందం జరగాలనీ మొత్తం బ్రిటిష్ కామన్వెల్తు రక్షణకు ప్రత్యేక సైనికబలాలను ఏర్పాటు చేయాలనే వాదనలు బ్రిటిష్ పార్లమెంటులో అప్పుడే వినబడ నారంభించాయి. వివిధ ప్రాంతాల్లో కామన్వెల్తు దేశాలలో 'సమిష్టి రక్షణ ఏర్పాట్లకు' బ్రిటన్ స్వాగతమిస్తుందని అధికార ప్రకటనకూడా వెలువడింది.

ఇదంతా ఒక్క తూర్పు ఆఫ్రికాకు మాత్రమే కాకుండా ఆఫ్రికా ఖండానికంతటికీ చాలప్రమాదకర పరిణామ మనేది సుస్పష్టం 1960 లో కాంగోలో జరిగిన ఘటనలను తూర్పాఫ్రికా సంఘటనలు జ్ఞాపకం చేస్తున్నాయి. అక్కడ కూడా జీతాలసమస్యపై స్థానిక సైనికులలో అలజడి బయలుదేరినమీదట శాంతి భద్రతల రక్షణకోసం అంటూ విదేశసేనలు దిగాయి అక్కడి విషాదకర పరిణామాలు అందరికీ తెలిసినవే.

'టాస్' ప్రకటన ఇంకా ఇలా హెచ్చరిస్తూంది.

సామ్రాజ్యవాద ప్రమాదాన్ని సకాలంలో కనిపెట్టి, ఆ ప్రమాదాన్నెదుర్కొంటున్న దేశంలోని దేశభక్తియుత శక్తులన్నీ సంఘటితమై తక్కిన ఆఫ్రికా దేశాల [illegible] వాటికి ఉన్నట్లయితే, సామ్రాజ్యవాదులూ, వలసవాదులూ చివరకు పరాజయంపొందితీరుతారనే సత్యాన్ని ఆధునిక ఆఫ్రికాఖండ చరిత్ర చాటిచెబుతూంది అల్జీరియాలో కబిలియా ప్రాంతంలో ఇటీవల జరిగిన తిరుగుబాటును తుదముట్టించినది ఈవిధంగానే. అభివృద్ధివిరోధకుల తిరుగుబాటుకు వ్యతిరేకంగా అల్జీరియా ప్రభుత్వం ప్రజలందరినీ సమీకరించింది.

"1960 లో కాంగో వ్యవహారాలను పెడమార్గం పట్టించడంలో సామ్రాజ్యవాదులు కృతకృత్యులు కాగలిగితే, నేడు తూర్పాఫ్రికాలో అటువంటిది జరగకుండా నివారించగలశక్తి ఆఫ్రికా దేశాల ప్రజలకూ, ప్రభుత్వాలకూ ఉందని." 'టాస్' నొక్కిచెప్పింది 'ఆఫ్రికా దేశాల ఐక్యతా సంస్థ'ను ఇందుకొక నిదర్శనంగా పేర్కొంది,

సైప్రస్,తూర్పాఫ్రికా ఘటనలూ, ఇప్పుడు గబన్ ఘటనలూ నయావలస విధానపు నగ్న స్వరూపానికి ప్రతిబింబాలు. అన్నిరంగాల్లోనూ తమ కుతంత్రాలను ప్రతిఘటించడంలో ప్రముఖపాత్రను నిర్వహిస్తున్న నూతన స్వతంత్ర దేశాలను తిరిగి తమ చెప్పుచేతల కిందికి తెచ్చుకోడానికి సామ్రాజ్యవాదులు బాహాటంగా పూనుకొన్నారనేందుకు ఇవి ప్రబల నిదర్శనాలు.

కాని, ఈ దేశాలు నేడు నిస్సహాయులు కావు. 'టాస్' ప్రకటన నొక్కిచెప్పినట్లు, 'తమ భూభాగాలనుండి విదేశీ సేనలను పూర్తిగా నిష్క్రమించేలా చేయడానికీ ఆఫ్రికాలోని విదేశీ సైనిక స్థావరాల సంపూర్ణ నిర్మూలన కోసమూ,జాతీయస్వేచ్ఛాస్వాతంత్ర్యాలసంపూర్ణ విజయంకోసమూ తాము సాగించే న్యాయమైన పోరాటంలో సోవియట్ దేశమూ, సోవియట్ ప్రభుత్వమూ, స్వతంత్ర ఆఫ్రికా దేశాలకు సర్వదా అండదండగా ఉంటాయి."

ఒక్క సోవియట్ దేశమేకాదు. ప్రపంచ శాంతి కాముకశక్తు లన్నిటి అండా ఆఫ్రికా ప్రజలకు ఉంటుంది.

గ్రీసులో ఫాసిస్టుశక్తుల ఓటమి

గ్రీసులో జార్జియోస్ పపాండ్రో ప్రధానిగా, "యూనియన్ అఫ్ ది సెంటర్" పార్టీ మంత్రివర్గం కొత్తగా ఏర్పడింది. ఈ మంత్రివర్గంలో ఆ ఒక్క పార్టీవారే ఉన్నారు. ఈ నెల 16 వ తేదీని గ్రీసులో జరిగిన జనరల్ ఎన్నికల ఫలితమిది.

గత ఎనిమిదేళ్లుగా ఏకచ్ఛత్రాధిపత్యం వహించిన ఫాసిస్టు అనుకూల నేషనల్ రాడికల్ యూనియన్ పార్టీ కి ఈ ఎన్నికల్లో శృంగభంగ మయింది. ఈ పార్టీని తిరిగి అధికారంలోకి రానివ్వకూడదన్న పట్టుదలతో కృషిచేసిన ప్రజాతంత్ర శక్తులు విజయం సాధించాయి.

మూడుమాసాల క్రితం, నవంబరు మూడో తేదీని గ్రీసులో జనరల్ ఎన్నికలు జరిగాయి. అంతవరకు అధికారంలో ఉన్న నేషనల్ రాడికల్ యూనియన్" పార్టీ ఆ ఎన్నికల్లో కూడా ఓడిపోయింది, ఆ పార్టీ నాయకుడయిన కరమాన్లిస్ ప్రభుత్వం పడిపోయింది.

పార్లమెంటులోని మొత్తం మూడు వందల స్థానాల్లో 138 స్థానాలు పపాండ్రో నాయకత్వాన్నగల"యూనియన్ అఫ్ దిసెంటర్" పార్టీకి లభించాయి "నేషనల్ రాడికల్ యూనియన్" సభ్యులు ఇద్దరు ఆ తరువాత ఈ పార్టీలో చేరారు ఈవిధంగా అప్పటి పార్లమెంటులో యూనియన్ అఫ్ ది సెంటర్' పార్టీకి మొత్తం 140 స్థానాలు చేకూరాయి. అయితే "నేషనల్ రాడికల్ యూనియన్' పార్టీకి 130 స్థానాలున్నాయి.

అప్పుడుకూడా పపాండ్రో నాయకత్వాన కొత్త మంత్రివర్గం ఏర్పడింది.

అయితే పార్లమెంటులో పూర్తి మెజారిటీ తన 'యూనియన్ అఫ్ ది సెంటర్" పార్టీకి ఉంచేనే పరిపాలన సాగిస్తాననీ లేకపోతే రాజీనామా ఇస్తాననీ పపాండ్రో అప్పుడే ఒక ప్రకటన చేశారు.

డిసెంబరు 24 న ఈ మంత్రి వర్గంపై విశ్వాస ప్రకటన తీర్మానం 'వామపక్ష యునైటెడ్ డెమోక్రటిక పార్టీకి చెందిన 28 మంది ప్రతినిధుల,సహాయంతొ నెగ్గింది.

ఇది జరిగిన వెంటనే పపాండ్రో మంత్రివర్గం రాజీనామా నిచ్చింది. పార్లమెంటునురద్దు చేసి, కొత్తఎన్నికలు జరిపించ వలసిందిగా పపాండ్రో పాల్‌రాజుకి సలహా ఇచ్చారు.

కొత్త ఎన్నికలు జరిగితే, తనకు ఇంకా పెద్ద ఓటమి తప్పదని నేషనల్ రాడికల్ యూనియన్' పార్టీ నాయకత్వం గుర్తించింది అందుచేత కొత్త ఎన్నికలు జరక్కుండా చేయాలనీ, తమ పార్టీని కలుపుకొని ఒక మిశ్రమ మంత్రివర్గాన్ని తప్పనిసరిగా ఏర్పరచేలాగా 'యూనియన్ అఫ్ ది సెంటర్' పార్టీ చేత ఒప్పించాలనీ, ఆ పార్టీ నాయకత్వం సర్వశక్తులా కృషిచేసింది దేశంలోనిఅభివృద్ధి నిరోధక వర్గాలే కాకుండా, విదేశీ అభివృద్ధి నిరోధక వర్గాలు కూడా ఈ ప్రయత్నంలో పంతు కలిశాయి "నేషనల్ రాడికల్ యూనియన్" పార్టీతో కలిసి మిశ్రమ మంత్రివర్గ స్థాపనకు 'యూనియన్ అఫ్ ది సెంటర్' పార్టీచేత ఒప్పించడానికి రాజు పాల్ కూడా కొంతవరకు ప్రయత్నించారు.

ఈ వర్గాలు సైప్రస్ సమస్యను కూడా ఒక సాకుగా ఉపయోగించుకోడానికి ప్రయత్నించారు సైప్రస్ సమస్య ఇంత తీవ్రరూపం ధరించి ఉన్న సమయంలో పార్లమెంటు లేకుండా ఉండడం ఎలా అని, ప్రచారం జరిపారు.

అదే సమయంలో ఆర్థికంగా కూడా కల్లోల పరిస్థితిని తెచ్చిపెట్టజూచారు జాతీయ నాణెమయిన డ్రాక్మా విలువ పడిపోనున్నదనీ అందుచేత వాటి నిలవలను బంగారు సేనా నాణాల క్రిందికి మార్చుకోవలసిందనీ ప్రచారం సాగించారు. ధరలు కృత్రిమంగా పెరిగేలా కుట్రలు పన్నారు

అంతటితో ఆగలేదు కమ్యూనిస్టువ్యతిరేక ఉన్మాదాన్ని రెచ్చగొట్ట ప్రయత్నించారు. గూండాదళాలను ఏర్పాటుచేసి అల్లర్లకుపేర్పాట్లు చేశారు.

ఇంత చేసినా లాభం లేకపోయింది. "యూనియన్ అఫ్ ది సెంటర్" పార్టీ నాయకత్వం గట్టిగా నిలబడింది. గత్యంతరం లేక పార్లమెంటును రద్దుచేస్తూ రాజు జనవరి ఎనిమిదిని ఉత్తరువు జారీ చేశారు.

ఈ విషయంలో గ్రీసు కార్మికవర్గం ప్రముఖపాత్ర నిర్వహించింది. దేశంలో ప్రజాతంత్ర సంస్కరణలు జరగాలనీ, "నేషనల్ రాడికల్ యూనియన్" పార్టీ తిరిగి అధికారంలోకి రావడం తాము సహించమనీ, వారుస్పష్టం చేశారు. 'దేశ రాజకీయ సమస్యలకు ప్రజాతంత్ర వ్యతిరేక పరిష్కారాన్ని తెచ్చిపెట్టడానికి జరిగిన కుట్రలు ప్రజల తీవ్రప్రతిఘటన ఫలితంగా విఫలమయ్యాయి'అని వామపక్షయునైటెడ్ డెమోక్రటిక్ పార్టీ కార్యవర్గం ఆనాడు ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

కొత్త ఎన్నికల సందర్భంలో ప్రచారం ఆరంభం నుండి చాల తీవ్రస్థాయిలో సాగింది. అభివృద్ధి నిరోధక ఫాసిస్టు శక్తులకు మునుపటికన్న తీవ్రమయిన ఓటమి కలిగించాలనే పట్టుదలతో ప్రజాశక్తులు పనిచేశాయి. సాధ్యమయినంత వరకు ప్రజాతంత్ర వాదులను హింసించి చెదర గొట్టడానికి అభివృద్ధి నిరోధక శక్తులు కలిసి ప్రయత్నించాయి.

"దేశంలో ప్రజాస్వామిక ట్రేడ్ యూనియన్ హక్కులను పూర్తిగా నెలకొల్పాలి. రాజకీయ ఖైదీలనందరినీ విడుదల చేయాలి. ప్రజల జీవనస్థాయిని పెంచాలి. అన్నిదేశాలతోనూ మైత్రీవిధానాన్ని గ్రీసు అనుసరించాలి. బాల్కన్ రంగాన్ని అణ్వస్త్రరహిత శాంతిమండలంగా గుర్తింపజేసేందుకు గ్రీసు కృషి చేయాలన్న నినాదాలతో 'వామపక్ష యునైటెడ్ డెమోక్రటిక్‌పార్టీ' తన ఎన్నికల ప్రచారం సాగించింది.

బూర్జువా ప్రజాతంత్ర పార్టీ అయిన "యూనియన్ అఫ్ ది సెంటర్" పార్టీ నాయకత్వం, ఎన్నికల ప్రచారంలో ఈ పార్టీతో కలిసి వ్యవహరించేందుకు ఇష్టపడక పోవడం వల్ల కొంత ఇబ్బంది కలిగినా, ప్రజాతంత్ర శక్తుల పోరాటదీక్ష ఏమాత్రమూ కుంటుపడలేదు. ఫలితంగా, అభివృద్ధి నిరోధకశక్తులు మునుపటికన్నా తీవ్రపరాజయం పొందాయి, యూనియన్ అఫ్ ది సెంటర్" పార్టీకి 53 శాతం ఓట్లు పడ్డాయి, "నేషనల్ రాడికల్ యూనియన్" పార్టీకి 35 శాతం మాత్రమే పడ్డాయి పార్లమెంటులోని మొత్తం 300 స్థానాల్లో "యూనియన్ అఫ్ది సెంటర్‌పార్టీ'కి 170 స్థానాలు లభిస్తాయని లెక్క తేల్చారు. "యూనియన్ అఫ్ ది సెంటర్" తిరిగి కొత్త మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగలిగింది,

గ్రీసులో అభివృద్ధి నిరోధక శక్తుల ఈ ఓటమి, ఆ రంగంలో ముఖ్యమయిన ప్రభావాన్ని ప్రసరించగలదు ఆ రంగంలో సామ్రాజ్యవాదుల పన్నాగాలను కూడా ఇది మరికొంత దెబ్బతీయ గలదు

— తాపీ మోహనరావు

కుర్ద్ ప్రజల విజయం

తమ జాతీయ హక్కులకోసం దీర్ఘకాలంగా సాగిస్తూ వచ్చిన పోరాటంలో కుర్ద్ ప్రజలు విజయం సాధించారు. వారిపై సైనిక దాడులను విరమించుకొని, వారి హక్కులను గుర్తిస్తూ ఇరాక్ ప్రభుత్వం కొద్దిరోజుల కిందట ఒక ప్రకటన చేసింది.

బాగ్దాద్ రేడియో, టెలివిజన్‌ల ద్వారా ప్రసారమయిన ఆ ప్రకటనలో ఇలా ఉంది :

"దేశ ప్రయోజనాలకు అనుగుణంగానూ, మామూలు ప్రజాజీవితాన్ని తిరిగి ప్రారంభించడం విషయమై అధ్యక్షులు ఆరిఫ్ చేసిన ప్రతి

(మిగతా 5 వ పేజీలో)

దేశరక్షణ చట్టంక్రింద మెదక్ లో అరెస్టులు : వారంట్లు జారీ

అధికశిస్తు కట్టవద్దని నినాదాలు యిచ్చారనే కారణం చూపి పోలీసు అధికారుల చర్య

మెదక్, ఫిబ్రవరి 21

అధికపన్నులు కట్టవద్దని, నినాదాలు యిచ్చారనే సాకు చూపి దేశరక్షణ చట్టం క్రింద రాష్ట్రంలో తొలిసారిగా ఇక్కడ ఆరుగురిని పోలీసులు అరెస్టుచేసి జైలులో నిర్బంధించారు మొత్తం 13 మందిపై వారంట్లు జారీచేశారు

ఇందులో నిన్న సత్యాగ్రహంలో పాల్గొనటానికి వచ్చిన శ్రీ టి నరసింహులు కూడా ఉన్నారు మొన్న అరెస్టుచేసిన ఐదుగురినీ జిల్లా జైలులో నిర్బంధించారు శ్రీ టి నరసింహులును సబ్‌జైలులో రిమాండుచేశారు ఎఫ్ ఐ ఆర్ లేకుండా శ్రీరాగమయ్యను కూడ స్టు చేశారు. మొత్తం దేశరక్షణ చట్టం ద పోలీసులు 13 మందిపై వారంట్లు జారీ రు

దేశరక్షణ చట్టం 35 నిబంధనలో 1, 6 క్షన్ల క్రింద, 41 వ నిబంధనలో మరో డు సెక్షన్ల క్రింద సి ఆర్ పి సి 332 8 క్రింద ఈ వారంట్లు జారీచేయబడ్డాయి శ్రీ బి ఎస్ కృష్ణన్న, శ్రీ దస్తగిర్ లూకా కమ్యూనిస్టు కార్యదర్శి) శ్రీ కె రామకిషన్ మెదక్ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస్ నరసింహులు, శ్రీ ఆకుల నరసింహులు శ్రీ యమ్ పోచయ్యగార్లకు అరెస్టు వారంట్లు జారీచేశారు.

ఈ అరెస్టు వారంట్లు జారీ చేయడానికి ప్రధాన కారకులైన స్థానిక సబిన్‌స్పెక్టరు శ్రీ శాస్త్రిని ఇక్కడినుండి బదిలీచేయాలని కోరుతూ శ్రీ ఎస్. అగమయ్య నిరాహారదీక్ష పూనుతున్నారు.

సిద్దిపేట : నేడు మెదక్‌జిల్లా సిద్దిపేటలో 21 మంది, అందులో నలుగురు స్త్రీలు సత్యాగ్రహం చేశారు. దళానికి శ్రీ పి. గోపాలరెడ్డి నాయకత్వం వహించారు. వీరందరూ ఆర్. డి. వో ఆఫీసుముందు సత్యాగ్రహంచేశారు.

21 వ తేదీ సత్యాగ్రహం

[1 వ పేజీ తరువాయి]

పెద్ద ఊరేగింపు జరిగింది, ఇందులో తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ చింతపల్లి కృష్ణమూర్తి, పట్టణ కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ ధనరాజు, తాలూకావ్యవసాయకార్మికసంఘ నాయకులు శ్రీ వసంవర్ల సుబ్బారావుగార్లుకూడా పాల్గొన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా

తాడేపల్లి గూడెం తాడేపల్లి గూడెంలో 21 వ తేదీన అడవికొలను, నారాయణపురం గ్రామాల నుండి వచ్చిన 104 మంది నాల్గు దళాలుగా తాలూకా ఆఫీసువద్ద సత్యాగ్రహం చేసి అరెస్టయ్యారు ఈ దళాలకు గణపవరం బ్లాక్ కమ్యూనిస్టుపార్టీ శాఖ సహాయకార్యదర్శి శ్రీ వట్టికూటి మహాలక్ష్మి, మండల కాంగ్రెస్ సభ్యులు, శ్రీ నిమ్మల కేశవరావు, నారాయణపురం పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ వర్రి మల్లయ్య, మండలి కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ముసునూరి బాలరామన్న నాయకత్వం వహించారు. వీరందరూ గ్రామాల మీదుగా ప్రచారం చేసుకుంటూ వచ్చారు

చింతలపూడి చింతలపూడిలో 21 వ తేదీన 47 మంది నాల్గు గ్రామాలనుండి వచ్చి సత్యాగ్రహం చేశారు. శ్రీ గద్దే ఆచారి నాయకత్వం వహించారు. తాలూకాఆఫీసువరండాలో వీరు శాంతియుతంగా పికెటింగ్ సాగించుతూండగా అరెస్టు చేశారు సర్కిల్ ఇనస్పెక్టరు సత్యాగ్రహులను దొంగలంటూ నిందించారు

నర్సాపురం : నర్సాపురంలో నేడు పట్టణ కమ్యూనిస్టు కార్యదర్శి శ్రీ బొడ్డుపల్లి గోపాలరాజుగారి నాయకత్వాన ఆరుగురు మహిళలతో సహా 32 మంది సత్యాగ్రహంచేశారు ఇందులో ఆరుగురు పండితవిల్లూరునుండి వచ్చి పాల్గొన్నారు. తాలూకా ఆఫీసువద్ద సత్యాగ్రహం జరిగింది.

నర్సాపురం : నర్సాపురంలో 17, 18 తేదీలలో ఆచంట సత్యాగ్రహులు శ్రీ వెలిచేటి సత్యనారాయణగారి నాయకత్వమున యువజన దళం, శ్రీ తమ్మిన ఆదినారాయణగారి నాయకత్వమున తహసిల్దారు ఆఫీసు ఎదుట శాంతియుత సత్యాగ్రహము జరిగిరి

నర్సాపురంలో సత్యాగ్రహుల జట్టులో మల్లాడి ఎల్లయ్యగారు కూడా రెండవరోజున చేరిరి సత్యాగ్రహులు బ్యాండు వాయిద్యములతో పట్టణములోని ముఖ్యవీధులగుండా ఊరేగింపు జరిపి, ప్రభుత్వ కార్యాలయములకు చేరిరి అదనపు భూమిశిస్తు చట్టము రద్దు చేయాలని, బంజర్లు బీదలకు పంచి పట్టాలు యివ్వాలని నినాదములిచ్చారు.

తణుకు ఉండ్రాజవరం గ్రామానికి చెందిన 61 మంది సత్యాగ్రహులు నేడు శ్రీ జి సుబ్రహ్మణ్యం గారి నాయకత్వాన తణుకు తహసీల్ ఆఫీసుముందు సత్యాగ్రహం చేశారు. వీరితోపాటు ఎతివాడ నరసింహ మూర్తిగారి నాయకత్వాన 16 మంది సభ్యులుగల దళం కూడా సత్యాగ్రహంలో పాల్గొన్నది సాయంత్రం గాంధీపార్కులో బహిరంగసభ జరిగింది.

చిన్న నల్లపరాజు భాస్కరరావుగారి నాయకత్వాన 'సిద్ధాంతం' గ్రామ దళం మొత్తం 60 మంది పికెటింగ్ చేశారు. 20 వ తేదీన 'దువ్వ" గ్రామదళం జి నరసింహామూర్తిగారి నాయకత్వాన ఇక్కడ సత్యాగ్రహంలో పాల్గొన్నది.

ఇలపర్రు గ్రామ రైతులు సత్యాగ్రహ నిధికి రు 500/-లు, కాపవరంరైతులు రు 70/-లు బియ్యం, సత్యాగ్రహ శిబిరానికి పంపించారు

24 వ తేదీన శాసన సభ్యులు శ్రీ వంకా సత్యనారాయణగారు 60 మంది దళంతో సత్యాగ్రహం చేస్తారు.

ఏలూరు ఏలూరు పడమటివీధికి చెందిన యువకులు, సూరపగూడెం గ్రామంనుంచి వచ్చిన రైతు యువకులు కలసి 21 మంది జట్టుగా శ్రీ గోకా నరసింహారావు నాయకత్వాన తహసీలు ఆఫీసుముందు సత్యాగ్రహం చేశారు

ఉ॥ 9 గంటలకు ప్రారంభించి పట్టుదలతో క్రమశిక్షణతో సాగిన సత్యాగ్రహం వలన తాలూకా ఆఫీసులో పనులు నిలిచిపోయినాయి నినాదాలతో ఆఫీసు సిబ్బంది చెవులు హోరెత్తి పోతున్నాయని చెప్పడం జరిగింది

ఆఫీసునుంచి బయటకు వచ్చిన తహసీల్దార్ తిరిగి ఆఫీసులో ప్రవేశించలేక ప్రక్కనున్న పోలీసు స్టేషన్‌లోనే గంటలకొలదీ కూర్చుండిపోయారు

అంతేగాకుండా మధ్యలో ఒకటి, రెండు సార్లు తహసిల్దార్ ఆఫీసులో ప్రవేశించడానికి ప్రయత్నించి, వలయంలాగా చుట్టుకొన్న సత్యాగ్రహుల్నిచూచి వెనక్కు వెళ్ళిపోయారు.

2 గంటలకు సత్యాగ్రహులను అరెస్టు చేశారు ఉదయం 9 గంటలకే వచ్చిన ఈజట్టు భోజనాలు చేయాలని పట్టుబట్టారు. అన్నం పెట్టడానికి వీలులేదని పోలీసులునిరాకరించారు అయితే మమ్మల్ని వదిలేయండి అనేసరికి వదిలివేశారు, తిరిగి ఆకలితోనే దీక్షగా నినాదాలు ఇచ్చుకుంటూ సత్యాగ్రహం జరిపారు ఆఫీసులో పని జరగలేదు.

కృష్ణా జిల్లా

గన్నవరం : తేలప్రోలు, సీతారాంపురం గ్రామాలకుచెందిన 80 మంది సత్యాగ్రహులు శ్రీయుతులు గుంటక పుల్లారెడ్డి (తేలప్రోలు పంచాయతీ అధ్యక్షులు) ఈదుపల్లి జగన్నాధం (సీతారామపురం పంచాయతీ అధ్యక్షులు) ననగల విశ్వనాధం, కరణం సూరయ్యగార్ల నాయకత్వాన తాలూకా ఆఫీసుముందు సత్యాగ్రహం చేశారు వీరందరినీ మధ్యాహ్నం 2 గంటలకు అరెస్టు చేశారు.

నూజివీడు : నూజివీడులో నేడు 35 మంది రెండుదళాలుగాసత్యాగ్రహంచేశారు.వీరుతుక్కులూరు,అన్నవరం గ్రామాలవారు.తుక్కులూరు పంచాయతీ అధ్యక్షులు ప్రముఖ కాంగ్రెస్ వాదులు శ్రీ గోగినేని కామేశ్వరరావు, శ్రీ దేసినేని కోటీశ్వరరావుగార్లు దళాలకు నాయకత్వం వహించారు, అందరినీ అరెస్టు చేసి తరువాత విడుదలచేశారు అంతకుముందు జరిగిన ఊరేగింపునకు శ్రీ కామేశ్వరరావు అధ్వర్యం వహించారు,

నెల్లూరు జిల్లా

కందుకూరు కందుకూరులో నేడు 85 మంది రెండు దళాలుగా సత్యాగ్రహం చేశారు దళాలకు శ్రీ ఉప్పుటూరి వెంకటప్పయ్య, రావి చెంచయ్య డి వెంకటేశ్వర్లు నాయకత్వం వహించారు సింగరాయకొండ, పాకాల, కలికివాయి ఓలేటివారిపాలెం గ్రామాలవారు పాల్గొన్నారు మోటారు కార్మికసంఘ నాయకులు శ్రీ శంకరరెడ్డి కూడా పాల్గొన్నారు.

నెల్లూరు నెల్లూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీ టి రాయప్ప పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ తాళం కిష్టయ్యగారల నాయకత్వాన రెండుదళాలుగా నేడిక్కడ సత్యాగ్రహం జరుగుతున్నది మొత్తం 30 మంది వాలంటీర్లు సత్యాగ్రహం చేస్తున్నారు

సత్యాగ్రహులను కలెక్టర్ కార్యాలయం ఆవరణలోనికి ప్రవేశించకుండా పోలీసులు అడ్డగించారు.

ఆవరణ వెలుపల నిలిచిన ప్రజల మద్దేశించి శ్రీయుతులు పి రామకోటయ్య జి వెంకటరెడ్డి రెండు సత్యాగ్రహ దళాల నాయకులు ప్రసంగించారు

సత్యాగ్రహులు పురవీధుల్లో ఊరేగింపు జరిపారు.

ఖమ్మం జిల్లా

భద్రాచలం భద్రాచలంలో నేడు 21మంది సత్యాగ్రహం చేశారు. శ్రీ యర్రం ముత్తయ్య నాయకత్వం వహించారు పోలీసులు అందరినీ అరెస్టు చేశారు

నల్లగొండ, నల్లగొండలో 50 మంది సత్యాగ్రహులు శ్రీ బొర్గు అంజయ్య, శ్రీ వెలిజాల వీరయ్య (ఎడ్లూరు సర్పంచి) కలెక్టర్ కార్యాలయం వద్ద పికెటింగ్ చేశారు ఇంతవరకు ఇక్కడ 1062 మంది, గత 12 రోజులలో సత్యాగ్రహం చేశారు

సూర్యాపేట సూర్యాపేటలో 21 వ తేదీన 82 మంది బురకచర్ల మోతే మామిళ్ళగూడెం, తుమ్మలపల్లి మొదలైన గ్రామాలనుండి వచ్చి సత్యాగ్రహంచేశారు మూడు దళాలకు శ్రీ కె బాపిరెడ్డి, శ్రీ వెంకటరెడ్డి, శ్రీ పూసల సత్యంగార్లు నాయకత్వం వహించారు పోలీసులు దళ నాయకులను మాత్రమే గేటుదగ్గర పికెటింగు చేయనిచ్చారు మిగిలినవారిని 10 గజాలదూరంలో నిలబెట్టారు.

భువనగిరి జాకాంతి వీరప్ప నాయకత్వాన భువనగిరి తాలూకా కార్యాలయంముందు 21 వ తేదీన 32 మంది సత్యాగ్రహం చేశారు.

దేవరకొండ చింతపల్లి పంచాయతీ సమితి ఉపాధ్యక్షులు శ్రీ ఉప్పల లక్ష్మయ్యగారి నాయకత్వాన దేవరకొండ తహసీలు కార్యాలయం ముందు 57 మంది సత్యాగ్రహం చేస్తున్నారు

70 సంవత్సరాల వృద్ధుడు శ్రీ మల్లేపల్లి బాపయ్యగారి నాయకత్వాన 32 మంది నేడు ఇల్లెందు తాలూకా కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు సత్యాగ్రహులందరినీ అరెస్టు చేశారు. ఒక సత్యాగ్రహిని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బూటుకాళ్ళతో తన్నాడు

నర్సంపేట : శ్రీ కుసుమ పుల్లయ్య నాయకత్వాన 47 గురు నేడు నర్సంపేట తాలూకా కార్యాలయంముందు సత్యాగ్రహం జరిపారు సత్యాగ్రహులందరిని అరెస్టు చేశారు

అనంతపురంజిల్లా

కదిరి తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నిజాంఅలీ, కదిరి పంచాయతీ అధ్యక్షులు శ్రీ ఎస్ ఎ రవూఫ్, శ్రీ ఎస్. నరసింహారెడ్డి, శ్రీ కృష్ణమూర్తి నాయకత్వాన 20 వ తేదీన కదిరి తాలూకా కార్యాలయంముందు 300 మంది సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహులందరిని అరెస్టు చేశారు

అంతకుముందు 4 వేలమందితో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది.

పెనుకొండ : పెనుకొండ తాలూకా చల్లపల్లి నుండి వచ్చిన 76 మంది నేడు పెనుకొండ తాలూకా ఆఫీసువద్ద సత్యాగ్రహం చేశారు పోలీసులు అందరినీ అరెస్టుచేశారు, సత్యాగ్రహానికి ముందు ఊరేగింపు జరిగింది.

కళ్యాణదుర్గం : పంచాయతీ అధ్యక్షులు శ్రీ కె తిమ్మప్ప నాయకత్వాన, యగ్నపల్లి గ్రామంనుండి 50 మందివచ్చి నేడు కళ్యాణదుర్గంలో సత్యాగ్రహం చేశారు. భాన్నవానిపల్లె, మల్లియల్లి, ముదిగల్ గ్రామాలనుండి వాయిద్యాలతో వీరువూరేగింపుగావచ్చారు వీరందరిని అరెస్టుచేశారు.

గుంటూరు జిల్లా

వినుకొండతాలూకా కమ్యూనిస్టు నాయకుడు నాదెండ్ల అంజనేయులు,పంచాయతీఉపాధ్యక్షుడు శ్రీ అనుముల వెంకటేశ్వర్లు నాయకత్వాన 90 మంది సత్యాగ్రహులు నేడు వినుకొండ తాలూకా కార్యాలయంముందు సత్యాగ్రహం చేశారు.

అంతకుముందు పట్టణ ప్రధాన వీధులలో 500 మందితో ఊరేగింపు జరిగింది.

మంగళగిరిలో తాలూకా కార్యాలయం ముందు 5 దళాలుగా 80 మంది సత్యాగ్రహం చేశారు, శ్రీ కల్లం పుల్లారెడ్డి శ్రీ సింహాద్రి శివారెడ్డి, శ్రీ దోనే వెంకటేశ్వర్లు శ్రీ గుంటక సూరారెడ్డి శ్రీ రావూరి పుల్లయ్యగార్లు ఆ యా దళాలకు నాయకత్వం వహించారు,

చిలకలూరిపేటలో 7 కంపెనీలవద్ద 20 వ తేదీనుండి 7 గురు కార్మిక నాయకులు నిరహార వ్రతంప్రారంభించారు నిరహారవ్రతంచేస్తున్నవారు శ్రీ అంబటి అంజనేయులు, శ్రీ కొండూరి వెంకటేశ్వర్లు, శ్రీ దాసరి నాగయ్య, శ్రీ బత్తుల ముసలయ్య, శ్రీ గర్లపాటి రాధాకృష్ణమూర్తి, శ్రీ షేక్ జాన్‌సాహెబ్, శ్రీ సయ్యద్ అజీజ్

అవనిగడ్డ

తాడేపల్లి పంచాయితీ అధ్యక్షుడు శ్రీ సూరపనేని శేషగిరిరావు నాయకత్వాన 32 మంది నేడు అవనిగడ్డ తహసీలు కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు. వీరంతా కొడాలి కేంద్రానికి చెందినవారు,

పిఠాపురం

ప్రజాపార్టీ సభ్యుడు శ్రీ సుంకర వెంకన్న నాయకత్వాన 9 మంది నేడు పిఠాపురం తాలూకా కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు, వీరిలో కాంగ్రెసు, కమ్యూనిస్టు, ప్రజాపార్టీలకు చెందినవారున్నారు,

బందరు

బందరు ప్రాంతీయ అఖిలపక్ష కార్యాచరణ సమితి కార్యాలయంనుండి శ్రీ కొక్కిరిగడ్డ జయపాలుగారి నాయకత్వాన శ్రీ శీలం భీమయ్య, గోసి రాఘవులు, శీలం ఆదిశేషు, దుద్దుకూడి రాజారావుగార్లు అదనపు భూమిశిస్తు చట్టం రద్దుకావాలి బంజరు పేదలకు పంచాలి వగైరా నినాదాలతో తాలూకా ఆఫీసువద్ద సత్యాగ్రహం చేశారు.

బందరు తాలూకా కార్యాలయం వద్ద నిన్నకూడా సత్యాగ్రహం జరిగింది ఈ సత్యాగ్రహ దళానికి శ్రీ ఎర్రా త్రిపురపాణి నాయకత్వం వహించారు, ఈ దళంలో మొత్తం అయిదుగురు సభ్యులు ఉన్నారు

రామన్నపేట

మోత్కూరు గ్రామంనుండి 18 మంది శ్రీ లబ్బెట సోమయ్య నాయకత్వాన సుమారు 30 మైళ్ళు నడచివచ్చి నిన్న ఇచ్చట తాలూకా కార్యాలయంముందు సత్యాగ్రహం చేశారు అంతకుముందు శ్రీమతి కె సుశీల నాయకత్వాన ఊరేగింపు జరిగింది,

బొబ్బిలి

కమ్యూనిస్టునాయకుడు శ్రీ ఎస్, కొండలరావు నాయకత్వాన 60 మంది నిన్న యిచ్చట సత్యాగ్రహంచేశారు. వీరందరిని పోలీసులు అరెస్టుచేశారు

ఈ సత్యాగ్రహదళంలో కాంగ్రెస్‌నాయకులతోపాటు జిల్లా యువజనసంఘ కార్యవర్గ సభ్యుడు శ్రీ వి కృష్ణారావు, తాలూకా వ్యవసాయకూలీ సంఘ అధ్యక్షులు శ్రీ పి ఎల్ నాయుడు పాలగర గ్రామ అధ్యక్షులు శ్రీ మీసాల అప్పలస్వామి, సబసద్రగ్రామ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాశీపేట, అధ్యక్షుడు నరసింహాడిపేట యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు పది గ్రామాలకు చెందిన ప్రజలు యీ సత్యాగ్రహదళానికి వీడ్కోలు యిచ్చారు.

పాలకొండ

శ్రీ యస్ సుదర్శనరావు నాయకత్వాన నిన్న యిచ్చట తాలూకా కార్యాలయం ముందు 82 మంది సత్యాగ్రహం చేశారు. వీరిలో జగతపల్లి వంబరిల్లి బూర్జగుడ గ్రామాల నుండి వచ్చిన 62 మంది గిరిజనులు కూడా ఉన్నారు, ఇక్కడ సత్యాగ్రహం ప్రారంభించి యింతవరకు 13 రోజులైంది

సత్యాగ్రహానికి ముందు యీ దళానికి వెలగవాడలో వీడ్కోలు యిచ్చారు ఎరకురాంపురం, సింగనవలస, కూర్మరాజపురం గ్రామాల గుండా యీ దళం ఊరేగింపులు జరుపుకుంటూ పాలకొండ చేరింది. ఈ గ్రామాలలో దళసభ్యులకు స్త్రీలు నుదుట కుంకుమదిద్ది పూలమాలలువేసి సత్కరించారు

మొన్న యిచ్చట ఆరువేలమందితో గొప్ప బహిరంగసభ జరిగింది జిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ ముదిలిబాబు పరాంకుశం సభకు అధ్యక్షత వహించారు, అఖిలభారత రైతుసంఘ కార్యదర్శి శ్రీ నండూరి ప్రసాదరావు జిల్లా కార్యాచరణ సంఘ అధ్యక్షులు శ్రీ కప్పగంతుల సుబ్బారావు, జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ వి రామలింగాచారి తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ బలగా అప్పలనాయుడుగార్లు సత్యాగ్రహాన్ని గురించి సభలో ప్రసంగించారు.

సభకుముందు వెయ్యి మందితో పట్టణంలో ఊరేగింపు జరిగింది.

అనంతపురం

జిల్లా కమ్యూనిస్టు నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ గోపాలకృష్ణ నాయకత్వాన ముప్పై మంది సత్యాగ్రహం చేశారు లయంముందు నిన్న సత్యాగ్రహం కార్యా డిప్యూటీ కలెక్టరు, సబ్‌మేజిస్ట్రేటు, తాలూకా ఉద్యోగులు కొంతసేపు కార్యాలయంలోకి వెళ్ళలేకపోయారు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు సూచనల ననుసరించి పోలీసులు సత్యాగ్రహులను యీడ్చారు. పిడికిళ్ళతో సత్యాగ్రహులను పొడిచారు. ఉద్యోగులు రాగానే పోలీసులు సత్యాగ్రహులను ప్రక్కకు యీడ్చేవారు. ఈ విధంగా 9-30 గంటల నుండి 11-30 గంటల వరకు జరిగింది. కొంతమంది ఉద్యోగులు ప్రహరీగోడ దూకిలోనికి ప్రవేశించారు. సత్యాగ్రహులు శాంతియుతంగా కార్యాలయ ఆవరణలోనికి ప్రవేశించటానికి ప్రయత్నించినప్పుడు పోలీసులు వారిని బలవంతంగా బైటకునెట్టారు శ్రీ పి నాగిరెడ్డి నాయకత్వాన కొంతమంది సత్యాగ్రహులు సబ్‌మేజిస్ట్రేటు కార్యాలయం వరండాలో చేరి నినాదాలు ఇవ్వటం ప్రారంభించారు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు, సబిన్‌స్పెక్టర్లు కలసి ఆ సత్యాగ్రహులను మొరటుగానెట్టి, యీడ్చి బంతి విసరినట్టు ప్రహరీ గోడ బైటకు విసరివేశారు శ్రీ కందుకూరి నారాయణను ప్రక్కనున్న మురుగు కాల్వలో పడవేశారు, (ఏం జరిగినా నేను బాధ్యత తీసుకుంటాను, సత్యాగ్రహులను మాత్రం ఎవరినీ మినహాయించదలచుకోలేదని పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు కేకలువేశాడు. సత్యాగ్రహుల దుస్తులు చినిగిపోయాయి. కలాలు, డబ్బులుకూడాపోయాయి పోలీసులు సత్యాగ్రహులను బూటుకాళ్ళతో తన్ను తున్నప్పటికీ సత్యాగ్రహులు శాంతియుతంగా నినాదాలు యిస్తూనే ఉన్నారు. వేలకొలది ప్రజలు యీ దృశ్యాన్ని చూశారు.

కర్నూలు

వెర్లె పంచాయతీ సభ్యుడు శ్రీ బి సి బజరన్న నాయకత్వాన పదిమంది నిన్న యిచ్చట కలెక్టరు కార్యాలయ ముందు సత్యాగ్రహం చేశారు వారందరిని పోలీసులు అరెస్టుచేసి తరువాత పన్నెండు గంటలకు విడిచిపెట్టారు

ఆలూరు

శ్రీ నాగిరెడ్డి నాయకత్వాన ఆలూరుతాలూకా చిగిలి గ్రామస్థులు పదమంది ఆలూరుతాలూకా కార్యాలయంముందు నిన్న సత్యాగ్రహంచేశారు సత్యాగ్రహానికిముందు ఊరేగింపు జరిగింది.

కందుకూరు

శ్రీ ఉప్పుటూరి వెంకటప్పయ్య, శ్రీ రావి చెంచయ్యగార్ల నాయకత్వాన 85 మంది రెండు దళాలుగా సబ్‌కలెక్టరు కార్యాలయం ముందు సత్యాగ్రహం చేశారు సింగరాయకొండ, పాకాల, కలికివాయి, ఓలేటివారిపాలెం గ్రామాలకు చెందినవారు యీ సత్యాగ్రహంలో పాల్గొన్నారు మోటారు కార్మికసంఘ నాయకుడు శ్రీ శంకరరెడ్డి, శ్రీ డి వెంకటేశ్వర్లుకూడా సత్యాగ్రహంలో పాల్గొన్నారు సత్యాగ్రహం శాంతియుతంగా జరిగింది

సంగారెడ్డి

శ్రీ అంజయ్య నాయకత్వాన 20 మంది అల్లూరు గ్రామస్థులు 20 వ తేదీన సత్యాగ్రహం చేశారు వీరందరిని పోలీసులు అరెస్టుచేశారు 21 వ తేదీన చార్లగూడెం గ్రామస్థులు 22 రు శ్రీ వద్ద చంద్రయ్య, శ్రీ చాకలి చంద్రయ్యల నాయకత్వాన కలెక్టరు కార్యాలయంముందు సత్యాగ్రహం చేశారు. వీరందరినీ పోలీసులు అరెస్టుచేశారు

నిజామాబాద్

నిజామాబాద్‌జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి రాఘవేంద్రరావు నాయకత్వాన ముప్పై మంది సబ్ కలెక్టరు కార్యాలయం ముందు శాంతియుతంగా సత్యాగ్రహం చేశారు ఎవరినీ అరెస్టు చేయలేదు

వరంగల్లు

వరంగల్లులో ఫిబ్రవరి 20 వ తేదీన మూడు వందల యాభై మంది కలెక్టరు, సబ్‌కలెక్టరు తాలూకా కార్యాలయాలముందు శాంతియుతంగా సత్యాగ్రహం చేశారు, వీరందరిని పోలీసులు అరెస్టు చేశారు,

ఈ దళాలకు శ్రీ వీరమల్లయ్య, ఎల్లయ్య, లంబాడీ రైతు నాయకుడు శ్రీ టూక్యా నాయకత్వం వహించారు,

సత్యాగ్రహానికి ముందు వెయ్యి మందికి పైగా ప్రజలతో ప్రదర్శన జరిగింది 42 ప్రభలతో వారు ప్రదర్శనలో పాల్గొన్నారు

ఈనెల చివరి వారంనుండి సత్యాగ్రహం ప్రారంభించాలని హైద్రాబాద్ జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం మొన్న యిచ్చట సమావేశమై నిర్ణయించింది ఇంతవరకు రెండు వందల మంది సత్యాగ్రహులు పేర్లు నమోదు చేయించుకున్నారు

ఇబ్రహీం పట్నం తాలూకా వెలిమనేడు గ్రామపెత్తందార్లు ఆ గ్రామంలోని ఉపాధ్యాయుని కొట్టినందుకు తమ నిరసన తెలియజేసి ప్రభుత్వోద్యోగులు శాంతియుతంగా తమ పనిని నిర్వహించేందుకు వీలుగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండుచేస్తూ మరొక తీర్మానాన్ని కూడా చేశారు.

నాగారం నియోజకవర్గంలో తిరిగి ఓట్ల లెక్కింపు

ఫిబ్రవరి 29 న

సూర్యాపేట, ఫిబ్రవరి 21

నల్లగొండ జిల్లా నాగారం నియోజకవర్గంలో గత జనరల్ ఎన్నికలలో పోటీచేసిన కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ భీమరెడ్డి నరసింహారెడ్డి పెట్టుకొన్న ఎన్నికల దరఖాస్తుపై ఈ నియోజకవర్గంలో ఓట్లను తిరిగి లెక్కించాలని ట్రిబ్యునల్ తీర్పు యిచ్చింది ఈ తీర్పుపై కాంగ్రెసు అభ్యర్థి పెట్టుకొన్న రివిజన్ పిటీషన్‌ను హైకోర్టు త్రోసివేసింది అందుచేత ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం ఈ నెల 29 వ తేదీన ఈ నియోజకవర్గంలో ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

చైనా-భారత సరిహద్దు వివాదం :

చైనా వైఖరిలో మార్పు

"బర్మా పత్రిక "నేషన్" సంపాదకీయం

రంగూన్, ఫిబ్రవరి 21

చైనా-భారత సరిహద్దు వివాదం విషయంలో చైనా వైఖరిలో మార్పు వచ్చిందని బర్మా ఇంగ్లీషు దినపత్రిక "నేషన్" వ్రాసింది

ఫిబ్రవరి 18 వ తేదీన చైనా, బర్మా దేశాలు చేసిన సంయుక్త ప్రకటనపై ఆ పత్రిక సంపాదకీయంలో "చైనా నాయకులు, తమకిచ్చిన స్నేహపూర్వక సలహాలను పాటించా" రని ఆ పత్రిక పేర్కొన్నది సరిహద్దు వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని ప్రధాని కృశ్చేవ్ చేసిన విజ్ఞప్తి యిందుకు కొంత దోహదం చేసింది ఐ రా స, లో తనకు సభ్యత్వం లభించే అవకాశాలు కనుపించటం, చైనా-రష్యాలమధ్య విభేదాలు, చైనా మెత్తబడటానికి కొంతవరకు కారణమని ఆ పత్రిక వ్రాసింది

కొలంబో ప్రతిపాదనలు ఆధారంగా భారత దేశంతో ముఖాముఖి సంభాషణలు జరపడానికి చైనాఅంగీకరించాలన్న బర్మా సూచనను చైనా నాయకులు అంగీకరించటం అంతర్జాతీయ ప్రాముఖ్యతగల విషయమని పేర్కొన్నారు. నెవిన్‌తోసహా కొలంబో దేశాల అధిపతులు ఇందుకు గర్వపడాలని ఆ పత్రిక వ్రాసింది

"చైనా అధ్యక్షులు లీ-షావ్‌చీ గత సంవత్సరం ఏప్రిల్‌లో బర్మా సందర్శించిన నపుడు చైనా పరిస్థితివేరు. చైనా-భారతసరిహద్దువివాద పరిష్కారానికి తాము తీవ్రప్రయత్నం చేయగలమని చెబుతూనే, కొలంబో ప్రతిపాదనల ఆధారంగా భారత దేశంతో ముఖాముఖి సంభాషణలు జరపాలని బర్మాచేసిన సూచనను చైనా నాయకులు అప్పుడు అంగీకరించలేదు." అని వ్రాసింది

సైనిక బడ్జెట్ తగ్గింపుకి బ్రిటన్, అమెరికాల ఆటంకం

సోవియట్ ప్రతినిధి వెల్లడి

జెనీవా ఫిబ్రవరి 20

సైనిక బడ్జెట్లను పది పదిహేను శాతం తగ్గించేందుకు అంతర్జాతీయ ఒడంబడిక జరగకుండా బ్రిటన్, అమెరికా ప్రభుత్వాలు అడ్డు తగులుతున్నాయని జెనీవాలోని నిరాయుధీకరణ సమావేశంలో సోవియట్ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్న సెమియాన్ జారాపిన్ నేడు పత్రికా విలేకరులతో అన్నారు. నేటి సమావేశానంతరం ఈయన పత్రికా విలేకరులతో ప్రసంగించారు. సమావేశంలో మెజారిటీ ప్రతినిధులు ఈ తగ్గింపుకు సుముఖంగా ఉన్నారన్నారు

ఒకవిలేకరి భారతదేశంగురించిప్రశ్నించారు. భారతదేశం ఆయుధాల విషయమై ఎంత ఖర్చుపెడుతుందో తనకు ఇదమిద్ధంగా తెలియదని జారాప్కిన్ చెప్పారు.

సాయుధ బలాలకు సంబంధించిన అన్ని శాఖల్లో మార్పును పెంచదలచు కొన్నట్లు బ్రిటిష్ ప్రభుత్వం ఇటీవలనే చేసిన ప్రకటనను ఆయన పేర్కొన్నారు. రాకెట్ ఆయుధాల ఉత్పత్తిని ఆపివేస్తే సైనిక బడ్జెట్ దానంతట అదే తగ్గిపోతుందన్న అమెరికావారిసిద్ధాంతంపై ఎంతకాలమయినా చర్చిస్తూ కూర్చోవచ్చునన్నారు

టర్కీ ప్రధానిపై హత్యా ప్రయత్నం

అంకారా, ఫిబ్రవరి 21

80 ఏండ్ల వృద్ధుడయిన టర్కీ-ప్రధాని ఇస్మత్ యినోను హత్యచేయడానికి ఒక వ్యక్తి నాల్గుసార్లు అయనపైకి పిస్టల్ పేల్చారు, కాని తూటాలు తగలకుండా తప్పిపోయాయి.

తన కార్యాలయంనుండి జాతీయశాసనసభకు బయలుదేరుతుండగా, ఈకాల్పులు జరిగాయి అనేకమంది ఆదృశ్యాన్ని చూశారు

ఒక్క టెక్స్‌టైల్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఒక విద్యుత్ పనివానిని పోలీసులు డిటైన్ చేశారు. డిటైన్‌చేసిన వ్యక్తిపేరు మిసుల్‌నుస్ ఆసీ, 30 ఏండ్లలోపు వయస్కుడని తెలిసింది.

హంతకుడు కారు ఎక్కుతున్న ప్రధానిపైకి మూడుసార్లు కాల్పులు జరిపాడని ప్రత్యక్షంగా చూచినవాళ్లు చెబుతున్నారు నాలుసార్లు కాల్చాడని తొలివార్తలు తెలుపుతున్నాయి.

యినోను అంగరక్షకుడు హంతకునిపైకి ఉరికి, ఎట్టకేలకు అతన్నినిరాయుధుణ్ణిచేసాడనీ, ఈ సందర్భంలో యినోను అంగరక్షకుడు ఒకసారి తన పిస్టల్‌ను హంతకునిపైకి పేల్చాడనీ అంటున్నారు.

9 వేలమంది నిరశన దీక్ష

(1 వ పేజీ తరువాయి)

ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు నిరాహార వ్రతం చేశారు. నేడూ, రేపూ మరో ఆరువేల మంది కార్యకర్తలు నిరాహారవ్రతంతో చేరనున్నట్లు యిక్కడ ఏ ఐ టి యు సి, కార్యాలయానికి వార్తలందాయి

నిరాహారవ్రతం సాగుతున్న వివిధజిల్లా పారిశ్రామిక కేంద్రాలలో కార్మికులు వేలాదిసంఖ్యలో ఊరేగింపులూ, ప్రదర్శనలూ జరుపుతూ, నిరాహారవ్రతులు ప్రకటిస్తున్న కోర్కెలకు తమ ఆమోదాన్ని వ్యక్తంచేస్తున్నారు

గుంటూరులో 5 వేల మంది, ఆదోనిలో రెండువేల మంది, విజయవాడలోని ఒక కేంద్రంలో 500 మంది, మున్సిపల్ పవర్ హౌస్ కార్మికులు యీ విధంగా ప్రదర్శనలు జరిపినట్లు వార్తలందాయి.

హేమలతా కార్మికుల నిరాహార వ్రతం

పెదకాకాని, ఫిబ్రవరి 21

అ. భా. ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆదేశానుసారం హేమలతా జౌళి కార్మికులు 15 మంది యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ బి. యాకూబ్‌గారి నాయకత్వాన నిన్న యిక్కడ నిరాహారవ్రతం ప్రారంభించారు ఈ జట్టులో ముగ్గురు మహిళలు గూడా వున్నారు

నిరాహారవ్రతం చివరిరోజున మిల్లులోని కార్మికులు, స్టాఫ్ అంతా పనిచేస్తుంటూనే, ఒక రోజు పూర్తిగా నిరాహారవ్రతం చేయాలని నిర్ణయించుకున్నారు

బొంబాయిలో అ. భా. కార్మిక సదస్సు ఆమోదించిన కోర్కెల ప్రణాళికను ఒక కరపత్రంగావేసి, యూనియన్ తరపున పంచుతున్నారు.

ఖమ్మం

ఖమ్మంజిల్లా ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్, పట్టణ హోటల్ వర్కర్స్ యూనియన్ తరపున యిక్కడ నిరాహార వ్రతం సాగుతున్నది

విశాఖపట్టణం

విశాఖపట్టణం, ఫిబ్రవరి 21

నిన్న యిక్కడ నిరాహారవ్రతం ప్రారంభించిన కార్మిక నాయకులతో మరో మూడు కార్మిక సంఘాల ప్రతినిధులుగూడా నేడు చేరారు.

నేడు నిరాహారవ్రతం ప్రారంభించినవారిలో రిక్షా కార్మికసంఘంవారు ముగ్గురు, హార్బర్, పోర్టులకు చెందినవారు 5 గురు వున్నారు

వారు నిరాహారవ్రతం ప్రారంభించేముందు, స్థానిక వైద్యశాల, మున్సిపాలిటీ పనివారు ఒక పెద్ద ప్రదర్శన జరిపారు ఈ వూరేగింపు కె జి. యం. ఆసుపత్రినుండి బయలుదేరి నగరవీధులగుండా వెళ్ళి, నిరాహారవ్రతుల తొలిజట్టువున్న స్థలానికి చేరింది

శిబిరం ముందు జరిగిన సభలో శ్రీయుతులు యం. భద్రమూర్తిశర్మ నిరంజన పాణిగ్రాహి, యం బాలకృష్ణనాయర్ కె. రామన్‌నాయర్, పి నారాయణ నాయర్/ బూసాలఆదినారాయణ, కర్మాని సత్తెయ్య, శీరపు రామన్న, ధర్మాల అప్పారావుగారలు ప్రసంగించారు.

ఏలూరు

ఏలూరు, ఫిబ్రవరి 21

వివిధ కార్మిక సంఘాలకు చెందిన కార్మిక నాయకులు 23 గురు నిన్న ప్రారంభించిన నిరాహారదీక్ష పట్టణంలో సంచలనం కల్గించింది.

ఈరోజు అదనంగా మరో నల్గురు నిరశన వ్రతంలో చేరారు ఆర్ టి. సి ఎంప్లాయిస్ యూనియన్‌కు చెందిన కొవ్వూరు డిపోనుండి ఒకరు,తాడేపల్లిగూడెం డిపోనుంచి మరొకరు, మున్సిపల్ వర్కర్సు యూనియన్ ఏలూరు కార్యకర్త, బీడీవర్కర్సు యూనియన్ ప్రతినిధి మరొకరు కూడా నిరశనవ్రతంలో పాల్గొన్నారు.

నిన్నటి నుంచి హాస్పిటల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కుంచే అప్పారావు గారు కూడా నిరశనవ్రతం జేస్తున్నారు. పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి విమలాదేవి కార్మికుల కోర్కెలఎడ్ల సానుభూతి సూచకంగా ఈ రోజు నిరశనవ్రతం జేస్తున్నారు 22వ తేదీ సాయంత్రం కార్మికుల బ్రహ్మాండమైన పూరేగింపు,బహిరంగసభ జరుగుతుంది. (వి.వి.)

విజయవాడ

విజయవాడలో వివిధ ప్రాంతాలలో కార్మిక ప్రతినిధులు ప్రారంభించిన నిరాహారదీక్ష నేడు కూడా కొనసాగింది అన్ని తరగతుల ప్రజలు వచ్చి దీక్ష తలపెట్టిన కారణాలను అడిగి తెలుసుకొని కరపత్రాలు తీసుకొని వెడుతున్నారు.

నగరంలో ఒకవైపున అదనపుశిస్తు రద్దు, బంజర్లపంపకం కోరుతూ తాలూకా ఆఫీసువద్ద సత్యాగ్రహం, మరొకవైపున వివిధ కూడలి ప్రదేశాలలో సామూహిక నిరాహార దీక్షలతో కోలాహలంగా వుంది ఎక్కడచూసినా ప్రజలు ఈ ఆందోళన గురించే సానుభూతి సూచకంగా చెప్పుకుంటున్నారు,

నిరాహారదీక్ష మూడవ రోజున ఆర్ టి సి. కార్మికులు 100 మంది ఈ దీక్షలో పాల్గొంటున్నారు. వీరు జగ్గయ్యపేట గుడివాడ నూజివీడు, విజయవాడ మూడు సెక్షన్లనుండి, వచ్చి పాల్గొంటారు అదే విధంగా ఆర్ టి సి. వైనెన్సు వోర్కర్స్ యూనియన్ కార్యకర్తలు మరో 12 మంది గుడివాడ, బందరు, విజయవాడ, గుంటూరు, నూజివీడు డిపోలనుండివచ్చి పాల్గొంటున్నారు.

రాజమండ్రి : శ్రీ సాక్ నారాయణరెడ్డి శ్రీ బొజ్జా గనిరాజులతోపాటు ఇండియా లీఫ్ వర్కర్స్ యూనియన్ అనపర్తి బ్రాంచి కార్యదర్శి శ్రీ వనం వెంకటస్వామి, శ్రీ తాడె సత్తిరెడ్డిగార్లు కూడా నిన్న అనపర్తిలో నిరశన దీక్ష ప్రారంభించారు

శ్రీయుతులు షేక్ మహమ్మదాలి, శ్రీ ఎస్ బాపిరెడ్డి, శ్రీ ఏలుగుల లచ్చన్న, శీరం మునలయ్యగార్లు నేడు నిరశనవ్రతంలో పాల్గొన్నారు రేపు ఎన్మండుమంది స్త్రీలుకూడా నిరశనదీక్ష ప్రారంభిస్తారు

నిన్న సాయంత్రం అనపర్తిలో జరిగిన పెద్దబహిరంగసభలో శ్రీ ఏడుకొండలు, శ్రీ సీతయ్యగార్లు ప్రసంగించారు. పదకొండు జాతీయసమస్యలను ప్రభుత్వం పరిశీలించాలని ఇండియా లీఫ్‌కంపెని బోనస్ తగ్గించకూడదనీ కరువుభత్యం పెంచాలని సభలో డిమాండు చేశారు

కొత్తగూడెం కొత్తగూడెం బొగ్గుగనుల ప్రాంతంలో శ్రీ టి బి విఠల్‌రావుగారి నాయకత్వాన జరుగుతున్న నిరశన దీక్ష నిన్న కూడా కొనసాగింది ఈ నిరశనదీక్ష మూలకంగా కార్మికులలో ఉత్సాహం పెల్లుబుకుతోంది. స్త్రీలతో సహా అనేకమంది కార్మికులు నిరశన దీక్ష చేస్తున్న తమ నాయకుల వద్దకు వచ్చి అభినందనలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా జరుగుతోంది. నిరశన దీక్షసాగిస్తున్న శిబిరం వద్ద సబిన్‌స్పెక్టరుతోసహా ఆరుగురు పోలీసులు ఇరవైనాలుగు గంటలూ కాపలా కాస్తున్నారు.

కర్నూలు శ్రీ సుంకన్నతోపాటు మునిసిపల్ కార్మికులు శ్రీ జమ్మన్న, శ్రీ మాదన్నగార్లు కూడా నిన్న నిరశన దీక్ష ప్రారంభించారు. నిరశన దీక్ష ప్రారంభించటానికి ముందు మునిసిపల్ కార్మికులు పెద్ద ఊరేగింపు జరిపారు, మునిసిపల్ కార్మికులసంఘ అధ్యక్షులు శ్రీ రామారావు, తరువాత జరిగిన సభలో ప్రసంగించారు,

భీమవరం: జట్టు కార్మిక నాయకులు శ్రీ కొల్లా వెంకటరత్నం నాయకత్వాన మొత్తం ఏడుగురు మొన్న యిచ్చట నిరశన దీక్ష ప్రారంభించారు. అంతకు ముందు 358 మందికి పైగా జట్టు కార్మికులతో ఊరేగింపు జరిగింది

మచిలీపట్నం మొన్నయిచ్చటప్రారంభమైన నిరశనదీక్షకు సానుభూతిగా నిన్న యిచ్చట ఆంధ్ర సైంటిఫిక్ కార్మికులు సుమారు వెయ్యిమంది పెద్ద ఊరేగింపు జరిపారు తరువాత పట్టాభి మార్కెట్టువద్ద జరిగిన బహిరంగ సభలో కార్మికనాయకులు శ్రీ జి. బి. వి. సుబ్బరాయశాస్త్రి శ్రీ కె వెంకటరామశాస్త్రిగార్లు ప్రసంగించారు ప్రెస్‌వర్కర్సు యూనియన్ సంయుక్త కార్యదర్శి శ్రీ శ్రీరామయ్యగారు కూడా ప్రసంగించారు. శ్రీ లాల్ మహమ్మద్ నేడు నిరశనదీక్ష ప్రారంభించారు. రేపు ముప్పైమందికిపైగా కార్మికులు నిరశనదీక్షలో పాల్గొనబోతున్నారు.

రేపు సాయంత్రం పెద్ద ఊరేగింపు, బహిరంగసభ జరపటానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

అమలాపురం

అమలాపురంలో నిరాహార దీక్ష సాగించుతున్న కార్మిక నాయకులు శ్రీ వీరరాఘవులు, శ్రీ సరెళ్ళ రామారావు, శ్రీ రంగనాధ్, శ్రీ వీరభద్రరావు, శ్రీ కటకం వెంకన్నగార్లు వున్న చోటికి మున్సిపల్ రిక్షా, రంపపు మిల్లు, మోటారు కార్మికులు ప్రదర్శనజరిపారు ప్రజలు కూడా నిరాహారదీక్ష కేంద్రంపట్ల తమ సానుభూతిని వెల్లడిస్తున్నారు. యిక్కడ జాతీయ కోర్కెలగురించి పెద్ద ఎత్తున కరపత్రాలు, వాల్‌పోస్టర్లతో ప్రచారం జరిగింది పట్టణంలో ఈ నిరాహారదీక్షపట్ల సర్వత్రా సానుభూతి వ్యక్తం చేస్తున్నారు.

రేపు ఒక కార్మిక మహిళతోసహా నల్గురు నిరాహారదీక్షలో పాల్గొననున్నారు.

హైద్రాబాద్

జాతీయ కార్యాచరణ కమిటీ పిలుపునందుకొని ఆంధ్రప్రదేశ్ హైవేస్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ యమ్. కె.స్వామి నాయకత్వాన ఒక దళం ఛీఫ్ ఇంజనీరు కార్యాలయం ముందు నిరశన దీక్షకు పూనుకొన్నది.

నిజామాబాద్‌లో ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు శ్రీ ఆశీర్వాదం, పావర్ నిరాహారదీక్ష సాగిస్తున్నారు. కార్మిదాల కోర్కెలకు సానుభూతి తెలియజేయకునికై పెద్ద ఊరేగింపు జరిగింది.

నాగార్జునసాగర్

జాతీయ ఆందోళన కమిటీ పిలుపు నందుకుని నాగార్జునసాగర్ ఎంప్లాయీస్ లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మోటూరి పరంధామయ్య, సెంట్రల్ వర్క్‌షాప్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మనోహర్ పిళ్ళె, వర్క్‌షాప్ యూనియన్ కార్యకర్త శ్రీ కాట్రగడ్డ భగవంతుడు నిన్నటినుంచి నిరాహార వ్రతం ప్రారంభించారు.

ఈవేళ సుమారు 1000 మంది హాజరయిన బహిరంగసభలో యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ మండపాటి నాగిరెడ్డిగారు శ్రామిక ప్రజల కోర్కెల ప్రణాళికను వివరించారు

ఈవేళ సాయంత్రం గం 6 నుండి మరో 20 మంది కార్యకర్తలు నిరాహార వ్రతంలో పాల్గొన్నారు.

బెంగుళూరులో హెచ్చు జీవనవ్యయస్థాయి

బెంగుళూరు ఫిబ్రవరి 21

దేశంలో కల్లా బెంగుళూరులో 1963 మార్చిలో జీవనవ్యయ ప్రమాణం చాలా హెచ్చుస్థాయిలో వుంది

1949 నాటి స్థితిని నూరుగా తీసుకొంటే ఢిల్లీలో 130, మద్రాసు 149, బొంబాయి 143 అహమ్మదాబాద్ 115, త్రిచూర్ 186, హైద్రాబాద్ 133 బెంగుళూరులో 154 వుంది. దేశం మొత్తంమీద సగటు స్థాయి 138 పాయింట్లు మాత్రమే.

తాజావార్త

పలుచోట్ల సత్యాగ్రహం

విజయవాడ, ఫిబ్రవరి 22

ఆంధ్రావనిలోని వివిధ జిల్లాలనుండి సత్యాగ్రహం ముమ్మరంగా సాగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి

కొత్తగూడెంలో రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయంవద్ద ఖమ్మంజిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులైన శ్రీ రాగళ్ళ చెన్నారెడ్డినాయకత్వాన నిన్నటిరోజున 40మంది సత్యాగ్రహం జరిపారు

దమ్మాపురం అశ్వారావుపేట, కిష్టారామ్ గ్రామాలనుండి దాదాపు 70 మైళ్ళ దూరం కాలినడకను ప్రయాణంచేసి వీరంతా సత్యాగ్రహంలో పాల్గొన్నారు

సత్యాగ్రహులందరిని అరెస్టుచేశారు,

రామన్నపేట

నల్గొండజిల్లా రామన్నపేటలో ఆరూరు గ్రామంనుండి శ్రీ పి. నారాయణరెడ్డిగారి నాయకత్వాన 30 మంది వచ్చి తహసీల్దార్ ఆఫీసువద్ద శాంతియుతంగా సత్యాగ్రహం చేశారు.

జనగామలో

దండేపల్లి, పాలమర్తి గ్రామాలకు చెందిన శ్రీ ఆకుల వెంకయ్య, శ్రీ జి సోమనరసయ్యగార్ల నాయకత్వాన జనగామ తహసీల్దార్ ఆఫీసుముందు 24 మంది సత్యాగ్రహం చేశారు.

రేపల్లె

ఈరోజు తాహసీలు ఆఫీసు వద్ద సర్వోదయ నాయకులు శ్రీ పరుచూరి వెంకటరత్నం గారి నాయకత్వాన 5 గురు సత్యాగ్రహం చేశారు వీరందరిని పోలీసులు అరెస్టుచేశారు.

మహబూబ్ నగర్‌లో

మహబూబాబాద్‌లో 50 మంది సత్యాగ్రహం చేశారు ఇందులో ఒక దళానికి శ్రీ కృష్ణవర్తి మొదలగువారు, రెండవదళానికి అకుల సత్తయ్య మొదలగువారు నాయకత్వం వహించారు.

నిజామాబాద్‌లో జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి. రాఘవేంద్రరావు నాయకత్వాన స్థానిక ఆర్. డి. వో. కార్యాలయం ముందు 50 మంది సత్యాగ్రహం చేశారు. సత్యాగ్రహం చేసిన వారిలో 70, 80 ఏళ్ళ వృద్ధులు (శ్రీమతి లక్ష్మీకాంతమ్మ, మరియమ్మ శ్రీ గోగినేని నారాయణ మొదలగువారు వున్నారు,) అంతకు ముందు పట్టణంలో ఊరేగింపు జరిగింది. యిదివరకు సత్యాగ్రహం చేసిన దళాలలో కల్లా నేటిదళం పెద్దది. వీరుకాక, స్థానిక తహసీల్దారు కార్యాలయంముందు మరో 50 మంది సత్యాగ్రహం చేశారు.

ఆదివరకు డిప్టీతహసీల్దారు కార్యాలయం ముందు కొట్టాలపల్లికి చెందిన 35 మంది రైతులు సత్యాగ్రహం చేశారు వీరికి రూరల్ బ్యాంకు మాజీ అధ్యక్షులు శ్రీ బాలప్ప, కొట్టాలపల్లి పంచాయతీబోర్డు అధ్యక్షుడు శరిబసప్ప, కోన రంగప్ప, బాయాపురం పంచాయతీ అధ్యక్షుడు శ్రీ రంగన్న నాయకత్వం వహించారు. సత్యాగ్రహులను అరెస్టుచేశారు.

హుజూరునగర్‌లో ఆరుగురు సత్యాగ్రహం చేశారు

"అధ్వాన్నమైన బడ్జెట్", శ్రీ సుందరయ్య వ్యాఖ్య

హైద్రాబాద్, ఫిబ్రవరి 21

"ప్రజల ఇబ్బందులను, కోర్కెలను లక్ష్య పెట్టని ప్రభుత్వం రూపొందించిన అధ్వాన్నమయిన బడ్జెట్" యిదని రాష్ట్ర ఆర్థిక మంత్రి శాసనసభకు సమర్పించిన బడ్జెటును గురించి వ్యాఖ్యానిస్తూ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారన్నారు.

ఆయనింకా యిలా అన్నారు :

అధిక భూమిశిస్తు తగ్గింపును గురించి గాని, కనీసం సాధారణ రైతులపై భారాన్ని తగ్గించేవిషయాన్ని గురించిగాని ప్రస్తావనలేదు. వ్యవసాయ కార్మికులకు, పేద రైతాంగానికి బంజర్ల పంపిణీనిగురించి పేర్కొనలేదు. ధరల పెరుగుదల కనుగుణంగా కరువు భత్యాన్ని హెచ్చించే సమస్య అంతకంటే లేదు. ప్రభుత్వోద్యోగులకు మాత్రం కన్నీళ్ళ తుడుపుగా కొద్ది కరువుభత్యాన్ని పెంచారు."

శ్రీ కృష్ణారావుగారి వ్యాఖ్య

అదనపు భూమి శిస్తు చట్టం రద్దు విషయం గానీ ఎంతో ఆందోళన ఎరుస్తున్న ప్రభుత్వం బంజర్ల పంపకం విషయంగానీ, సామాన్య ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించటంగానీ, జీవితావసరవస్తువుల ధరలను అదుపులో పెట్టే చర్యగానీ బడ్జెట్టులో లేనందుకు రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి, శ్రీ వై. వి. కృష్ణారావు తన విచారాన్ని వ్యక్తపరిచారు.

ప్రజల కోర్కెలనుండి ప్రభుత్వం ఎంత దూరంగా పోతున్నదో, తమకోర్కెలను సాధనకు ప్రజలు ఐక్యంగా నిలబడి తమ పోరాటాలను ఉధృత పరచాల్సిన అవసరం ఎంతవుందో యిది స్పష్టంగా తెలియజేస్తుంది

శ్రీ లచ్చన్న

శాసనసభలో స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ లచ్చన్న ఇలా వ్యాఖ్యానించారు :

'లక్షలాది శ్రమజీవులకు ఎటువంటి సౌకర్యాలను ఈ బడ్జెట్ కలిగించలేక పోయింది. బడ్జెట్‌లో కొత్తఅంటూ ఏమీలేదు పాతసిద్ధాంతాలను పునశ్చరణం చేయుటమినహా మరేమీ ఈ బడ్జెట్‌లో లేదు.

శ్రీ కె. వి. నారాయణరెడ్డి

ఈ బడ్జెట్‌లో సోషలిజం నమూనా అనేకయే కోశానా కన్పించదు అంటూ శాసనసభ యు డి యఫ్ నాయకులు శ్రీ కె వి. నారాయణరెడ్డి వ్యాఖ్యానించారు.

పంజాబు శాసనసభ స్పీకరుపై అవిశ్వాస తీర్మానం

కైరాన్ అనుకూలురుచే ప్రతిపాదన.
ప్రతిపక్షాల వాకౌటు

చండీఘర్, ఫిబ్రవరి 21

పంజాబు శాసనసభ స్పీకర్ శ్రీ ప్రబోద్ చంద్రపై కైరాన్ అనుకూల కాంగ్రెస్ సభ్యులు ప్రవేశపెట్టిన మూడు అవిశ్వాస తీర్మానాలను నేడాయన అంగీకరించారు.

ఈ తీర్మానాలకు అనుకూలు రెవరో, తమ స్థానాలలో నిలబడమని స్పీకర్ కోరడంతో 80 మంది అధికారపక్ష సభ్యులు లేచి నిలబడ్డారు దానితో ప్రతిపక్ష సభ్యులు, "సిగ్గు, సిగ్గు" అని కేకలు వేశారు ఆ తర్వాత వాకౌట్ చేశారు

డిప్యూటీ స్పీకరు, ముఖ్యమంత్రి మరో ఇద్దరు మాత్రం నిలబడిన కాంగ్రెస్‌సభ్యులలో లేరు ఇటువంటి అత్యంత ఉద్రిక్త వాతావరణంలో ఈ తీర్మానానికి నిరసనగా ప్రతిపక్ష సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు.

స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టినందుకు నిరసనగా తాను నిరాహారవ్రతం ప్రారంభిస్తానని పి. యస్. పి. సభ్యుడు శ్రీత్రిలోకన్ సింగ్, ప్రకటించారు.

ప్రతిపక్ష నాయకుడు గుర్నామ్‌సింగ్ సభనుండి బయటకు వెళుతూ పరిస్థితి విషమించిందనీ, రాష్ట్రంలో ఒకేవ్యక్తిపాలన సాగుతున్నదనీ అన్నారు. తన అభీష్టం నెరవేరకపోతే ఆయన యిష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు, అని ఆయన అన్నారు.

తనపై వచ్చిన అవిశ్వాసతీర్మానాలను స్పీకరు సభవారికి చదివి వినిపించి, సభ నిబంధనల ప్రకారం 14 రోజుల తర్వాత తీర్మానాలను చర్చకు తీసుకుంటానని అన్నారు. 14 రోజుల తర్వాత ఏరోజున చర్చ జరిగేదీ సభనాయకుడు నిర్ణయిస్తారని ఆయన చెప్పారు. ఈ14 రోజుల్లో తను సభకు అధ్యక్షత వహించటమా లేదా అనేది రెండవ విషయమని ఆయన చెప్పారు.

ఈ 14 రోజులు సభను వాయిదా వేయటం మంచిదని శ్రీ హర్ద్వారీలాల్ (స్వతంత్ర) అన్నారు. తర్వాత ప్రతిపక్ష సభ్యులందరూ సభవిడిచి వెళ్ళిపోయారు.

కొంతసేపయిన తర్వాత కమ్యూనిస్టు సభ్యుడు షమ్‌షేర్‌సింగ్‌జోష్ తిరిగి సభలోకి వచ్చారు

గవర్నర్ ప్రసంగంపై చర్చలో ఆయన పాల్గొంటూ స్పీకర్‌పై అధికారపక్ష అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడమంటే, పంజాబ్‌లో ప్రజాస్వామ్యం పీక నులమటమేనని అన్నారు

అవిశ్వాస తీర్మానం సంగతిని ప్రస్తావించవలదని డిప్యూటీ స్పీకర్ కోరారు. ఆంధ్ర ముఖ్యమంత్రి మాదిరిగా కైరాన్ కూడా రాజీనామా ఇవ్వాలని జోష్ అన్నారు ఆయన తన ప్రసంగం అయినవెంటనే సభవిడిచి వెళ్ళిపోయారు.

స్పీకర్‌పై వచ్చిన అవిశ్వాస తీర్మానంలో తీర్మాన ప్రతిపాదకుడు 11 ఆరోపణలుచేశారు

శాసనసభ నుండి వాకౌట్‌చేసిన ప్రతిపక్ష శాసనసభ్యులు, శాసనసభ ఆవరణలో సమావేశమయి, కైరాన్ నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించారు ఈ సమావేశానికి సర్దార్ గుర్నాంసింగ్ అధ్యక్షత వహించారు

ఈ సమావేశం ఆమోదించిన తీర్మానంలో ప్రజాస్వామ్యాన్ని పీక నులిమే వ్యక్తి కైరాన్" అని పేర్కొన్నారు.

స్పీకర్‌కు - ముఖ్య మంత్రికి వాగ్వివాదం

పంజాబు శాసనసభలో

చండీఘర్, ఫిబ్రవరి 21

నేడు ప్రశ్నోత్తరాల సమయంలో పంజాబు శాసనసభలో స్పీకరుకు, ముఖ్యమంత్రి కైరాన్‌కు మధ్య వాగ్వివాదం జరిగింది.

పరిశ్రమ డిపార్టుమెంటుకు చెందిన ఒక ఆఫీసర్‌ను రాష్ట్ర ఎగుమతుల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ పదవికి ప్రమోటు చేసిన విషయమై ప్రతిపక్ష సభ్యులు నేడు అనేక ప్రశ్నలు వేశారు

దానిపై శాసన సభలో ప్రచారానికి స్పీకర్ అవకాశం కల్పించుతున్నారని ముఖ్యమంత్రి ఆయనను నిందించారు

వెంటనే స్పీకర్ బదులు చెబుతూ ముఖ్యమంత్రి సభాపతిపై నిందలు మోపుతున్నారనీ, అలా నిందలు మోపడానికి అవకాశం యివ్వదలచుకోలేదని చెప్పారు

ప్రతిపక్ష నాయకుడు శ్రీ గుర్నామ్‌సింగ్ తన స్థానం నుండి లేచి, సభాపతిపై ముఖ్యమంత్రి నిందలు మోపడంపట్ల తీవ్రమైన అసమ్మతిని తెలియజేశారు. సభాపతిపై ముఖ్యమంత్రి చేసిన ఆరోపణలు పూర్తిగా అబద్ధమని అయన న్నారు

ముఖ్య మంత్రిపై వ్యక్తిగతంగా ఒక ప్రతిపక్ష సభ్యుడు శ్రీ రామ్ పియారీ ఆరోపణలు చేయడంతో అసలు ఈ గందరగోళం ప్రారంభమైంది.

శ్రీరామ్ పియారీను సభనుండి బయటికి వెళ్ళిపోవలసిందిగా చెప్పి ఆయన అన్నమాటలను స్పీకర్ రికార్డునుండి తొలగించారు.

ఆ ఆఫీసరు ప్రమోషన్‌పై ప్రభుత్వం అవలంబించిన పద్ధతిపై వరుసగా సభ్యులు ప్రశ్నించడం మొదలు పెట్టగా ముఖ్యమంత్రి ఈ ప్రశ్నలకు అవకాశం యిచ్చినందుకు సభాపతిపై నిందలు మోపారు

కాశ్మీరు సమస్యపై బ్రిటన్ అమెరికాల వైఖరికి నిరసన

మార్చి ఒకటినుండి కాశ్మీరు వారోత్సవం జరపాలని శాంతిసమితి నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21

కాశ్మీరు సమస్యపై భద్రతాసంఘంలో బ్రిటన్ అమెరికాలు తీసుకొన్నవైఖరిని ఖండించేందుకు మార్చి 1వ తేదీనుండి కాశ్మీరు వారోత్సవాన్ని" జరిపేందుకు అఖిల భారత శాంతి సమితి నిర్ణయించింది.

ఈ విషయాన్ని నేడిక్కడ శాంతి సమితి అధ్యక్షుడైన దివాన్ చమన్‌లాల్ ఒకపత్రికా గోష్ఠిలో ప్రకటించారు

కాశ్మీరు సమస్య అంటూ ఒకటి లేనేలేదనీ, ఆక్రమిత ప్రాంతానుండి పాకిస్తానీ సైన్యం ఉపసంహరించు కోవలసిన సమస్య మాత్రమెగలదనీ దివాన్ చమన్‌లాల్ అన్నారు.

శాంతిసమితి ప్రతినిధివర్గం ఒకటి బుధవారంనాడు బ్రిటిష్ హైకమిషనర్‌ను, అమెరికా రాయబార ప్రతినిధిని కలుసుకుని, కాశ్మీరుసమస్యపై ఆ దేశప్రతినిధులుతీసుకున్న వైఖరికి శాంతి సమితి నిరసనను అందజేయవలసిందిగా కోరిందని ఆయన తెలిపారు.

ఈ ప్రతినిధివర్గం ఢిల్లీలోని సోవియట్ రాయబారినికూడా కలుసుకొని ఆ దేశ ప్రతినిధి భారతదేశాన్ని బలపరచినందుకు కృతజ్ఞతను వెల్లడించారని తెలిపారు

టెండరు నోటీసు

కాటూరు పంచాయితీ, కృష్ణా జిల్లా.

Roc. No 455/63. A 1 Dated 20—2—64

ది 2—3—64 వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు కాటూరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే యీ దిగువ నుదహరించిన పనులుచేయుటకుగాను సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. అదే దినము 3 గం॥ 15 నిముషములకు హాజరయిన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. డిపాజిట్టు కట్టని టెండర్లుగాని రశీదు జతపర్చని టెండర్లుగాని అంగీకరించబడవు పంచాయితీ రిజిష్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి మాత్రమే టెండర్లు స్వీకరించబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును

వరుస నెం	పని వివరము		ఎస్టిమేట్	డిపాజిట్
1	శ్మశానములో షెడ్డు నిర్మాణము	రూ	3,000/-	150/-
2.	ఈరచెర్వు రోడ్డుకు రబ్బీసువేయుట		2,000/-	100/-
3	కంఠంపాటివారి వీధికి మెటలురోడ్డు వేయుట		1 300/-	65/-
4	హరిజనవాడలోని పాతమంచినీళ్ళ బావిరోడ్డుకు మెటలువేయుట		950/-	50/-
5.	సిమెంటు దస్తుబిన్నులు సప్లయిచేయుట 2½ అ॥ సైజు వెడల్పు 3'6" సైజు ఎత్తు - 20			30/-

నోటు:—సిమెంటు దస్తుబిన్నులకు టెండర్లు స్టేట్ గవర్నమెంటువారిచే అప్రూవు కాబడిన కంపెనీలనుండి మాత్రమే తీసుకొనబడును. సదరు దస్తుబిన్నులు పంచాయితీ ఆఫీసువద్ద డెలివరి చేయవలయును (మిషనరీతో తయారుచేసినవి మాత్రమే)

(సం) ఖాసింషరీఫ్

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు కాటూరు పంచాయతీ.

"మీ కారు సర్వీసింగ్"

ప్రత్యేకమైన అధునాతన పరికరములతో, గొప్ప అనుభవము కలిగి సుశిక్షితులైన పనివారలతో 'ప్రత్యేకమైన తగ్గింపు'పై మీ అన్నిరకముల కార్లు 'సర్వీసింగ్' చేయగలము

బస్సులకు రు 10-00 లు
లారీలకు రు 8-00 లు
కారు మరియు జీపులకు } రు 7-00 లు

ఒకసారి మా 'సర్వీసింగ్' పరీక్షించి మా పనితనమును, నిపుణతను గుర్తించండి

ఎల్లప్పుడూ మీ కార్లను మా టెల్కో సర్వీసింగ్ స్టేషన్‌కు పంపండి.

బి శేషగిరిరావు అండ్ సన్స్

శాఖా మెర్సిడెస్ బెంజి డీలర్సు - టెల్కో సర్వీసింగ్ స్టేషన్

బందరు రోడ్ - విజయవాడ 2

ఫోను 570 మరియు 2481 గ్రామ్స్ TAMER BENZ



విజయవాడలో కర్ణాటక సంగీతోత్సవాలు

విజయవాడ, ఫిబ్రవరి 22

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ, ఆంధ్రప్రదేశ్ సంగీతసభల సమాఖ్య అధ్వర్యాన నిన్న సాయంత్రం యిక్కడ కర్ణాటక సంగీతోత్సవాలు ప్రారంభమయ్యాయి వీటిని శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ప్రారంభించారు

సాంస్కృతిక రంగంలో ఉత్తేజకరమైన విప్లవానికి ఆంధ్రప్రదేశ్ ముందుభాగాన వుందాలన్నారు ఆయన

సంగీత నాటక అకాడమీ కార్యదర్శి శ్రీ నసల సూర్యచంద్రరావుగారు సభికులకు స్వాగితం చెబుతూ వచ్చేనెల 14-17 తేదీల మధ్య హైదరాబాద్‌లో అఖిలభారత నాట్యోత్సవాలు జరుగుతాయని ప్రకటించారు

. ప్రారంభోత్సవసభకు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు అధ్యక్షత వహించారు.

రేడియోలో సాహిత్య కార్యక్రమం

సాహిత్య సంచికా కార్యక్రమము ఫిబ్రవరి 24 వ తేదీ సోమవారం రాత్రి గం 9-45 లకు ఆకాశవాణి, మద్రాస్ కేంద్రముకో డాక్టర్ పాకాల వెంకటరాజమన్నారు సంపాదకత్వాన ఏర్పాటు చేయబడింది దీన్ని విజయవాడ, హైదరాబాద్ కేంద్రాలు రిలే చేస్తాయి

ఇందులోని అంశాలు

దేశరక్షణ - సాహిత్యము పి వి రాజమన్నారు (ప్రసంగం) చేతనా గీతి - రచన పిలకా గణపతిశాస్త్రి సమరసాహితి కొడవటిగంటి కుటుంబరావు ఆమ్రేడ (చర్చ) వానమంతుని ఉత్తరము (స్కెచ్) రచన బుద్ధవరపు చినకామరాజు. శివతాండవం (గీతం) రచన: పుట్టపర్తి నారాయణాచార్యులు. గానం మల్లిక్ రసచర్చ (వీరరసము) జలసూత్రం రుక్మిణీనాథశాస్త్రి. మృత్యుంజయుడు (కవిత) రచన దాశరథి

ఆనాడు మీకు నచ్చిన చిత్రం
మంచిమనసులు
సమర్పించిన బాబూమూవీస్ ఒక కొత్తసంస్థ

BM
BABU MOVIES

ఈనాడు ఆ సంస్థ చిత్రించిన
మూగమనసులు
మీరుమెచ్చిన ఒక కొత్త కథ
రేపు అదేసంస్థ మీప్రోత్సాహబలంతో నిర్మించే
తేనెమనసులు

చిత్రంలో అంతా కొత్త తారలే!

'మూగమనసులు' చిత్రం ద్వారా మీ అభిమానం చూరగొన్న టెక్నీషియన్లు డైరెక్టర్ ఆదుర్తి సుబ్బారావు (కథ) ముళ్ళపూడి వెంకటరమణ (మాటలు పాటలు) ఆచార్య ఆత్రేయ IIయూనిట్ దర్శకుడు కె విశ్వనాథ్ సంగీత రచయిత మహదేవన్ మొదలగు వారు ఈకొత్తనటులను మీ ఎదుట నిలుపుతారు

ఇందులో ముఖ్యపాత్రలు ధరించడానికి చక్కని రూపం విగ్రహాస్ఫూర్తి చదువు సంస్కారం గల యువతీ యువకులు ముఖ్యంగా కావాలి- నటించే శక్తి నేర్చుకునే ఆసక్తి ముఖ్యమైన అర్హతలు. ఇవి మీలోవున్నాయను కుంటే మార్చి7వతేదీలోగా బాబూమూవీస్ కార్యాలయానికి (19, 1st మెయిన్‌రోడ్ సిఐటి కాలనీ మద్రాసు4) రాయండి

అందులో మీగురించిన వివరాల్లో- మీవయసు, ఎత్తు, చదువుతున్నది లేక ఉద్యోగం- పేర్గానావి నాటక రంగ అనుభవం నృత్యకళా ప్రవేశం ఉంటే తెలుపవచ్చు. ఉత్తరంతోపాటు మూడుఫొటోలు (కనుముక్కు తీరు స్పష్టంగా తెలిపే Portrait 2. ఒకప్రొఫైల్ 3 పూర్తి విగ్రహం తెలిపే ఫొటో పంపాలి

ఇందుకు పూర్తిసమ్మతి తెలుపుతూ మీతల్లిదండ్రులు, లేక సంరక్షకులవద్దనుంచి ఒక ఉత్తరం జతపరచాలి ఫొటోలు తిరిగి కావలసినవారు స్టాంపులు జతపరచాలి. మీకుప్రత్యేకం పిలుపువస్తే తప్ప ఇతరత్రా మాకార్యాలయానికి వచ్చి కలుసుకోవద్దని కోరుతున్నాం

నిర్మాత సి సుందరం బాబూమూవీస్ మద్రాసు4

ఈ ఆనంద సమయంలో మరొక సంతోష వార్త
ఆంధ్రసచిత్ర వారపత్రికలో ధారావాహికంగా వెలువడి పాఠకలోకాన్ని ఉత్తేజ పరచిన
శ్రీ పి.గణపతిశాస్త్రిగారి నవల
విశాలనేత్రాలు



చలన చిత్రంగా నిర్మించబోతున్నాము
మన అభిమాన నటుడు
శ్రీ అక్కినేని నాగేశ్వరరావు
ఇందులో ముఖ్య భూమిక నిర్వహిస్తారు

ఆయన తెలుగు చలనచిత్ర రంగానికి
ప్రతినిధిగా, ఉత్తమనటుల
రాయబారిగా, అమెరికా ప్రభుత్వ
ఆహ్వానంపై ఆదేశం వెళ్తున్నారు.
తెలుగు పతాకంతో ఆయన
భూప్రదక్షిణం చేసి తిరిగివచ్చి
తెలుగుగడ్డపై కాలుపెట్టిన రోజునే
ఈ నిర్మాణ కార్యక్రమం
ఆరంభిస్తున్నాము

'మూగమనసులు' చిత్రం ద్వారా
మీ అభిమానం చూరగొన్న బృందం
ఆదుర్తి సుబ్బారావు (దర్శకుడు
సి సుందరం (నిర్మాత)
ముళ్ళపూడి వెంకటరమణ (మాటలు)
ఆచార్య ఆత్రేయ (పాటలు)
కెవి మహదేవన్ (సంగీతం)
ప్రభృతులంతా ఈచిత్రం
రూపకల్పనలో పాల్గొంటున్నారు.
శ్రీ పిలింప్ విడుదల

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు) ఏటుకూరు బలరామమూర్తి. తుమ్మల వెంకటరామయ్య. విశాలాంధ్ర విజ్ఞానసమితి తరఫున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్. కాట్రగడ్డ రాజగోపాలరావు. స్వతంత్ర ఆఫ్ట్ ప్రింటర్స్, విజయవాడ-4.